జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం, 28 మార్చి 2025 | సంపుటి: 18 | సంచిక: 20 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799
శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఫాల్గుణ మాసము , ఉత్తరాయణము , శిశిర రుతువు, సూర్యోదయం : 06:20 AM , సూర్యాస్తమయం : 06:31 PM. దిన ఆనందాది యోగము : శుభ యోగము, ఫలితము: కార్య జయము
Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

**25వేల కిలోమీటర్ల మేర ఫోర్‌లైన్ రోడ్ల విస్తరణ**

న్యూఢిల్లీ,మార్చి27(ప్రజాజ్యోతి): దేశంలో ఏటా 4.8లక్షల ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని కేంద్ర మంత్రి గడ్కరీ ఇటీవల వెల్లడించారు. వీటిలో 18 నుంచి

మిగతా1 2లో..

## వచ్చే ఏడాది డిసెంబర్‌లోగా దేవాదుల పూర్తి

**దేవన్న పేట పంప్‌హౌజ్ ప్రారంభించిన మంత్రులు**

వరంగల్,మార్చి27(ప్రజాజ్యోతి): వచ్చే ఏడాది డిసెంబర్‌లోగా దేవాదుల ప్రాజెక్టు పనులన్నీ పూర్తి చేస్తామని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. దేవాదుల ప్రాజెక్టులో భాగంగా దేవన్నపేట వద్ద నిర్మించిన పంప్ హౌజ్‌ను మంత్రులు

మిగతా 2లో..

# కుట్ర జరుగుతోంది

## డీలిమిటేషన్‌తో దక్షిణాదిని లిమిట్ చేసే కుట్ర

- జనాభా ప్రాతిపదికన అంగీకరించే ప్రసక్తిలేదు
- 24నుంచి 19శాతానికి పడిపోనున్న దక్షిణాది ప్రాతినిధ్యం
- 11 ఏళ్లయినా ఏపి విభజన మేరకు పెరగని అసెంబ్లీ సీట్లు
- అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- కేంద్ర నిర్ణయానికి వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం



హైదరాబాద్,మార్చి27(ప్రజాజ్యోతి): డీలిమిటేషన్‌తో దక్షిణాదిని లిమిట్ చేయాలన్న కుట్రలో కేంద్రం ఉందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. జనాభా ప్రాతిపదికన సీట్ల పెంపు ఇందుకు దోహదపడుతోందన్నారు. దీనిని తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, కేవలం రాష్ట్రం యూనిట్‌గా మాత్రమే సీట్ల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ..జనాభా ప్రాతిపదికన నియోజక వర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయి. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం 24 శాతం 19 శాతానికి పడిపోయే ప్రమాదం ఉందన్నారు. దక్షిణాది రాష్ట్రాలను నియంత్రించడానికి నియోజకవర్గాల పునర్విభజనను కేంద్రం వినియోగించుకుంటోంది. రాజకీయాలకు అతీతంగా దీనిపై ఒకే మాటపై నిలబడి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలి. అందుకే ఇవాళ సభలో ఈ తీర్మానం ప్రవేశపెట్టాం అని సీఎం పేర్కొన్నారు. డీలిమిటేషన్ వల్ల జనాభా నియంత్రణ శాపం కాకూడదన్నారు. డీలిమిటేషన్ వల్ల జనాభాను నియంత్రించిన రాష్ట్రాలు నష్టపోకూడదని, ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాలనే కొనసాగించాలన్నారు. పునర్విభజనకు జనాభా ఒక్కటే ప్రామాణికం

మిగతా 2లో..

## కక్షసాధింపు చర్యలు తీసుకుంటే జైల్లో ఉండేవారు

**నాపై కక్షతో బిడ్డ పెళ్లికి బెయిల్‌పై వచ్చేలా జైల్లో పెట్టారు**

- తెలంగాణను అప్పులకుప్ప చేసి అప్పగించారు
- అప్పులకు వడ్డీలు కట్టడానికి సరిపోతోంది
- కాళేశ్వరం పేరుతో డబ్బులు వృధాచేశారు
- కేటీఆర్ కక్షసాధింపు వ్యాఖ్యలపై సీఎం రేవంత్ ఆగ్రహం
- అప్పులపై బీఆర్‌ఎస్‌ను కడిగిపారేసిన రేవంత్
- ఏక మొత్తంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌దే
- ఎప్పుడెప్పుడు ఎంతెంత చేశారో లెక్కలు చెప్పిన సీఎం
- వాడీవేడీగా అసెంబ్లీ సమావేశాలు

హైదరాబాద్,మార్చి27(ప్రజాజ్యోతి: తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో వాడి వేడిగా చర్చ పరస్పర విమర్శలకు దారితీసింది. ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా మునుపెన్నడూ లేని స్థాయిలో అధికార, ప్రతిపక్ష నాయకుల మధ్య మాటల తూటాలు పేలాయి. సీఎం రేవంత్ రెడ్డి.. కేటీఆర్ మధ్య పరస్పర విమర్శలు చోటుచేసుకున్నాయి. తొలుత మాట్లాడిన కేటీఆర్.. ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం తీవ్రంగా స్పందించారు. కేటీఆర్‌కు స్ట్రాం÷-రగ్ కౌంటర్ ఇచ్చారు. కక్ష సాధింపులకు పాల్పడితే కేటీఆర్ కుటుంబం అంతా జైల్లోనే ఉండేదన్నారు. కక్ష సాధింపు చర్యలు చేపట్టాల్సిన అవసరం తమకు లేదని.. దేవుడు, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని చెప్పారు.కక్ష సాధింపుల ఆలోచన ప్రభుత్వానికి లేదు.

మిగతా 2లో..

## ఐదేళ్లలో 4లక్షల 3,664కోట్ల అప్పులు

- కార్పొరేషన్ల ద్వారా అప్పు రూ.2లక్షల 20వేల కోట్లు
- అసెంబ్లీలో కాగ్ నివేదికను ప్రవేశపెట్టిన భట్టి
- బడ్జెట్ వివరాలను వివరించిన సర్కార్



హైదరాబాద్,మార్చి27(ప్రజాజ్యోతి): తెలంగాణ అసెంబ్లీలో గురువారం కాగ్ నివేదికను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఫైనాన్స్ అకౌంట్స్, అప్రోప్రియేషన్ అకౌంట్స్‌పై కాగ్ నివేదిక సమర్పించగా దానిని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. ఇందులో 2023-24 బడ్జెట్ అంచనా రూ.2,77,690 కోట్లు- కాగా, చేసిన వ్యయం

మిగతా 12లో..

## స్టాలిన్ బుట్టలోపడి కేంద్రంపై నిందలు

**డీలిమిటేషన్ తీర్మానాన్ని వ్యతిరేకించిన బీజేపీ**

హైదరాబాద్,మార్చి27(ప్రజాజ్యోతి): అసెంబ్లీలో డీ లిమిటేషన్‌పై సీఎం రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బిజెపి వ్యిరేకించింది. ఈ తీర్మానంపై బీజేఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ స్పందించారు. శాసన సభలో ముఖ్యమంత్రి నియోజకవర్గాల పునర్విభజనపై తీర్మానం ప్రవేశ పెట్టాడు.. దాని పై చర్చ చేస్తాం అంటే అవకాశం ఇవ్వడం లేదు.. డీ లిమిటేషన్ పై కాంగ్రెస్,

మిగతా 12లో..

## పదో తరగతి పేపర్ లీకేజీపై విద్యార్థి పిటిషన్

- వచ్చేనెల 7న కౌంటర్ దాఖలుకు కోర్టు ఆదేశం
- లీకేజీలో ఇద్దరు అధికారుల సస్పెన్షన్
- టెన్త్ పేపర్ లీకేజీపై నిరసన
- బోర్డు కార్యాలయం ముందు బిఆర్‌ఎస్‌వి ధర్నా



నల్గొండ, మార్చి27(ప్రజాజ్యోతి): నకిరేకల్ టెన్త్ పేపర్ లీకేజీ వ్యవహారంలో విద్యార్థిని కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. తన డిబార్‌ను రద్దు చేసి పరీక్షలు రాసేందుకు అనుమతి ఇవ్వాలని లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. విద్యాశాఖ సెక్రటరీ, బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ సెక్రెటరీ, నల్గొండ డీఈవో, ఎంఈవో, నకిరేకల్ పరీక్ష కేంద్రం సూపరింటెండెంట్‌లను ప్రతివాదులుగా విద్యార్థిని పేర్కొంది. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం.. ఏప్రిల్ 7న కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు ఆదేశాలు జారీ చేసింది. కాగా నల్గొండ జిల్లా శాలిగౌరారానికి చెందిన విద్యార్థిని టెన్త్ పేపర్ లీకేజీలో వ్యవహారంలో డిబార్ అయింది. దీంతో ఆమె హైకోర్టును ఆశ్రయించింది. జుక్కల్ పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ సునీల్,

మిగతా 12లో..

## విద్యార్థులకు శుభవార్త..

**స్కాలర్‌షిప్స్, ట్యూషన్ ఫీజుల దరఖాస్తు గడువు పొడిగింపు**


హైదరాబాద్,మార్చి27(ప్రజాజ్యోతి): తెలంగాణలోని విద్యార్థులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ తెలిపింది. స్కాలర్‌షిప్స్, ట్యూషన్ ఫీజుల దరఖాస్తు గడువు మరోసారి పొడిగిస్తున్నట్లు వెల్లడించింది. రాష్ట్రంలో ప్రస్తుత విద్యాసంవత్సరానికి అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, దివ్యాంగులు, ఈబీసీ విద్యార్థుల బోధన ఫీజులు, ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు మే 31 వరకు అవకాశం కల్పించింది. ఈ మేరకు ఎస్సీ సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి ఎన్.శ్రీధర్ ఆదేశాలు జారీ చేశారు. వాస్తవానికి దరఖాస్తు ప్రక్రియ గడువు మార్చి 31తో ముగియనుంది. అయితే మరో మూడునెలలపాటు పొడిగించింది. ఇప్పటికే డిసెంబరు 31తో ముగియాల్సిన గడువును

మిగతా 12లో..

## వందశాతం రుణామఫీ నిరూపిస్తారా?

- మహిళలకు తులం బంగారం హామీ ఏమయ్యింది?
- దొడ్డువడ్లకు 500 బోనస్ ఎక్కడ పోయింది?
- బీఆర్‌ఎస్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి పెట్టింది
- ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చలో కేటీఆర్

హైదరాబాద్,మార్చి27(ప్రజాజ్యోతి: కొండారెడ్డి పల్లి పోదామా.. కొడంగల్ పోదామా..? రాష్ట్రంలో ఏ గ్రామంలోనైనా వందశాతం రుణమాఫీ అయ్యిందని నిరుపిస్తారా..? అంటూ అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా కేటీ-ఆర్ మాట్లాడారు. ఒకవేళ రుణమాఫీ 100 శాతం పూర్తి అయినట్లు నిరూపిస్తే రాజకీయాల నుంచి పూర్తిగా తప్పుకుంటానని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ అసెంబ్లీలో సవాల్ విసిరారు. రైతు భరోసా కింద రైతులకు రూ.15 వేలు ఇస్తామని చెప్పలేదా..? మహిళలకు తులం బంగారం ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. దొడ్డు వడ్లకు కూడా



క్వింటాకు రూ.500 వంద బోనస్ ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పారు.. కానీ ఎన్నికల తర్వాత మాట మార్చి కేవలం సన్న వడ్లకే ఇస్తామని కాంగ్రెస్ రైతులను మోసం చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో ఉప్పు - నిప్పులాగా కొట్లాడుకుంటాం.. కానీ చెన్నైలో సీఎం రేవంత్ రెడ్డిని గౌరవించానని, అది నా సంస్కారం అని కేటీఆర్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డికి ఒక్కటి చెప్పదలచుకున్నా.. మీరు నేను చెన్నై మీటింగ్‌కు వెళ్లాం. అక్కడ మీరు ఒక ప్రతిపాదన పెట్టారు. నేను మీ పార్టీ వ్యక్తిని కాదు.. ఇక్కడ ఉప్పు నిప్పులాగా కొట్లాడుకుంటాం..

మిగతా 2లో..

## అక్రమ వలసదారులకు ఇదేమీ..

# ధర్మసత్రం కాదు

### చట్టబద్ధంగా వచ్చే వారికి స్వాగతం పలుకుతాం

### దేశాభివృద్ధికి సహకరించే వారికి మద్దతు ఉంటుంది

### ఇమ్మిగ్రేషన్ బిల్లుపై చర్చలో హోంమంత్రి అమిత్ షా

- ఓలా, ఉబెర్, ర్యాపిడోల గుత్తాధిపత్యం
- చెక్ పెట్టేందుకు రంగంలోకి కేంద్రం
- త్వరలోనే దేశీయంగా క్యాబ్ సర్వీసులు
- కేంద్రహోంమంత్రి అమిత్ షా వెల్లడి



న్యూఢిల్లీ,మార్చి27(ప్రజాజ్యోతి): అక్రమంగా దేశంలోకి ప్రవేశించే వారికి చోటు లేదని, ఇదేమీ ధర్మసత్రం కాదని కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా కఠినంగా హెచ్చరించారు. విద్యా, వ్యాపార పరంగా భారత్‌లోకి విదేశీయులను ఆహ్వానిస్తామని అన్నారు. కానీ, దురుద్దేశంతో దేశంలోకి ప్రవేశించే వారి పట్ల కఠిన వైఖరితో ఉంటామని హెచ్చరించారు. దేశాభివృద్ధికి సహకరించే వారికి మేము ఎల్లప్పుడు సహకరిస్తాం. కానీ, దురాలోచనతో దేశంలోకి ప్రవేశించి.. హాని కలిగించాలనుకునే వారి పట్ల మోదీ సర్కారు కఠిన వైఖరి అవలంబిస్తుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ వారిని దేశంలో అడుగు పెట్టనివ్వం. అలాంటి వారికి మా దేశం ధర్మశాల కాదని గుర్తు పెట్టుకోవాలని అమిత్ షా హెచ్చరించారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో ఇమ్మిగ్రేషన్ బిల్లును లోక్‌సభ గురువారం ఆమోదించింది. చొరబాటు, అక్రమ వలసలను ఆపడం లక్ష్యంగా తీసుకువచ్చిన ఈ బిల్లు పేరు ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారిన్ బిల్లు 2025. ఈ సందర్భంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. దేశాభివృద్ధి కోసం వస్తున్న వలసదారులను మేము స్వాగతిస్తామని హోంమంత్రి లోక్‌సభలో వెల్లడించారు. విద్య, వ్యాపారం, పరిశోధన కోసం దేశానికి వచ్చే వారిని మేము స్వాగతిస్తాము. 2047 నాటికి దేశం అభివృద్ధి చెందిన దేశంగా మారాలనేది ప్రధాని మోడీ లక్ష్యం. అందుకే చాలా

మిగతా 2లో..

## సహాయక చర్యలు వేగవంతం

**టన్నెల్‌లోపలికి వెళ్లిన క్యాడవర్‌డాగ్స్**

మహబూబ్‌నగర్,మార్చి27 (ప్రజాజ్యోతి): దోమలపెంట ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో క్యాడవర్ డాగ్స్ మృతదేహాల ఆచూకీని గుర్తించడానికి మరోసారి లోపలికి వెళ్లాయి. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం నేపథ్యంలో సహాయక చర్యలను వేగవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటిని నియమించింది. ఆయన ఇక్కడనే ఉంటూ సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. గురువారం

మిగతా 12లో..

## దంచికొడుతున్న ఎండలు

హైదరాబాద్,మార్చి27(ప్రజాజ్యోతి): తెలంగాణలో ఎండలు మండుతున్నాయి. ఇటీవల ద్రోణి కారణంగా రెండుమూడురోజులు వర్షాలు కురవడంతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. ప్రస్తుతం వర్షాలు తగ్గడంతో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. రాబోయే నాలుగు రోజుల్లో ఉష్ణోగ్రతలు భారీగా పెరిగే అవకాశం ఉందని హెచ్చరించింది. పగటి ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల

మిగతా 12లో..




## కొత్తగా 14 ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల

# మంజూరు

### ఏప్రిల్ 1నుంచి ప్రారంభానికి ఆదేశాలు

హైదరాబాద్,మార్చి27(ప్రజాజ్యోతి): కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లకు లైన్ క్లియర్ అయ్యింది. తెలంగాణలో ఏప్రిల్ 1 నుంచి 14 పోలీస్ స్టేషన్లు ప్రారంభం కానున్నాయి. కొత్తగా ఏర్పాటు కానున్న 14 ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలో హైదరాబాద్‌లో13, వరంగల్ అర్బన్‌లో ఒక స్టేషన్ ఏర్పాటు- చేయనున్నారు. 2020లో 14 కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు జరిగాయి. కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల విభజన, ప్రాంతాలు, బదలాయింపు పనులన్నీ ప్రస్తుతం పూర్తయ్యాయి. దీంతో కొత్త స్టేషన్ల ఏర్పాటుకు ప్రభుత్వ అనుమతులు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రిన్సిపల్ సెక్రటరీ రిజ్వి, ఎక్సైజ్ శాఖ కమిషనర్ చెవ్వూరు హరికిరణ్ ఆమోద ముద్ర వేశారు. కొత్త పోలీస్ స్టేషన్లను ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి విధులు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని అడిషనల్ కమిషనర్ అజయ్‌రావు.. ఆయా డిప్యూటీ కమిషనర్లకు ఉత్తర్వులు జారీ చేశారు. పోలీస్ స్టేషన్లకు అద్దె భవనాలను గుర్తించాలని కమిషనర్ అదేశాలు ఇచ్చారు. కొత్తగా ఏర్పాటు కానున్న ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్లకు బంజారా హిల్స్, చిక్కడ్‌పల్లి, గండిపేట్, కొండపూర్, పెద్ద అంబర్‌పేట్ , కూకట్‌పల్లి, అమీన్‌పూర్, హసన్‌పర్తి ఎ-కై-÷-సజ్ పోలీస్ స్టేషన్లకు అద్దె భవనాల గుర్తింపు పూర్తయింది. అద్దె భవనాలు లభించని మారేడ్‌పల్లి, మీర్‌పేట్, కొంపల్లి, కాప్రా, నాచారం, అల్వాల్ కొత్త ఎ-కై-÷-సజ్ పోలీస్ స్టేషన్లు.. ప్రస్తుతం ఉన్న ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలోని ప్రత్యేక గదుల్లో ఏర్పాటు కానున్నాయి.

# సంపాదకీయం

## వ్యవసాయ సంక్షోభ సవాళ్లు !

వ్యవసాయాభివృద్ధికి ఎంతచేసినా తక్కువే. ధాన్యం పండిస్తున్న రైతన్నలను కాపాడుకుంటేనే మనకు నోట్లోకి ముద్దపోతుంది. కార్పోరేట్ కంపెనీలను మించి వారికి రాయితీలు ఇవ్వడం కూడా మంచిదే. వ్యవసాయికంగా దేశాన్ని బలోపేతం చేస్తే..అనుబంధరంగాలను ప్రోత్సహిస్తే దేశంలో ఆకలిచావులు ఉండవు. ధాన్యానికి కొదవ ఉండదు. పండిన పంటలను తక్కువ ధరలకు ప్రజలకు అందించేలా కూడా కార్యాచరణ ఉండాలి. ఈ విషయంలో కేంద్ర రాష్ట్రాలు కలిసి వ్యవసాయాభివృద్ధికి, రైతుల సంక్షేమానికి బృహత్ ప్రణాళిక రచించాలి. వ్యవసాయానికి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉచిత విద్యుత్ ఇస్తున్నారు. సబ్సిడీలు అందిస్తున్నారు. ధాన్యం సజావుగానే కొంటున్నామని అంటున్నారు. పాలకులు, ప్రతిపక్ష నేతలు రైతుజపం చేస్తున్నా వారి జీవితాలు మాత్రం బాగుపడడం లేదు. నిరతంర ఉచిత విద్యుత్ ఇస్తున్న తెలంగాణ తరహాలో దేశవ్యాప్తంగా ఇస్తామని అప్పట్లో కెసిఆర్ ప్రకటించారు. అయితే ఇదొక్కటే సరిపోదు. నదుల అనుసంధానం ద్వారా ముందుగా నిరంతరంగా నీటి సరఫరా జరగాలి. ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచాలి. పండించిన పంటలను సక్రమంగా కొనుగోలు చేయాలి. పంటలు కొనుగోల చేయకుండా ఉచిత విద్యుత్,నీటితీరువా రద్దు, రైతుభరోసా వంటి కార్యక్రమాలు అమలు చేసినా లాభం లేదు. ఇకపోతే ఉచిత విద్యుత్ ఇస్తున్న కారణంగా...సరఫరాకు తగ్గట్లుగా ఉత్పత్తి కూడా ముఖ్యమే. దేశంలో సరిపడా విద్యుత్ ఉందా లేదా అన్న ఆలోచన చేయాలి. ఉత్పత్తి అవకాశాలు పెంచుకోవాలి. సోలార్ విద్యుత్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి. అప్పుడే విద్యుత్ సమృద్ధిగా లభ్యత కాగలదు. అనేక గ్రామాలకు, ఇప్పటికీ విద్యుత్ సరఫరా లేదు. అలాంటప్పుడు పంపిణీతో పాటు, లభ్యత కూడా సవాల్ కానుంది. ముందుగా దేశంలో నిరంతర విద్యుత్ ఉత్పత్తి కోసం కృషి జరగాలి. ఉన్న విద్యుత్‌ను ఇప్పుడు సరఫరా చేయడానికే సరిపోదు. విద్యుతు ఉత్పాదకత పెంచకుండా ఉచిత విద్యుత్ సాధ్యం కాదని కూడా పాలకులు తెలుసుకోవాలి. అయితే రైతుల ఆత్మహత్యలపై నివేదికలను పట్టించుకోవడం లేదు. అధికశాతం ప్రజల జీవనాధారమైన వ్యవసాయరంగం పట్ల, రైతుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్నాయన్న విమర్శలు ఉన్నాయి. విద్యుత్ నియంత్రణ బిల్లుకు నడుం బిగించిన కేంద్రం రాష్ట్రాలపై ఒత్తిడి తెస్తోందన్న విమర్శలు ఉన్నాయి. విద్యుత్ నియంత్రణ అంతా ఇక కేంద్రం చేతిలోకి వెళితే రాష్ట్రాలపై విద్యుత్ భారం తడిసి మోపెడు కానుంది. వ్యవసాయ రంగంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, అగ్రి బేస్డ్, ప్రాసెసింగ్ పై దృష్టి పెట్టామని, వంటనూనె గింజల ఉత్పత్తిపైనా ప్రధాని మోడీ గతంలో చేసిన ప్రకటన ఎలాంటి పురోగతి సాధించలేదు. ఎందుకంటే ఏడున్నరేళ్లుగా ఈ రంగంలో మార్పులు ఉంటే అన్నధాన్యాల ధరలు దిగి రావాలి. కానీ అలాంటి దేమీ లేదు. నిజానికి రైతులు ఉద్యమించడం వల్ల..మోడీ సాగుచట్టాలను ఉపసంహరించు కున్నారు. ఇప్పటికీ ధాన్యం కొనుగోళ్లు సాగక రైతులు ఆందోళనకు గురవుతున్నా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించు కోవడం లేదు. ఇంతకన్నా నిర్లక్ష్యం మరోటి ఉండదు. ఆరుగాలం కష్టించి పంటలు పండిస్తున్న రైతులు కాడి దించితే మనకు కడుపులో ముద్దకూడా దిగదని గుర్తించాలి. ఈ కార్పోరేట్ల ఉత్పత్తులు మన ఆకలి తీర్చవని తెలుసుకోవాలి. రైతులకు సంబంధించి తీసుకుంటున్న చర్యలు ఫలితం ఇవ్వడం లేదు. ఇలాంటి సందర్భంలో రైతులకు మేలు చేయాలనుకుంటే సాగుచట్టాలపై విస్తృతంగా దేశవ్యాప్తంగా కాకున్నా కనీసం పార్లమెంటులో చర్చ సాగేది. నిజానికి దేశంలో నూనెగింజల ఉత్పత్తి పెరిగితే నూనెధరల పెరుగుదల జరిగేది కాదు. అందుకే వ్యవసాయ రంగం పురోగమించ డానికి తీసుకుంటున్న చర్యలు మాత్రం గొప్పగా లేవనే చెప్పాలి. ప్రధానంగా దిగుబడులు తీవ్రంగా దెబ్బతీస్తున్నా వాటిని నిరోధించి, దేశీయంగా వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించడంలో కేంద్రం విఫలం అవుతోంది. వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులను తగ్గించి, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, గిట్టుబాటు ధరలు కల్పించడం వంటివన్నీ మాటలకే పరిమితం అయ్యాయి. దేశంలో వ్యవసాయరంగం అత్యంత సంక్షోభంలో కూరుకుని పోయి ఉన్న సమయంలో ఈ భారీ దిగుమతులు జరగడం గమనార్హం. చెప్పాలంటే, ఇంత భారీ మొత్తం దిగుమతుల కోసం ఖర్చు చేయకుండా, భారతీయ రైతారగంపై ఖర్చు చేసి ఉంటే పరిస్థితి ఎంతోకొంత మెరుగుపడి ఉండేది. అన్ని ప్రభుత్వాలూ రైతన్నను ఆదుకోవడం గురించీ, వ్యవసాయాభివృద్ధి గురించీ గొప్ప ఉపన్యాసాలు, హామీలు ఇవ్వడంతోనే సరిపెడు తున్నాయనే విషయం వాస్తవ పరిస్థితులను గమనించినప్పుడు అర్థం అవుతుంది. కేవలం ఒక్క సంవత్స రంలోనే దేశీయ వ్యవసాయానికి కేటాయించిన బడ్జెట్‌కన్నా మూడు రెట్లు ఎక్కువగా ఆహార ధాన్యాలను మనం దిగుమతి చేసుకున్నామంటే, మన నేతలు ఆ రంగం పట్ల ఎంత శ్రద్ధ పెడుతున్నారో అర్థమవుతుంది. హరిత విప్లవం నుంచి లబ్ధిపొంది, ఆహార ధాన్యాలలో స్వయం సమృద్ధిని సాధించిన దేశం ఇప్పుడు ఆ ఫలాలను నిర్లక్ష్యంగా జారవిడుచుకుంటూ, ఆహార ధాన్యాల దిగుమతిదారు అవుతోంది. పసుపు విప్లవాన్ని అది కావాలని ధ్వంసం చేసిన కారణంగా ఏర్పడిన ఫలితాల నుంచి మనం ఎలాంటి పాఠాలనూ నేర్చుకోలేదు. వంట నూనెల విషయంలో ఈ విప్లవం కారణంగా స్వయం సమృద్ధి సాధించిన మనం దశలవారీగా దిగుమతి సుంకాన్ని దాదాపుగా సున్నాకు దించిన నేపథ్యంలో మార్కెట్లోకి దిగుమతి ఉత్పత్తులు వెల్లువలా వచ్చిపడ్డాయి. వంట నూనెలు 60 శాతం దిగుమతి చేసుకుంటున్నాం. పెరుగుతున్న ఆహార ధరలను నియంత్రించేందుకు దిగుమతులు అవసరమన్న వాదనను అడ్డం పెట్టుకొని, విధానకర్తలు చౌకైన, సబ్సిడీ ఇచ్చిన వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులను అనుమతిస్తున్నారు. దేశంలో మంచి పంటలు పండి నప్పటికీ, దిగుమతులు వెల్లువలా వచ్చి పడుతున్నాయి. దిగుమతులు ఎంత ఎక్కువగా వచ్చి పడితే, అది అంతగా సన్నకారు రైతుల జీవనోపాధిపై వేటు పడుతుంది. తమ ఉత్పత్తిని అమ్ముకోలేక, సన్నకారు రైతులు వ్యవసాయాన్ని వదిలి, చిన్నచిన్న ఉద్యోగాల కోసం పట్టణ ప్రాంతాలకు వలుసపెడుతున్నారు. దేశంలో ఉపాధి సృష్టి జరుగని పరిస్థితిలో, సన్నకారు రైతులను పట్టణాలకు వెళ్ళే పరిస్థితులు సృష్టించడమన్నది ఆర్థికంగా అర్థరహితమైన విషయం.

# కుట్ర జరుగుతోంది

మొదటిపేజీ తరువాయి..

కాకూడదని, రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకుని నియోజకవర్గ పునర్విభజన చేయాలన్నారు. అన్ని పార్టీలతో సంప్రదింపుల తర్వాతనే లోక్‌సభ సీట్ల పునర్విభజన చేయాలని సీఎం పేర్కొన్నారు. పునర్విభజన పారదర్శకంగా జరగాలి. జనాభా నియంత్రణ శాపం కాకూడదు. జనాభా వాటా తగ్గిన రాష్ట్రాలు నష్టపోకూడదని అన్నారు.. దివంగత ప్రధాని అటల్ బిహారీ వాజపేయి కూడా పునర్విభన 25 ఏండ్లు వాయిదా వేశారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేయాలనే ఆలోచన సరికాదు. కేంద్రమే నిర్ణయం తీసుకోలేదని కేంద్ర మంత్రి అంటున్నారు. కేంద్రానికి తెలంగాణసభ నుండి తీర్మానం చేసి పంపాలని నిర్ణయం తీసుకున్నామని శాసనసభలో సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాలకు అతీతంగా అందరూ మద్దతు తెలపాలని అన్నారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే రాష్ట్రాల మధ్య సుహృద్భావ వాతావరణం చెడిపోతుందని ఆనాడు ఇందిరా గాంధీ భావించారు. అందుకే చట్టాన్ని సవరించి పునర్విభజన చేశారు. ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన అంశం మళ్లీ చర్చకు రావడంతో దక్షిణాదిలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని సిఎం రేవంత్ అన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరిగేలా కేంద్రం వ్యవహరిస్తే ఖచ్చితంగా మనం ఎదుర్కోవాలి. దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను పకడ్బందీగా అమలు చేశాయి. ఇకపోతే ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ఏపీ, తెలంగాణలో నియోజకవర్గాలను పునర్విభజన చేయాలి. కానీ కేంద్ర ప్రభుత్వం మనపై వివక్ష చూపుతోందని 11 ఏళ్లుగా ఈ అంశాన్ని తొక్కిపెట్టిందని అన్నారు. 2026 జనాభా లెక్కింపు తర్వాతే చేపడతామని ఆనాడు పార్లమెంట్లో తాను అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు. జమ్మూ కాశ్మీర్లో రాజ్యాంగాన్ని సవరించి 2011 జనభా లెక్కల ప్రకారం నియోజకవర్గాలను 83 నుంచి 90కి పెంచారు. సిక్కింలో 2018లో కేబినెట్ రిజల్యూషన్ పాస్ చేసి ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ కొనసాగిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ ద్వంద్వ విధానాలను ప్రజల ముందుంచేందుకే సభలో ఈ తీర్మానం ప్రవేశపెట్టామని సిఎం అన్నారు. రాజకీయాలకు అతీతంగా పునర్విభజనపై కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదిద్దాం. అవసరమైతే పోరాటబాట పడుదాం. త్వరలోనే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, జానారెడ్డి, కెకెల ఆధ్వర్యంలో అన్ని పార్టీలతో సమావేశం నిర్వహిస్తాం. ఈ సమావేశానికి అందరూ రావాలని విజ్ఞప్తి చేస్తున్నా' అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. నిజానికి డీలిమిటేషన్‌పై గందరగోళం నెలకొందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇటీవల తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ డీలిమిటేషన్‌పై సమావేశం ఏర్పాటు- చేశామని వివరించారు. జనాభా ఆధారంగా చేసే నియోజకవర్గాల పునర్విభజనను అంగీకరించ బోమని తీర్మానం చేశామని, జనాభా ఆధారంగా చేసే నియోజకవర్గాల పునర్విభజనను దివంగత ప్రధాని వాజ్‌పేయీ కూడా వ్యతిరేకించారని గుర్తు చేశారు. డీలిమిటేషన్‌పై కేంద్రం ఇంకా నిర్ణయం తీసుకోలేదని కొందరు అంటున్నారని, జనాభా నియంత్రణపై కేంద్ర ఆదేశాలను దక్షిణాది రాష్ట్రాలుపాటించాయని, ఉత్తరాది రాష్ట్రాలు జనాభాను నియంత్రించలేదన్నారు. డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా అందరూ ఒకే మాటపై ఉండాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాలనే కొనసాగించాలి. అసెంబ్లీ నియోజకవర్గాలను 153కు పెంచాలి. ప్రస్తుత జనాభాకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ సీట్లను పెంచాలి. జనాభా ఆధారంగా చేసే నియోజకవర్గాల పునర్విభజనను అంగీకరించబోమని తీర్మానం చేశారు. జనాభా ఆధారంగా చేసే డీలిమిటేషన్‌ను వాజ్‌పేయీ కూడా వ్యతిరేకించారు. 24 శాతం ప్రాతినిధ్యం ఉన్న దక్షిణాది రాష్ట్రాలు కేంద్రానికి 36 శాతం పన్నులు కడుతున్నాయి. కేంద్రం నుంచి దక్షిణాది రాష్ట్రాలకు చాలా తక్కువ వస్తున్నాయి. ఉత్తర్‌ప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్‌కు మాత్రం కేంద్రం పన్నుల్లో ఎక్కువ వాటా ఉందని రేవంత్‌రెడ్డి తెలిపారు.

# కక్షసాధింపు చర్యలు తీసుకుంటే జైల్లో ఉండేవారు

మొదటిపేజీ తరువాయి..

కక్ష సాధింపులకు పాల్పడితే మీరంతా చంచల్‌గూడ జైల్లోనే.. చర్లపల్లి జైల్లోనే ఉండేవారు. సలహాలు ఇస్తారనుకుంటే.. ఇష్టానుసారంగా ఆరోపణలు చేస్తున్నారు. అనుమతి లేకుండా డ్రోన్ ఎగురవేస్తే రూ. 500 ఫైన్ వేస్తారు. కానీ, ఎంపీగా ఉన్న తనను చర్లపల్లి జైలుకు పంపారు. జైల్లో నిద్రలేని రాత్రులు గడిపాను. డిటెన్షన్ సెల్లో 16 రోజులు నన్ను నిర్బంధించారు. రాత్రిపూట లైట్లు- ఆపమని అడిగినా.. జైలు సిబ్బంది ఆపేవారు కాదు. ఎందుకని అడిగితే.. పై నుంచి ఆదేశాలు ఉన్నాయనేవారు. రాజకీయ కక్షసాధింపులు చేసింది మీరు. నా బిడ్డ పెళ్లికి కూడా మధ్యంతర బెయిల్‌పై వచ్చి వెళ్లా. కక్ష సాధింపు మీదా నాదా పైనుంచి దేవుడు అన్నీ చూస్తాడని వేచి చూశా. నేను ప్రమాణస్వీకారం చేసిన రోజే.. వాళ్లు ఆస్పత్రి పాలయ్యారు. నేను కక్ష సాధింపులకు పాల్పడితే మీ కుటుంబం అంతా జైలుపాలే. ఇప్పటివరకు మేం అక్రమ కేసులు పెట్టలేదు. కేటీఆర్, కేసీఆర్‌ను జైల్లో వేయాలని చాలా మంది మమ్మల్ని అడుగుతున్నారు. కానీ, అక్రమ కేసులు పెట్టి వాళ్లను జైలుకు పంపే కక్షపూరిత రాజకీయాలు చేసే వ్యక్తిని కాదని రేవంత్ అన్నారు. భారాస మొదటి విడత ప్రభుత్వం కేవలం రూ.13 వేల కోట్లు- రుణమాఫీ చేసింది. తొలి విడత రుణమాఫీకి ఐదేళ్లు తీసుకున్నారు. రెండోసారి గెలిచాక రుణమాఫీని అసలు పూర్తే చేయలేదు. నాలుగేళ్ల తర్వాత మాత్రం రూ.11 వేల కోట్లు- మాఫీ చేశారు. నాలుగేళ్ల తర్వాత రుణమాఫీ చేసినందుకు వాటికి వడ్డీ రూ.8,500 కోట్లకు పైగా అయ్యింది. మేం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే రూ.26వేల కోట్లు- రుణమాఫీ చేశాం. ఎన్నికల కోడ్ అడ్డుపెట్టుకొని రైతుబంధు కూడా వేయలేదు. భారాస ఎగవేసిన రైతుబంధు రూ. 7,625 కోట్లు మేం చెల్లించాం. వరి వేస్తే ఉరే అని మాజీ సీఎం స్వయంగా బెదిరించారు. మేం మాత్రం వరి వేసిన వారికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇచ్చాం అని రేవంత్ తెలిపారు.ప్రాజెక్టుల కోసం పేదల భూములు తీసుకున్న కేసీఆర్.. వాళ్ల బంధువుల భూములు మాత్రం తప్పించారని రేవంత్‌రెడ్డి విమర్శించారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు దిగువన ఉన్న రైతులు అందోళన చేయలేదా? అని ప్రశ్నించారు. 14 గ్రామాల ప్రజలను పోలీసులతో కొట్టించి బలవంతంగా భూసేకరణ చేశారన్నారు. ప్రాజెక్టు వద్ద ఎవరికి భూములు, ఫామ్‌హౌజ్‌లు ఉన్నాయో నిజనిర్ధారణ కమిటీ- వేద్దామా? కేసీఆర్ ఫామ్‌హౌజ్ చుట్టూ కాలువలు తీసినట్లు నిరూపిస్తాను. నేను భూసేకరణను వ్యతిరేకించలేదు.. పరిహారం చెల్లించాలని ధర్నాలు చేశాను. కమిషన్ల కోసం ప్రాజెక్టులను రీడిజైనింగ్ చేశారు. రూ.36వేల కోట్లతో పూర్తయ్యే ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును పక్కకు పెట్టి.. రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం చేపట్టారు. కాళేశ్వరం అవినీతి విషయంలో త్వరలోనే వీళ్లు జైలుకు వెళ్తారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని ఏకసభ్య కమిషన్ నివేదిక ఇచ్చిందని రేవంత్ అన్నారు. అసలు బీఆర్‌ఎస్‌కు ఉచిత కరెంట్‌తో ఏం సంబంధం.. రాష్ట్రంలో ఉచిత కరెంట్ పేటెంట్ కాంగ్రెస్‌దే. రైతుల ఉచిత కరెంట్ కోసం రూ.33వేల కోట్లు- ఖర్చు చేశాం. బీఆర్‌ఎస్ పదేళ్లలో చేయని పనులు.. మేం 10 నెలల్లో చేశాం. తెలంగాణ ఏర్పడినప్పుడు రాష్ట్ర అప్పు రూ.72వేల కోట్లు-. కార్పోరేషన్ అప్పులు కూడా కలిపితే రూ.90 వేల కోట్లు-. ఈ పదేళ్లలో అప్పులే రూ.3.50లక్షల కోట్లు దాటింది. మేం అధికారంలోకి వచ్చే నాటికి అప్పు రూ.6.69 లక్షల కోట్లు-. ఇతర బకాయిలతో కలిపి రూ.7.05 లక్షల కోట్లు-. పెండింగ్ బిల్లులే రూ.40వేల కోట్లు పెట్టిపోయారు. మేం 15 నెలల్లో రూ.1.58లక్షల కోట్ల అప్పు చేశాం. కొత్తగా చేసిన అప్పులో రూ.1.53లక్షల కోట్లు- పాత అప్పులకే చెల్లించాం. కాళేశ్వరంపై రూ.70,490 కోట్లు అప్పు తీసుకొచ్చారు. కూలిపోయిన ఆ ప్రాజెక్ట్‌కు రూ.5వేల కోట్లకు పైగా చెల్లించాం. గత సీఎం డాక్టర్, ఇంజనీర్, డిజైనర్ నేనే అంటూ కాళేశ్వరం కట్టారు. ఇంజనీర్లు చెప్పినా వినకుండా.. మేడిగడ్డ దగ్గర ప్రాజెక్ట్ కట్టారు. ఏడో వింత అంటే మూడేళ్లకే పనికిరాకుండా పోయింది. ఇప్పుడు నీళ్లు నిలిపితే కూలుతుందని నిపుణులు చెబుతున్నారు. దశాబ్దాల క్రితం కాంగ్రెస్ నిర్మించిన ప్రాజెక్టుల వల్లే.. తెలంగాణలో వరి దిగుబడి పెరిగిందని అంటూ కెటిఆర్ పై విరుచుకు పడ్డారు. తెలంగాణ అప్పులపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర అప్పులపై లెక్కలతో సహా ప్రతిపక్ష బీఆర్‌ఎస్‌ను అసెంబ్లీలో కడిగిపారేశారు. తెలంగాణ



బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గురువారం ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాడే నాటికి రాష్ట్ర అప్పు 72,615 కోట్లు-. ఇతర కార్పొరేషన్ల అప్పు రూ.16,900 కోట్లు-. ఇతర గ్యారెంటీల కింద తెచ్చిన అప్పులు రూ.5000 వేల కోట్లు. ఇవి మొత్తం కలిపి రూ.90,161 కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని బీఆర్‌ఎస్‌కు అప్పగించాం. 2023లో మళ్లీ మేం అధికారంలోకి వచ్చేనాటికి ఉన్న అప్పులు రూ.6.69 లక్షల కోట్లు-. ఇతర బకాయిలతో కలిపి తెలంగాణ అప్పులు రూ.7.05 లక్షల కోట్లు' అని సీఎం రేవంత్ రెడ్డి లెక్కలతో సహా వివరించి బీఆర్‌ఎస్‌ను ఇరుకున పెట్టారు. దివాళా తీసిన రాష్ట్రాన్ని మాకు అప్పగించి వెళ్లారని ఫైర్ అయ్యారు. మేం అధికారంలోకి వచ్చాక 15 నెలల్లో రూ.1.58 వేల కోట్లే అప్పు చేశాం. అందులో బీఆర్‌ఎస్ చేసిన అప్పులకే సగం మిత్తీలు కట్టామన్నారు. రాష్ట్ర అప్పులకు మిత్తీలు కట్టేందుకే రూ.6లక్షల కోట్లు- తేవాల్సిన పరిస్థితి ఉందన్నారు. మీరు చేసిన అప్పులు, తప్పులకు రాష్ట్రం శిక్ష అనుభవించాల్సి వస్తోందని విమర్శించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ చేసిన రైతు రుణమాఫీపైన సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఏకమొత్తంలో రూ.లక్ష రుణమాఫీ చేస్తామన్నారు.. ఎన్నికలయ్యాక రుణమాఫీకి ఐదేళ్లు పట్టింది.. రెండోసారి రుణమాఫీ చేస్తామని అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు చేయలేదని.. తీరా ఎన్నికల ముందు చేశారని మండిపడ్డారు. బీఆర్‌ఎస్ పదేళ్లలో 21 లక్షల మంది రైతులకు రూ.16,908 కోట్లు- రుణమాఫీ చేశారు. కానీ, మేం 25 లక్షల మంది రైతులకు రూ.20 వేల కోట్లు-.. రెండు లక్షల చొప్పున రుణమాఫీ చేశామని పేర్కొన్నారు. వాళ్లు పదేళ్లలో చేసిన దానికంటే మేం పది నెలల్లోనే ఎక్కువ చేశామని.. ఎన్నికల సమయంలో వాళ్లు ఎగ్గొట్టిన రైతు బంధు కూడా మేమే ఇచ్చామని అన్నారు. వాళ్లు పదేళ్లలో చేయలేని పనులను 10 నెలల్లోనే మేం చేస్తే ఓర్వలేక కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారని విమర్శించారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

మొదటిపేజీ తరువాయి..

45 ఏళ్ల వయసు కలిగిన 1.88లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పారు. ఈ ప్రమాదాల కారణంగా దేశ జీడీపీ ఏటా 3శాతం నష్టపోతోందన్నారు. 2030 నాటికి ఈ ప్రమాదాల సంఖ్యను సగానికి తగ్గించే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ క్రమంలో దేశంలో 25 వేల కిలోమీటర్ల మేర రెండు లైన్ల జాతీయ రహదారులను నాలుగు లైన్లుగా మారుస్తామని మంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. రూ.10 లక్షల కోట్ల వ్యయంతో ఈ పనులు చేపడతామని, తద్వారా రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గుముఖం పడతాయన్నారు. లోక్‌సభలో మాట్లాడుతూ.. రూ.6లక్షల కోట్లతో 16వేల కి.మీ జాతీయ రహదారులను ఆరు లైన్లుగా మార్చుతామన్నారు. రూ.10లక్షల కోట్లతో 25వేల కి.మీ మేర రెండు లైన్ల జాతీయ రహదారులను నాలుగు లైన్లుగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. వీటికి సంబంధించి డీపీఆర్‌లు సిద్ధమవుతున్నాయి. రెండేళ్లలో పనులు పూర్తవుతాయని భావిస్తున్నాం అని నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇస్తున్నామని, అవి పూర్తైన తర్వాత రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గే అవకాశం ఉందన్నారు.

# వచ్చే ఏడాది డిసెంబర్‌లోగా దేవాదుల పూర్తి

మొదటిపేజీ తరువాయి..

ఉత్తమ్, పొంగులేటి స్విచ్ ఆన్ చేసి గురువారం ప్రారంభించారు. అనంతరం ధర్మసాగర్ రిజర్వాయర్ వద్ద గోదావరి జలాలకు మంత్రులు ఇద్దరు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. వరంగల్ ప్రజలకు మాటిస్తున్నాం.. 2026 డిసెంబర్ లోగా దేవాదుల ప్రాజెక్ట్ మొత్తం పూర్తి చేస్తామని పేర్కొన్నారు. రెండున్నర దశాబ్దాలుగా దేవాదుల ప్రాజెక్టు నిర్మాణంలో ఉంది. ఇందులో మూడవ ఫేస్ దేవన్నపేట పంప్ హౌజ్‌ను ఇవాళ ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. 600 క్యూసెక్కుల నీటిని ఈ మోటార్ ద్వారా ఎత్తిపోస్తున్నామని తెలిపారు. 15 రోజుల్లో మరొక మోటార్‌ను అందుబాటు-లోకి తీసుకొస్తామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పెండింగ్ ప్రాజెక్టులను తక్కువ ఖర్చుతో పూర్తిచేసి సాగు, తాగు నీరందిస్తామని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాలేకపోయినా ఇందిరమ్మ ప్రభుత్వం అందరి సంక్షేమ కోసం పని చేస్తోందని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో స్టార్ట్ అయిన దేవాదుల పనులు ఇప్పుడు అదే ప్రభుత్వంలో పూర్తి అవుతున్నాయన్నారు. దేవాదుల ప్రాజెక్ట్‌లోని దేవన్నపేట మోటారును ప్రారంభించామని.. దీని ద్వారా 600 నుంచి 650 క్యూసెక్కుల నీళ్లు ధర్మసాగర్‌కు చేరుతాయని తెలిపారు. తెలంగాణను సస్యశ్యామలంగా మార్చేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఒక మోటార్ ఆన్ చేసి 600 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. అక్కడి నుంచి గోదావరి జలాలు ధర్మసాగర్ రిజర్వాయర్‌లోకి చేరుకున్నాయి. అనంతరం అక్కడ ఇద్దరు మంత్రులు పూజలు నిర్వహించారు. 15 రోజుల్లో మరో మోటార్ ఆన్ చేస్తామన్నారు. గత ప్రభుత్వం దేవాదుల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిందని, ఈ ఏడాది చివరికల్లా దేవాదుల ప్రాజెక్టు అన్ని దశల పనులు పూర్తి చేస్తామని తెలిపారు.

# వందశాతం రుణామఫీ నిరూపిస్తారా?

మొదటిపేజీ తరువాయి..

కానీ నేను మిమ్మల్ని గౌరవించి.. మా సీఎం చెప్పిన మాట కరెక్ట్ అని 33 శాతం కాదు 36 శాతం ఇవ్వొచ్చని చెప్పాను. ఎందుకంటే నాకు ఆ సంస్కారం ఉంది. ఎందుకంటే నీవు మా ముఖ్యమంత్రివి కాబట్టి.. హద్దులు, సరిహద్దులు దాటిన తర్వాత నిన్ను కాపాడాలి.. నిన్ను గౌరవించాలి.. అది నా బాధ్యత అని కేటీఆర్ తెలిపారు. అలాగే కేంద్రం చేస్తున్న అక్రమాలపై నిలదీయాల్సిందేనని అన్నారు. గత పదేళ్లుగా బిఆర్ఎస్ హయాంలోనూ కేంద్రంతో సఖ్యతగా ఉన్నా దక్కిందేమి లేదన్నారు. ఓ స్త్రీ రేపు రా' మాదిరి కాంగ్రెస్ పరిపాలన ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. తెల్లారి లేస్తే ప్రజాపాలన అంటారు. కానీ నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉందో.. మీ ప్రజా పాలనలో ప్రజాస్వామిక స్ఫూర్తి కూడా అంతే ఉంది. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామంటున్నరు. కానీ అత్తాకోడల్లకు పంచాయతీ పెట్టారు. తులం బంగారం, ఆసరా పెన్షన్ల కోసం అత్తాకోడళ్ల మధ్య గొడవలు జరుగుతున్నాయి. అప్పట్లో ఊర్లల్లో గోడల మీద రాసేది ఓ స్త్రీ రేపు రా అని.. ఇవాళ వీళ్ల పరిపాలన కూడా అట్లనే ఉంది. ఏది అడిగినా ఓ స్త్రీ రేపు రా.. మహిళలను కోటీశ్వరులను చేస్తారంటా.. ఎట్ల చేస్తారో తెలియదు కానీ.. 40 శాతం బడ్జెట్‌ను చూసిన తర్వాత ప్రజలకు అర్థమైంది వీళ్ల పాలన అని కేటీ-ఆర్ పేర్కొన్నారు. రూ. 2500 కోసం ఆడబిడ్డలు ఎదురు చూస్తున్నారు. బంగారం అన్నారు.. లంకె బిందెలు దొరికినక ఇస్తారా..? కేసీఆర్ కిట్ బంద్ అయిపోయింది. న్యూట్రిషన్ కిట్ ఆగిపోయింది. బతుకమ్మ చీరలు, రంజాన్ తోఫా బంద్, ఆశాలు, అంగన్‌వాడీ కార్మికులను మోసం చేశారు. ఇంకా చాలా ఉన్నాయి.. -క్రై-మ్ రేట్ పెరిగిపోతోందని డీజీపీనే స్వయంగా చెప్పారు. ప్రోటోకాల్ వయిలేషన్స్ కూడా జరుగుతున్నాయని కేటీ-ఆర్ పేర్కొన్నారు. హరీశ్‌రావు మీద పెట్రోల్ పోసి చంపేస్తా అని కాంగ్రెస్ నాయకుడు అంటడు.. కానీ చర్యలు, కేసులు ఉండవు. కానీ మా మీద కేసులు, చర్యలు ఉంటాయి. ఉద్యోగులకు డీఏలు, పీఆర్సీ, ఐఆర్ పెండింగ్‌లో ఉన్నాయి. ఐఆర్ అంటే ఇప్పట్లో రాదు.. డీఏ అంటే దయచేసి అడగొద్దు.. పీఆర్సీ అంటే పనికి రాని చర్చలు అని ఉద్యోగులు అనుకుంటున్నారు. అలా పరిస్థితి అయిపోయింది. ఓల్డ్ పెన్షన్ స్కీం ఎప్పుడు తెస్తారో చెప్పాలి. వ్యవసాయ విస్తరణ అధికారులను, పోలీసులను సస్పెండ్ చేశారు.. ప్రజాపాలన ఇలా ఉందంటూ కేటీ-ఆర్ తీవ్రంగా విమర్శించారు. ఇక్కడ సభలో అంత ఫ్రస్టేషన్ ఉంటే కుదరదు. రంకెలు వేస్తామంటే కుదరదు. ప్రతిపక్షాల మీద మాటలతోని డైలాగులతో దాడి చేస్తా అంటే కుదరదు. పరిపాలన అంటే పంచ్ డైలాగులు కాదు. పరిపాలన అంటే మీరు చెప్పిన కష్టాలన్నీ ఉంటాయి. 2014లో కూడా కష్టాలతోనే ప్రారంభించాం. అన్ని సెట్ చేసుకుంటూ ఇక్కడి దాకా వచ్చాం.. కక్ష సాధింపు లేదని రేవంత్ రెడ్డి అంటున్నారు. మరి ఎందుకు బీఆర్ఎస్ పథకాలు, ప్రాజెక్టులు రద్దు చేశారు. అప్పటికే ఎయిర్‌పోర్టు మెట్రో టెండర్ అయిపోయింది. కానీ కోపంతో రద్దు చేశారు. ఫార్మా సిటీలు వద్దన్నారు.. ఫార్మా విలేజ్‌లు ముద్దన్నారు. ఏమైంది..? కొడంగల్‌లో ఏం జరిగింది.

## అక్రమ వలసదారులకు ఇదేమీ..

# ధర్మసత్రం కాదు

మొదటిపేజీ తరువాయి..

పాత చట్టాలను రద్దు చేశామన్నారు. వలస అనేది ఒక ప్రత్యేక సమస్య కాదు. దేశంలోని అనేక సమస్యలు దీనితో ముడిపడి ఉన్నాయి. జాతీయ భద్రత దృష్ట్యా, దేశ సరిహద్దులోకి ఎవరు ప్రవేశిస్తారో తెలుసుకోవడం చాలా ముఖ్యం. దేశ భద్రతకు హాని కలిగించే వారిపై తీవ్రంగా వ్యవహరిస్తామని అన్నారు. ఈ బిల్లు దేశ భద్రతను బలోపేతం చేస్తుందని, 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే అత్యంత అభివృద్ధి చెందిన దేశంగా అవతరించేందుకు సహాయపడుతుందని కేంద్ర హోం మంత్రి అన్నారు. ఈ బిల్లు చట్టరూపం దాల్చిన తర్వాత, వలసలు, విదేశీ పౌరులకు సంబంధించిన నాలుగు పాత చట్టాలు కూడా రద్దు చేయబడతాయి. దీంతో అక్రమ చోరబాటు- దారులకు అడ్డుకట్టపడుతుంది. ఇమ్మిగ్రేషన్ అండ్ విదేశీ బిల్లు 2025 చట్టంగా మారిన తర్వాత ప్రభుత్వం 4 చట్టాలను రద్దు చేస్తుంది. వీటిలో విదేశీయుల చట్టం 1946, పాస్‌పోర్ట్ చట్టం 1920, విదేశీయుల నమోదు చట్టం 1939, వలస చట్టం 2000 ఉన్నాయి. ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లు 2025 ప్రకారం.. ఎవరైనా నకిలీ పాస్‌పోర్ట్ లేదా వీసా ఉపయోగించి భారత్ లోకి ప్రవేశిస్తే లేదా దేశంలో ఉంటున్నట్లు- తేలితే ఏడు సంవత్సరాల వరకు జైలు శిక్ష, రూ. 10 లక్షల వరకు జరిమానా విధించనున్నారు. ఈ బిల్లు భారత్ సందర్శించే ప్రతి విదేశీయుడి గురించిన మొత్తం సమాచారాన్ని స్వీకరిస్తుందని షా తెలిపారు. అక్రమంగా మయన్మార్ నుంచి దేశంలోకి వచ్చే రోహింగ్యాలు, బంగ్లా దేశీయుల సంఖ్య పెరిగిపోయిందని.. వ్యక్తిగత ప్రయోజనాలతో లోనికి రానిస్తే అది భారత్‌కు సురక్షితం కాదని హితవు పలికారు. ఇమ్మిగ్రేషన్ బిల్లు దేశ భద్రతను పటిష్టం చేయడంతో పాటు- 2047 నాటికి భారత్‌ను ప్రపంచంలోనే అత్యంత అభివృద్ధి చెందిన దేశంగా రూపుదిద్దుకునేందుకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పశ్చిమ బెంగాల్‌లోని అధికార పార్టీ టీ-ఎంసీపై అమిత్ షా తీవ్ర ఆరోపణలు చేశారు. సీఎం మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ ప్రభుత్వం అక్రమ చొరబాట్లపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. చొరబాట్లను నివారించేందుకు కంచె ఏర్పాటు కోసం ఆ ప్రభుత్వం భూమిని కేటాయించలేకపోయింది. వారు చొరబాటుదారులపై దయ చూపుతున్నారు. అందుకే 450 కిలోమీటర్ల సరిహద్దులో కంచె వేసే పనులు పూర్తి కాలేదు. అక్రమ వలసదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఆధార్ కార్డులు అందించి వివిధ ప్రాంతాల్లో వారికి సౌకర్యాలు కల్పిస్తోంది. దక్షిణ 24 పరగణాలలో అధిక సంఖ్యలో ఆధార్ కార్డులను గుర్తించాం. కానీ ప్రజలు చింతించాల్సిన అవసరం లేదు. వచ్చే ఏడాది బెంగాల్‌లో భాజపా ప్రభుత్వం ఏర్పాటుకాబోతుందని, అప్పుడు వారి భరతం పడతామని అన్నారు. ప్రస్తుతం దేశంలో గుత్తాధిపత్యాన్ని చెలాయిస్తున్న ఓలా, ఉబెర్, ర్యాపిడో వంటి కంపెనీలకు చెక్ పెట్టేందుకు కేంద్రం సన్నద్ధం అవుతోంది. పబ్లిక్‌ట్రాన్స్ పోర్ట్ కేటగిరీలో సేవలను అందిస్తున్న ఈ కంపెనీలు ప్రయాణికుల జేబుకు చిల్లు పెడుతున్ఆయి. ఆన్‌లైన్ క్యాబ్ బుకింగ్ సేవల వ్యాపారంలో ఇవి గుత్తాధిపత్యాన్ని చెలాయిస్తున్న సంగతి తెలిసిందే.

## వక్ఫ్ సవరణ బిల్లు ముస్లింల హక్కులకు భంగం

# తమిళనాడు అసెంబ్లీలో స్టాలిన్ తీర్మానం

చెన్నై,మార్చి27(ప్రజాజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వక్ఫ్ సవరణ బిల్లు 2024కు వ్యతిరేకంగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్ గురువారం రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా వక్ఫ్ సవరణ బిల్లు ముస్లిం హక్కుల్ని నాశనం చేస్తోంది స్టాలిన్ అన్నారు. ఈ బిల్లుపై గురువారం అసెంబ్లీలో మాట్లాడుతూ.. 'కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర హక్కులు, సంస్కృతి సంప్రదాయాలకు వ్యతిరేకంగా పథకాలను ప్రవేశపెడుతోంది. భారతదేశంలో వివిధ సంస్కృతులు, సంప్రదాయాలు, భాషలు ఉన్నాయి. కానీ వారు రాష్ట్రాలపై ప్రతీకారం తీర్చుకునే ఉద్దేశంతోనే వీటన్నింటినీ చేస్తున్నారు. ఇటీ-వల కేంద్రం తెచ్చిన వక్ఫ్ సవరణ బిల్లు ముస్లింలకు వ్యతిరేకంగా ఉంది. ఈ బిల్లు ముస్లిం హక్కుల్ని నాశనం చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం ముస్లింల సంక్షేమం గురించి గానీ, హక్కుల గురించి గానీ ఎప్పుడూ ఆలోచించలేదు. కాబట్టి కేంద్రం తెచ్చిన ఈ బిల్లుకి వ్యతిరేకంగా మేము తీర్మానం చేయాల్సిన స్థితిలో ఉన్నామని ఆయన అన్నారు. వక్ఫ్‌బోర్డులో ఇద్దరు ముస్లిమేతరులు భాగం కావడం.. వక్ఫ్ ఆస్తుల్ని ఆక్రమించుకోవడానికి ఒక మార్గం. దీనికే ముస్లింలు భయపడుతున్నారు. ఇది మత స్వేచ్ఛకు విరుద్ధం. ముస్లిం మనోభావాలను దెబ్బతీస్తోంది. వీటిపై కేంద్ర ప్రభుత్వం పట్టించుకోదు. ఈ బిల్లు జెపిసిలోని డిఎంకె సభ్యులు ఎ.రాజా, ఎం.ఎం అబ్దుల్లా దీనికి వ్యతిరేకంగా మాట్లాడారు. డిఎంకెతో సహా అనేక పార్టీలు దీనిని వ్యతిరేకించాయి. వక్ఫ్ బిల్లును పార్లమెంటు-లో ఎప్పుడైనా ప్రవేశపెట్టవచ్చు. ప్రతిపక్షంగా ఈ బిల్లును మేము వ్యతిరేకిస్తున్నాము. ఈ సవరణ భవిష్యత్తులో వక్ఫ్‌బోర్డును అణిచివేస్తుంది. అందుకే వక్ఫ్ సవరణ బిల్లుకి వ్యతిరేకంగా నేను తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నట్లు స్టాలిన్ తెలిపారు.

# అవయవదానంపై అసెంబ్లీలో బిల్లు

## అవయవదానానికి తాను సిద్ధమన్న కెటిఆర్

హైదరాబాద్,మార్చి27(ప్రజాజ్యోతి): అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా చివరి రోజు అవయవ దానం బిల్లును వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అసెంబ్లీలో ప్రవేశ పెట్టారు. ఈ క్రమంలో బిల్లుపై చర్చ సందర్భంగా బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడారు. కేటీఆర్ అవయవ దానానికి ముందుకొచ్చారు. అవయవదానానికి తాను సిద్ధంగా ఉన్నట్లు- అసెంబ్లీ సాక్షిగా ఆయన ప్రకటించారు. మనం ప్రజా ప్రతినిధులం.. అందరికీ ఆదర్శంగా నిలవాలి. నియోజకవర్గాల్లోనూ అవయవ దానంపై చైతన్యం తేవాలని కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో అవయవ దానానికి అందరినీ ప్రోత్సహించే బాధ్యత ప్రజాపతినిధులుగా అందరిపై ఉందని చెప్పారు. ఈ విషయంలో పార్టీ అందరి తరఫున తాను మాట్లాడటం లేదని.. వ్యక్తిగతంగా తాను అవయవ దానానికి సిద్ధంగా ఉన్నానని కేటీఆర్ ప్రకటించారు. స్పీకర్ ఆధ్వర్యంలో అసెంబ్లీ ఆవరణలో అవయవ దానంపై పేపర్ సైనింగ్ క్యాంపెయిన్ నిర్వహించాలని కోరారు. అన్ని నియోజకవర్గాల్లోనూ అవయవ దానంపై క్యాంపులు ఏర్పాటు- చేయాలన్నారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేలకు ఒక రోజు ప్రోగ్రామ్ పెట్టాలని.. అవయవదానం పత్రంపై ఎమ్మెల్యేగా తాను మొదటి సంతకం పెడతానని కేటీఆర్ స్పష్టం చేశారు. ఇదే బిల్లు-పై మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ.. 'ట్రాన్స్ ప్లాంటేషన్ ను ఆరోగ్య శ్రీ లో చేయండి. అవయవ దానం చేసిన వారికి ప్రభుత్వ లాంఛనాల తో చేస్తే బాగుంటుంది. ఆ గౌరవం కోసం అయినా అవయవ దానం కి ముందుకు వస్తారని సూచించారు.



## రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వైద్య సేవలు అందించాలి

– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి




**వనపర్తి టౌన్, మార్చి 27 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదర్శించారు. గురువారం కలెక్టర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించారు. ఆస్పత్రిలో రోగులకు కావాల్సిన వసతులపై కలెక్టర్ ఆరా తీశారు. ఆస్పత్రికి వచ్చే బాలింతలు, తల్లులు పిల్లలకి ఫీడింగ్ ఇవ్వడానికి ఒక ప్రత్యేక గది ఏర్పాటు చేయాలని సూచించారు. ఆస్పత్రిలో ప్రారంభించిన కంటి శస్త్ర చికిత్స విభాగంలో సేవలను మెరుగుపరచాలని కలెక్టర్ సూచించారు. ఎన్ సి డి క్లినిక్ ను, అదేవిధంగా, మైత్రి ట్రాన్స్( ట్రాన్స్ జెండర్) క్లినిక్ ను కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం ఆస్పత్రిలో రోగులకు ప్రశాంతమైన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించేలా ఖాళీ ప్రదేశాల్లో కొన్ని మొక్కలు నాటించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. సిటీ స్కాన్ ఏర్పాటు కోసం సిద్ధం చేస్తున్న గదిని పరిశీలించి టీజీ ఎస్ ఎమ్ ఐ డి సి ఇంజనీరింగ్ విభాగం డిఈకి పలు సూచనలు చేశారు. అనంతరం, డయాలసిస్ విభాగాన్ని సందర్శించిన కలెక్టర్ రోగులకు ఏ విధంగా చికిత్స అందిస్తున్నారు, వారికి కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు.

**జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనుల తనిఖీ**

జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ నిర్మాణ పనులను కలెక్టర్ గురువారం తనిఖీ చేశారు. అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ లో నిర్మాణంలో ఉన్న రెండు లెక్చర్ హాల్స్ ని నెల రోజుల్లోపు పూర్తి చేసి అప్పగించాలని ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అదేవిధంగా హాస్టల్ భవనాలను సందర్శించిన కలెక్టర్ నెలన్నర లోపు పూర్తి చేసి విద్యార్థులకు వసతి కల్పించేందుకు అప్పగించాలని ఆదేశించారు. ఇక అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ మొత్తం ఆగస్టు లోపు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ రంగారావు, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కిరణ్మయి, ఎన్ సి డి డాక్టర్ రామచంద్ర, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## మహిళా శిశు సంక్షేమ శాఖ వారి జిల్లా బాలల పరిరక్షణ విభాగం

– బాలల పరిరక్షణ మరియు సంక్షేమం పైన మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటీ

– బాలికలకు చిన్నతనంలో పెళ్లిళ్లు చేయకూడదు తల్లిదండ్రులైన వారు



**గద్వాల (ప్రజాజ్యోతి) మార్చ్ 27:** ధరూర్ మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీస్ లో మహిళా శిశు సంక్షేమ వారి జిల్లా బాలల పరిరక్షణ భాగంగా ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమాల్లో మండల స్పెషల్ ఆఫీసర్ షకీలా బేగం మాట్లాడుతూ.. బాలలందరు శ్వేతాయుత వాతావరణంలో పెరగాలి వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖల మండలఅధికారులు,గ్రామస్థాయి అధికారుల సహకారంతో చర్యలుతీసుకోవాలన్నారు, అలానే ముఖ్యంగా బాల్య వివాహాలు జరగకుండా తల్లిదండ్రులకు మహిళా సమాఖ్య వారు అవగాహన కల్పించాలని సూచించారు,అలాగే పాఠశాల సిబ్బంది కూడా పేరెంట్స్ మీటింగ్స్ లో కూడా బాల కార్మిక వ్యవస్థ వలన పిల్లల భవిష్యత్తు నాశనం అవుతుందని తెలియజేయాలి అలాగే క్రమం తప్పకుండా పాఠశాలకు పిల్లలు హాజరు అయ్యేలా తల్లితండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు,అలాగే సంబంధిత అధికారులు అందరూ కూడా గ్రామాలలో బాల్య వివాహాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు,బడిబయట పిల్లలను గుర్తించి పాఠశాలలో చేరిన తర్వాత పిల్లలను మళ్లీ పాఠశాల మనివెయ్యకుండ చూసుకోవాలని ఎండలు ఎక్కువ గా ఉన్నందున పిల్లలు ఎండ వడ కొట్టకుండా ఉండేందుకు తగిన జాగ్రత్తలు పాటించాలని అన్నారు మరియు ఎవరైనా పిల్లలచేత పనులను చేయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎంపీడీఓ మంజుల మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తు పిల్లల పైన ఆధారపడి ఉందని, అందుకు బాలల అభివృద్ధి దేశాభివృద్ధి అని పిల్లలు ఆరోగ్య వంతంగా విద్యాతో పాటుగా ఆటలలో రాణించాలని అన్నారు, బాలలపై ఏవిధమైన వేధింపులు,అకృత్యాలు, హింస జరగకుండా ఉండటంతో పాటు పిల్లలంతా ఆనందంగా ఉండేలా మార్చడం ఈ కమిటీ బాధ్యత అని తెలిపారు మరియు బాల్య వివాహాలు,బాల కార్మికులు మరియు బాలల పై జరిగే శారీరక, మనషిక మరియు లైంగిక వేదింపులు నుండి రక్షణకై చైత్యనం అవ్వాలని మరియు ఇట్టి సమాచారాన్ని 1098 కాల్ చేసి సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపిఓ నరసింహ,ఎంపీవో సయ్యాద్ ఖాన్, ఐసీపీఎస్ కౌన్సిలర్ సురేష్,ఎంఈఓ రవీంద్ర బాబు,మెడికల్ ఆఫీసర్ ఆయేషా బేగం,ఏపీఎం శోభారాణి,ఐసీడీఎస్ సూపర్వైజర్ సునీతమ్మ, పోలీస్ కానిస్టేబుల్ గోవిందు,విక్రమ్ సింహ రెడ్డి,మహిళా సంఘం అధ్యక్షురాలు సంగీత, చైల్డ్ లైన్ సిబ్బంది సరగిని,స్వచ్ఛంద సంస్థ విజ్ఞులత తదితరులు పాల్గొన్నారు.

## 25 శాతం రిబెట్‌తో ప్లాట్ల క్రమబద్ధీకరణకు చివరి మూడు రోజులే అవకాశం



**గద్వాల మార్చి 27 (ప్రజాజ్యోతి ప్రతినిధి):** ఎల్ఆర్ఎస్ స్కీం క్రింద ప్లాట్ల క్రమబద్ధీకరణ కొరకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల కొరకు ప్రభుత్వం కల్పించిన 25 శాతం రిబేట్ ఈనెల 31 వరకు అవకాశం కల్పించిందని, ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్ ఆర్ ఎస్ ప్లాట్ల క్రమబద్ధీకరణకు మరో మూడు రోజుల గడువు మాత్రమె ఉన్నందున జిల్లాలోని అన్ని మున్సిపల్ గ్రామ పంచాయతీలలో ఫీజును చెల్లించి తమ ప్లాట్లను క్రమబద్ధీకరించు కోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గడువు ముగిసిన తర్వాత 25 శాతం రిబేటు వర్తించదని తెలిపారు.దఈ అవకాశం కొద్ది రోజులే ఉన్నందున దీనిని సద్వినియోగం చేసుకోనాలన్నారు. చెల్లింపులు చేసిన వారికి రెండు లేదా మూడు రోజులలో అనుమతులు మంజూరు చేయబడతాయని తెలియజేశారు.

## పోలీస్ సిబ్బందికి ఆధునాతన ట్రాఫిక్ పరికరాలు అందజేసిన జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు

**గద్వాల మార్చి 27(ప్రజా జ్యోతి ప్రతినిధి):** జోగులాంబ గద్వాల జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించడంలో బాగంగా అమలు పరిచే ట్రాఫిక్ నియమాలను మరింత పకడ్బందీ గా అమలు పరుచటకు అధునాతన పరికరాలు పోలీస్ సిబ్బందికి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందనీ జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు తెలిపారు. అందుకు సంబంధించిన ఫ్లెక్సబుల్ ఐరన్ బారికేడ్స్-10,రిఫ్లెక్ట్ జాకెట్స్ -10,బ్రీత్ అనలైసర్స్ -09,బొల్లార్డ్స్-50,బాటమ్స్ -20,రేడియం టేప్ రోలర్స్ -25 పరికరాలను జిల్లా ఎస్పీ గురువారం తన ఛాంబర్ లో ట్రాఫిక్ ఎస్సై బాల చందర్ కు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,జిల్లా లో ట్రాఫిక్ నియమాలను మరింత పకడ్బందీగా అమలు పరచడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు అధునాతన ట్రాఫిక్ పరికరాలను ట్రాఫిక్ మరియు పోలీస్ సిబ్బందికి అందుబాటులోకి తేవడం జరిగిందనీ అన్నారు.గతం లో ఉన్నా బ్రీత్ అనలైసర్ స్థానంలో మార్పులు జరిగి నాబ్ లేకుండానే కేవలం బ్లో చెయ్యడం ద్వారా నే అది సెన్సార్ తో పని చెయ్యడం ద్వారా మద్యం సేవించిండా లేదా అనేది ఈ నూతన పరికరం ద్వారా కన్ఫర్మ్ చేసుకోవచ్చని అన్నారు.కాలానుగుణంగా పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని నియంత్రించడానికి,ప్రజలు రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా సురక్షితంగా గమ్యస్థానాలకు చేరడానికి మరియు ట్రాఫిక్/పోలీస్ సిబ్బంది ఎఫెక్టివ్ గా విధులు నిర్వహించడానికి ఈ ట్రాఫిక్ పరికరాలు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా ఎస్పి అన్నారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ ఏ ఒ సతీష్ కుమార్,ట్రాపిక్ సిబ్బంది పాల్గొన్నారు.





## పాస్టర్ ప్రవీణ్ ది ముమ్మాటికీ హత్య

– ప్రవీణ్ అంటే మతోన్మాదులకు భయం

– ప్రవీణ్‌ని హత్య చేసిన మతోన్మాదులను శిక్షించేంతవరకు క్రైస్తవులమంతా పోరాడుతాం



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మార్చ్ 27:** అలంపూర్ నియోజకవర్గంలో అలంపూర్ చౌరస్తాలో దైవజనుడు ప్రవీణ్ పగడాల అనుమానస్పద మృతి కావాడం జరిగింది. వారి ఆత్మకు శాంతి కలగాలని క్రొవ్వొత్తులు వెలిగించి సంతాపం తెలపడం జరిగింది. అనంతరం పాస్టర్లు మాట్లాడుతూ..పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పట్ల ఆంధ్ర రాష్ట్రం తెలంగాణ రాష్ట్రాలలో క్రైస్తవులకు తీరని లోటు పాస్టర్ ప్రవీణ్ దేవుని పట్ల ఆయన చేస్తున్న సేవ పట్ల ఎవరిని కూడా ఏమి హింసించకుండగా ఎవరిని కూడా అవహేళన చేయకుండా తన సేవ చేసుకుంటూ పోతున్న ప్రవీణ్ ని తన చేస్తున్నటువంటి సేవను చూసి ఓర్వలేక రెండు రోజుల క్రితం ఆయనను హత్య చేసి యాక్సిడెంట్ గా చూపిస్తున్న మతోన్మాదులను శిక్షించేంతవరకు తెలుగు రెండు రాష్ట్రాల క్రైస్తవం ఏకమై పోరాడుతామని అల్లంపూర్ అసోసియేషన్ పాస్టర్లు తెలపడం జరిగింది.

## నూతన పంచాంగము ఆవిష్కరణ చేసిన బీజేపీ మాజీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి

– అన్ని వర్గాల వారు మంచిగా ఉండాలని కోరుకుంటున్నా

– ఈ సంవత్సరం వర్షాలు బ్రహ్మాండంగా పడతాయని కర్షకులు తెలిపా



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మార్చ్ 27:** అలంపూర్ నియోజకవర్గం ఐజ మండల కేంద్రంలో ధూప దీప నైవేద్య అర్చక సంఘము జోగులాంబ గద్వాల జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు చక్రవర్తి స్వామి ఏర్పాటు చేసిన నూతన పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గద్వాల జిల్లా బిజెపి పార్టీ మద్యక్షు ఎస్,రామచంద్రారెడ్డి పాల్గొని ఆవిష్కరణ చేసి అనంతరం వారు మాట్లాడుతూ,ఈవిశ్వావసు నామ సంవత్సరం చాలా బాగుంది అని ముఖ్యముగా దైవనామం చేసిన వారికి చాలా బాగుటుంది అని ఈ సంవత్సరం మన భారతదేశం అభివృద్ధిలో శరవేగంగా దూసుకెలుతుంది అని వర్షాలు బాగా కురుస్తాయి అని కర్షకులు,కార్మికులు, మహిళా,యువత, వేతన జీవులు,రాజకీయ నాయకులకు,అన్ని వర్గాలకు బాగా ఉండాలని ముక్కోటి దేవతలను కోరుకుంటాన అన్నారు ఈ కార్యక్రమం లో అర్చక సంఘము వనపర్తి జిల్లా అధ్యక్షుడు లక్ష్మి కాంత్ స్వామి,అశోక్ స్వామి, గిడ్డయ్య స్వామి,లక్ష్మణ్ గౌడ్,తెలుగు నర్సింహా, శివ ప్రసాద్ మరియు అర్చకులు పాలుగోన్నారు.

## అలంపూర్ సమస్యలను అసెంబ్లీలో తెలిపిన ఎమ్మెల్యే విజయుడు

– అలంపూర్ రైతులకు రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయాలి

– రైతులకు మిర్చి మద్దతు ధర 20,000రూ కేటాయించాలి

– అలంపూర్ చౌరస్తాలోని మినీ బస్ డిపో ఏర్పాటు చేసి ప్రతి గ్రామానికి బస్సులు నడుపాలి

– గ్రామీణ రోడ్లకు నిధులు కేటాయించాలి



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మార్చ్ 27:** అలంపూర్ ఎమ్మెల్యే విజయూడు,అసెంబ్లీ సమావేశాలలో ఎమ్మెల్యే విజయుడు అలంపూర్ నియోజకవర్గంలో ఉన్న సమస్యలను శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కు తెలిపారు. ఎమ్మెల్యే విజయుడు అసెంబ్లీలో మాట్లాడుతూ, అలంపూర్ నియోజక వర్గంలోని రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ పూర్తిస్థాయిలో జరగలేదని,ఆ రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని తెలిపారు. అలాగే అల్లంపూర్ నియోజకవర్గంలో నల్లరేగడి భూములు అధికంగా ఉండడం చేత మిరప పంటను రైతులు అధిక మొత్తంలో పండించి గిట్టుబాటు ధర లేక దిగులు చెందుతున్నారు. ప్రభుత్వం తరఫున మిర్చి పంటకు 20 వేల రూపాయల మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని ఎమ్మెల్యే విజయుడు కోరాడు. అలంపూర్ చౌరస్తాలో ఆర్టీసీ బస్సు డిపో ఏర్పాటు చేసి ప్రతి గ్రామానికి పూర్తిస్థాయిలో ఆర్టీసీ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా బస్సులను నడుపాలి ఎమ్మెల్యే విజయుడు శాసనసభ లో గడ్డం ప్రసాద్ దృష్టికి తీసుకొని వెళ్లారు.తెలంగాణ రాష్ట్ర చివరి సరిహద్దు నియోజకవర్గం అల్లంపూర్ కావడంతో బీటీ రోడ్లు లేక ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.రోడ్డు ప్రమాదాల బారిన పడి ప్రాణలను కోల్పోవాల్సిన దుస్థితి నెలకొన్నది. కావున మా నియోజకవర్గం మీద ప్రత్యేక దృష్టి కేటాయించి ప్రత్యేక నిధులు కేటాయించి రోడ్లను బాగు చేయాలని ఎమ్మెల్యే విజయుడు అసెంబ్లీలో తన ప్రసంగంలో వినిపించారు. అలంపూర్ నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రతి సమస్యను అసెంబ్లీలో ఎమ్మెల్యే విజయూడు స్పీకర్ కు తెలియజేసినందుకు ఎమ్మెల్యేను అభినందించిన అలంపూర్ నియోజకవర్గ ప్రజలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు.

## ఎర్రవల్లి చౌరస్తాలో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించాలి

– 2012 వ సంవత్సరంలో వేయవలసిన ఫ్లైఓవర్ ఇంతవరకు వేయడం లేదు

– ప్రజలు ఆయా గ్రామాలకు వెళ్లాలంటే హైవే దాటేటప్పుడు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని వెళ్లాల్సి వస్తుంది




**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మార్చ్ 27:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి ఎన్ హెచ్ 44 ఎర్రవల్లి చౌరస్తాలో ట్రాఫిక్ పెరిగిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడాల్సి వస్తుంది.గతంలో 2012వ సంవత్సరం ఏప్రిల్ నెలలో ఫ్లైఓవర్ వేయాలని గత ప్రభుత్వం అనగా కాంగ్రెస్లో ఎక్సమినేషన్ వేయడం జరిగింది,అయితే ఇంతవరకు ఆ పనులు ఏమాత్రం ప్రారంభించలేదు ఎర్రవల్లి చౌరస్తా ప్రాంతం అభివృద్ధి లేకపోవడం ఇక్కడ బెటాలియన్ ఏర్పాటు కావడం మండలం కావడం జరిగింది. మండలం ఏర్పాటైన తర్వాత రవాణా సౌకర్యం ఎక్కువ కావడంతో ప్రజలు ఆయా గ్రామాలకు వెళ్లాలంటే హైవే దాటాలంటే భయం ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని దాటవలసి వస్తుంది కాబట్టి అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం గత గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పనులు అయితాయి అనుకున్నారు కానీ ఇంతవరకు కాలేదు అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం అదే ప్రభుత్వం ఇప్పుడు ఉన్నది కాబట్టి ఈ ప్రభుత్వంలోనైనా ఈ పనులను ప్రారంభించి ప్రజలకు తమ తమ గ్రామాలకు సురక్షితంగా వెళ్లే రహదారులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు జాతీయ రహదారిపై వేల వాహనాలు కర్నూలు హైదరాబాద్ వైపు ఇక్కడి గ్రామాల షేక్ పల్లి పల్లెపాడు తదితర గ్రామాల ప్రజలు రోడ్డు దాటడానికి నానా ప్రయాస పడాల్సి వస్తున్నది.జాతీయ రహదారి మధ్యలో జిబ్రా గుర్తులు వేసి ట్రాఫిక్ నియంత్రణ చేసినా వాహనాల రాకపోకల ఇబ్బంది తప్పడం లేదు. గతంలో మాజీ ఎంపీ డాక్టర్ మంద జగన్నాథం ఫ్లైఓవర్ నిర్మించాలని డిమాండ్ చేసిన విషయం తెలిసిందే.ఇప్పటికైనా ఫ్లైఓవర్ నిర్మించి ఇక్కడి గ్రామాల ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## చలివేంద్రంను ప్రారంభించిన మాజీ జడ్పీ చైర్మన్, మాజీ మున్సిపల్ చైర్మన్




**గద్వాల (ప్రజాజ్యోతి) మార్చ్ 27:** జోగులాంబ జిల్లా కేంద్రంలో రెండవ రైల్వే గేట్ సమీపంలో బీరెల్లి రోడ్డు దగ్గర ఎస్ ఆర్ జి గజముఖ యూత్ ఆధ్వర్యంలోఏర్పాటుచేసిన చలివేంద్రంను ప్రారంభించిన గద్వాల్ జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోటేష్, పెద్దపల్లి రాజశేఖర్ రెడ్డి, టి ఎన్ ఆర్ జగదీష్, జమ్మిచెడు ఆనంద్,గౌడ్, తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయురాలుని సన్మానించిన ఏకే రాజు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి 27:** అంతర్జాతీయ మహిళ దినోత్సవంను హిందీ ప్రచార సభ హైదరాబాద్ వారు నిర్వహించిన కార్యక్రమంలో మద్దూర్ మండలంలో బాలికల ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయరలుగా పని చేస్తున్న,ఈ,పారిజాతకి విశిష్ట మహిళా ప్రతిభ పురస్కర్,అవార్డుతో తెలంగాణ హిందీ ప్రచార సభ సెక్రటరీ,ఏకే, రాజు ప్రశాంసా పత్రాలను అందించి సన్మానిచ్చారు, ఈ కార్యక్రమంలో యమ్ ఈ ఓ కిష్టప్ప, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు నరసింహారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న సోమనాద్రి

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మార్చ్ 27:** అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం కొండేరు గ్రామంలో కటికే శ్రీనివాసరావు ఆహ్వాన మేరకు పదవి విరమణ సన్మాన కార్యక్రమానికి హాజరైన ఎర్రవల్లి మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సొమనాద్రి పోతురాజు కొండేరు గ్రామం నందు కటికె శ్రీనివాసరావు రిటైర్మెంట్ ఫంక్షన్ జరిగిన సందర్భంగా శ్రీనివాసరావు కి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో కె.బీచుపల్లి,యుగేందర్, బజరన్న,జాకీర్ పాషా,సిరాజ్ మిరాజ్,వెంకటస్వామి గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## కోస్గి రోడ్డు విస్తరణ పనులను పూర్తి చేయాలి

– జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మార్చి27:** నారాయణపేట జిల్లాలోని కోస్గి మున్సిపాలిటీ పరిధిలో రోడ్డు విస్తరణ లో మిగిలిన పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో కలెక్టర్ కోస్గి రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా స్థల సేకరణకు వచ్చిన అభ్యంతరాలను వీలైనంత త్వరగా పరిష్కరించుకోవాలన్నారు. నోటిఫికేషన్ జారీ చేసిన గడువు 60 రోజులకు మరో వారం రోజులే గడువు ఉందని అంతలోపు అభ్యంతరాలను క్లియర్ చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలోమ్, ఆర్డీవో రామచందర్ నాయక్, ఆర్ అండ్ బి డి ఈ రాములు,కొస్గి తహసిల్దార్ బక్క శ్రీనివాస్, కమిషనర్ నాగరాజు పాల్గొన్నారు.



## భవన నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి27:** నారాయణపేట జిల్లా మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులను గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. రూ.5 కోట్ల నిధులతో జిల్లా కేంద్ర సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల నూతన కలెక్టరేట్ సముదాయం వెనక వైపు స్థలంలో జిల్లా మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. గురువారం స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్ తో కలిసి కలెక్టర్ సమాఖ్య భవన నిర్మాణ పనులను పరిశీలించి, నిర్ణీత సమయంలోపు నిర్మాణ పనులను పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు.నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ మొగులప్ప, అడిషనల్ డిఆర్డిఏ అంజయ్య, పీ ఆర్ ఈఈ హీర్యా నాయక్, ఏ. ఈ ధర్మరాజు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

### ఎస్.ఆర్.ఆర్. ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి




**రాయపర్తి, మార్చి 27, ప్రజా జ్యోతి :** కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందించడం జరుగుతుందని ఎస్.ఆర్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని తిరుమలయ పెల్లి గ్రామంలో జెడ్పి.ఎస్.ఎస్, ఎం.పీ. పీ.ఎస్ పాఠశాలల విద్యార్థులకు టై బెల్టు షూస్ యూనిఫార్మ్ ఎస్.అర్.అర్.ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తున్న క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తున్న టై,బెల్ట్, షూస్, యూనిఫామ్స్ లేకపోవడంతో నిరుపేద విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ చూపడం లేదని తన దృష్టికి వస్తే వెంటనే విద్యార్థులందరికీ టై,బెల్ట్, షూస్ యూనిఫార్మ్ తన ట్రస్ట్ నుండి ఇవ్వడం జరుగుతుందని అన్నారు. కార్పొరేట్ పాఠశాలలో విద్యను అందిస్తూన్నట్లే ప్రభుత్వ పాఠశాలలో కూడా నాణ్యమైన విద్య అందిస్తున్నారని అన్నారు. నిరుపేద విద్యార్థులకు సహాయం చేయడమే తన లక్ష్యమని అన్నారు. గతంలో రాయపర్తి మండలంలోని పలు పాఠశాలలో విద్యార్థులకు టై, బెల్టు ,షూస్ ,యూనిఫార్మ్ అందించానని అన్నారు. రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురువారం రాయపర్తి మండలం తిర్మలయాపల్లి గ్రామంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల పరిషత్ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల లో నిరుపేద విద్యార్థులకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో టై, బెల్ట్, షూస్, మరియు స్కూల్ యూనిఫామ్స్ లను పంపిణి చేసిన ఎస్ .ఆర్ .ఆర్ అధినేత బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎం.పీ.పీ జినుగు అనిమి రెడ్డి ఏస్ .అర్.అర్ అధికార ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, మండల పార్ట?

## సామాజిక సేవ యువత ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



**మహాముత్తారం, మార్చి 27. ప్రజాజ్యోతి :** యామన్ పల్లి గ్రామానికి చెందిన జాడి లక్ష్మణ్ ఈనెల 20న ప్రమాదవశాత్తు లారీ యాక్సిడెంట్లో కాలు విరిగిపోయింది.విషయం తెలుసుకున్న సామాజిక సేవ యూత్ తమ వంతుగా 10000 రూపాయల ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ రాజారాం రత్నం సురేష్ తరుణ్ రఘు తిరుపతి లక్ష్మి రాజు రవి కృష్ణ మంజునాథ్ లు పాల్గొన్నారు.ఆర్థిక సహాయం చేసిన సామాజిక సేవ సమితికి జాడి లక్ష్మణ్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## "రాజీవ్ యువ వికాసం పథకం".. నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి..!

### - ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గుండేటి రాజుకుమార్



**సంగెం, మార్చి 27, (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పథకం(సెల్ఫ్ ఎంప్లాయ్మెంట్ స్కీమ్),కోసం దరఖాస్తులు ప్రారంభించిందని సంగెం మండల ఎస్సి సెల్ అధ్యక్షులు గుండేటి రాజు కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.రాజీవ్ యువ వికాసం కింద అరులైన వారికి నాలుగు లక్షల రూపాయలు ఇవ్వనుందని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, వర్గాలకు చెందిన వారు ఈ స్కీం కోసం ఆన్లైన్ ద్వారా మార్చి 17 నుండి ఎప్రిల్5 వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.అరులైన వారికి 60శాతం నుండి 80శాతం వరకు సబ్సిడి వర్తిస్తుందని తెలిపారు.గత ప్రభుత్వం నిరుద్యోగ యువతను పట్టించుకున్న దాఖలాలు లేవని,ఉద్యోగాల నోటిఫికేషన్లు ఇవ్వలేదన్నారు.నోటిఫికేషన్ ఇచ్చిన పేపర్ లీకేజీలు చేశారని అందుకే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపారని తెలిపారు.నిరుద్యోగ భృతి ఇస్తానని మోసం చేసిందని తెలిపారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం వచ్చిన ఒక్క సంవత్సరంలో 55 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని ఎస్సీ ఎస్టీ,బీసీ మైనారిటీ యువతకు స్వయం ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు.రాజీవ్ యువ వికాస పథకాన్ని తీసుకువచ్చి నిరుద్యోగుల ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచడానికి ఈ పథకాన్ని తీసుకురావడం జరిగిందని నిరుద్యోగులు అందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని గుండేటి రాజుకుమార్ తెలిపారు

## వరంగల్ తూర్పు గురుకుల డిగ్రీ విద్యార్థినుల ప్రతిభ

### - విద్యతో పాటు నైపుణ్యాలను సాధిస్తున్న విద్యార్థినిలు




**వరంగల్ సిటీ, మార్చి 27 (ప్రజాజ్యోతి):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మినిస్టరీ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ మరియు ఎంటర్ ప్రేన్యూర్ షిప్ ఆధ్వర్యంలో జనశిక్షణా సంస్థాన్ వరంగల్ శాఖ వారు అంబేద్కర్ భవన్ లో బుధవారం టై అండ్ డై, టైలరింగ్, హ్యాండ్ ఎంబ్రాయిడరీ ఎంటర్ ప్రెన్యూర్షిప్ డెవలప్మెంట్ మరియు బ్యూటీషియన్ కోర్స్ శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు మెగా సర్టిఫికేషన్ ప్రోగ్రాము ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా వరంగల్ తూర్పు కళాశాలకు చెందిన 40 మంది డిగ్రీ విద్యార్థులు టై అండ్ డై స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం పూర్తి చేసుకుని సర్టిఫికెట్స్ ను పొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో జె ఎస్ ఎస్(జన శిక్షణ సంస్థ) చైర్మన్ ఆర్ ప్రకాష్ గౌడ్, డాక్టర్ టి శ్రీనివాస్ వైస్ చైర్మన్, జనశిక్షణా సంస్థ బోర్డు మెంబర్స్, రిసోర్స్ పర్సన్స్ మరియు శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి రాధిక, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మమత, డాక్టర్ పి వీణ,జీ ప్రతిభ మరియు అధ్యాపకులు ప్రశంసించారు.

# సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలి

- త్రైత సిద్ధాంత విశ్వావసు నామ సంవత్సరం క్యాలెండర్ల ఆవిష్కరణ.. • ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో ఎన్. విజయ్ కుమార్..




**ఎల్కతుర్తి మార్చి 27 (ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో త్రైత సిద్ధాంత విశ్వావసు నామ సంవత్సరం త్రైత శకం 47వ సంవత్సరం తెలుగు యుగాది క్యాలెండర్లను గురువారం రోజున ఎంపీడీవో ఎన్ విజయ్ కుమార్ ప్రత్యేక అధికారి చేతుల మీదుగా తెలుగు క్యాలెండర్ను ఆవిష్కరించారు. త్రైత సిద్ధాంత ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి త్రైత సిద్ధాంత భగవద్గీత తెలుగు ఉగాది కాల సూచిక క్యాలెండర్ త్రైత శకం 47వను పంపిణీ చేశారు. అనంతరం అధ్యక్షులు సిద్ధాంతి మాట్లాడుతూ.సనాతన ధర్మాన్ని వెలుగులోకి తీసుకురావడమే మా ఉద్దేశం ఆత్మజ్ఞానము తెలుగు పండుగల విశిష్టత మరియు తెలుగు నెలల విశిష్టత త్రైత సిద్ధాంత భగవద్గీత శ్లోకముల సారంతో పాటు ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు ఉన్న భగవద్గీత యొక్క సారాంశం ఇందులో పొందుపరచి స్వామి వారు రచించడం జరిగిందన్నారు. ఎంపీడీవో ఎన్. విజయ్ కుమార్ ప్రత్యేక అధికారి ఎంతో ఆసక్తిగా ఇలాంటి సాంప్రదాయాలు పూర్వీకుల కాలంలో ఉండేది ఈ కాల సూచికలో విషయాలను అడిగి తెలుసుకుని తెలుగు భాష కనుమరుగైపోతున్నటువంటి సమయములో స్వచ్ఛమైన త్రైత సిద్ధాంత భగవద్గీత మూడు మతాలకు అతీతంగా అందించిన శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామివారికి ప్రత్యేక కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రబోధా సేవ సమితి ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షుడు సదానిరంజన్ సిద్ధాంతి శ్రీరామోజు సతీష్ చారి, ఆఫీస్ సిబ్బంది సూపరింటెంట్ ఆఫీసర్ శ్రీనివాస్, సభాఆర్డినేట్ కుమారస్వామి, ఆంధ్రప్రభ రిపోర్టర్ జనగాని ప్రవీణ్, టీజీ 24 న్యూస్ రిపోర్టర్ నల్ల రాజిరెడ్డి, జంపాల సురేందర్, పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో విభేదాలు లేవు

- సమన్వయంతో పని చేస్తున్న కడియం • సంతృప్తితో క్యాడర్
- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు

**రఘునాథపల్లి, మార్చి 27( ప్రజాజ్యోతి) :** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి విభేదాలు లేవని కొత్త పాత కాంగ్రెస్ పార్టీ నాయకులను సమన్వయం చేసుకుంటూ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఎంపీ కడియం కావ్య ముందుకెళున్నారని జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు అన్నారు. గురువారం రఘునాథపల్లి వారి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇప్పటివరకు టిపిసిసి వేసిన మండల గ్రామ కమిటీలు మాత్రమే ఉన్నావని మరియు ఇప్పటివరకు ఇచ్చిన వచ్చిన ఇందిరమ్మ కమిటీలు,మార్కెట్ కమిటీలు కానీ మరే ఇతర నామినేటెడ్ పదవులు గాని మండల కమిటీ మరియు సీనియర్ నాయకులు సూచించిన వారికి మాత్రమే ఇచ్చారని అన్నారు. ఈనెల 16న ముఖ్యమంత్రి బహిరంగ సభకు జన సమీకరణ కూడా గ్రామ మండల కమిటీల ఆధ్వర్యంలో జరిగినదని అన్నారు. రేపు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కొత్త పాత తేడా లేకుండా గ్రామ పార్టీ మండల పార్టీ నిర్ణయాల మేరకే అభ్యర్థులను ఎంపిక చేసుకుని కడియం శ్రీహరి,కడియం



కావ్య నాయకత్వంలో వారిని గెలిపించుకోవడం జరుగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, జిల్లా నాయకులు మేకల నరేందర్, సీనియర్ నాయకులు గాదె మహేందర్ రెడ్డి, మినుముల వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి బాష్ మియా, గుగులోతు కొమురెల్లి, లోనే శ్రవణ్ కుమార్, అల్లిబిల్లి కృష్ణ, పేర్ని రవి, బిర్రు మధు, ఎండి షబ్బీర్ మియా, కడియం యువసేన నాయకులు వడ్లకొండ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కుచట్టం ఉల్లంఘన

- ◆ మరికాల(జెడ్)లో గతంలో ఉన్న సర్వే నెంబర్లు మాయం ◆ ఆ భూమి గిరిజనేతరుని కబంద హస్తాల్లో ఉన్నట్టు ఆరోపణ
- ◆ న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానన్న పూనెం సాయి

**వెంకటాపురం,మార్చి 27 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం సమాచార హక్కు2005 చట్టాన్ని ఉల్లంఘించిన రెవెన్యూ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి డిమాండ్ చేశారు.గురువారం పాత్రికేయుల ముఖాముఖి సమావేశంలో ఆయన మాట్లాడుతూ..వెంకటాపురం మండలం రెవిన్యూ గ్రామమైన మరికల(జెడ్)లో గల కొన్ని సర్వే నెంబర్ లపై ఫిబ్రవరి 27న సమాచారం హక్కు 2005 చట్ట ప్రకారంగా 1970 నుండి నేటి వరకు సమాచారం అడుగుతే 2011నుండి మాత్రమే రికార్డు ఉన్నాయని చెప్పడం విడ్డూరమని ఎద్దేవా చేశారు.రెవిన్యూ కార్యాలయంలో 1970 రికార్డు లేకపోవడం ఏంటని ప్రశ్నించారు.అదే సర్వే నెంబర్లు గతంలో ప్రభుత్వ భూమి



అయినప్పటికీ ప్రస్తుత కాలంలో అది ఒక గిరిజనేతరుడి కబంధ హస్తాలలో ఉందని ఆరోపించారు.ఏజెన్సీ ప్రాంతంలో 1970 నుండి రెవిన్యూ రికార్డు ఏమైందని ఆయన మండిపడ్డారు. దీనిపై గొండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో సెకండ్ ఆపిల్‌కు వెళ్తామని,న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని అన్నారు. సమాచార హక్కు చట్టాన్ని ఉల్లంఘించిన సంబంధిత రెవెన్యూ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. సమాచార హక్కుచట్టాన్ని కూని చేస్తూ గిరిజననేతర్లకు అక్రమ పట్టాలు చేస్తూ అధికారులు డబ్బుల వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. మరికాల(జెడ్)లో అక్రమ పట్టాలపై త్వరలో న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని మీడియా ముఖంగా తెలిపారు.

## ఏప్రిల్ 27న వరంగల్‌లో జరిగే బిఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభకు జన సమీకరణ చేయాలి



బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు

**పర్వతగిరి, మార్చి 27 (ప్రజాజ్యోతి) :** మాజీ మంత్రివర్యులు గౌరవ శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వరంగల్‌లో ఏప్రిల్ 27న జరిగే భారీ బహిరంగ సభకు జన సమీకరణ కోసం సన్నాహక సమావేశం బిఆర్ఎస్ పర్వతగిరి మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి పిఎసిఎస్ చైర్మన్ మోటపోతుల మనోజ్ గౌడ్ హాజరై మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 వసంతాలు అవుతున్న సందర్భంగా పార్టీ భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నారు. ఈ సభకు తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కెసిఆర్) హాజరవుతారని రాబోయే కాలమంతా బిఆర్ఎస్ పార్టీ దేనని నాయకులు, కార్యకర్తలు గ్రామాలలో ప్రతిపక్ష పాత్ర పోషించి ప్రజల తరపున ఉండాలని కోరారు. వరంగల్ లో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని నాయకులను కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లూనావత్ పంతులు, మాజీ జిల్లా రైతుబందు సభ్యులు చింతపట్ల సోమేశ్వరరావు, మాజీ రైతుబంధు మండల అధ్యక్షుడు చిన్నపాక శ్రీనివాస్, మాజీ సర్పంచులు బండి సంతోష్, వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు చిన్న మాధవరావు, దర్నోజు దేవేందర్, మండల యూత్ అధ్యక్షుడు బూర శ్యామ్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు జీడి గట్టయ్య,ఎస్టీ సెల్ అధ్యక్షులు భుక్య రవి, మహిళా అధ్యక్షురాలు బరిగల విజయ, గ్రామ పార్టీ అధ్యక్షులు, మాసాని వెంకట్, భూక్య వీరన్న, దేవీలాల్, నాయకులు చిరుత విజయ్, బద్రు నాయక్, దొమ్మటి రాజు, కందికట్ల ప్రవీణ్, రవీందర్, సురేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## హకీమ్ చేతికి గాయమై ఇంటి వద్ద తీసుకుంటుండగా పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన ఎస్.ఆర్.ఆర్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి

**రాయపర్తి, మార్చి 27, ప్రజా జ్యోతి :** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురువారం రాయపర్తి మండల కేంద్రంలో డబల్ బెడ్ రూమ్ కాలనీ లోనీ ఎండీ అఖిమ్ చేతికి ఇటీవల గాయమై చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని ఇంటి వద్ద పరామర్శించి, ఆర్థిక సహాయం అంధచేసిన ఎస్.ఆర్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఎస్.అర్.అర్.ఫోన్డేషన్ అధికార ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్ మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, రాయపర్తి మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, పార్టీ ముఖ్య



నాయకులు, ఫౌండేషన్ ప్రతినిధులు సంధి దేవేందర్ రెడ్డి, ఎండీ అక్బర్, చందు సతీష్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షున్ని పరామర్శించిన ఎర్రబెల్లి



**హసన్ పర్తి, మార్చి-27(ప్రజాజ్యోతి):** హసన్ పర్తి మండల %ఔప్త్రఐ% పార్టీ అధ్యక్షులు బండి రజిని కుమార్ మాతృమూర్తి బండి సారమ్మ ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని నేడు వారి ఇంటికి వెళ్లి వారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు.కార్యక్రమంలో పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బి.ఆర్.ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక



**రాయపర్తి, మార్చి 27, ప్రజా జ్యోతి :** బీ.ఆర్.ఎస్ పార్టీనీ వీడి పలువురు గురువారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు .రాయపర్తి పట్టణంలోని సుమారు 30 కుటుంబాలు గురువారం రాయపర్తిమండల కేంద్రంలోని,మాజీ టీ.పి.సి.సి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమల పట్ల ఆకర్షితులై సుమారు 30 కుటుంబాల బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులను కాంగ్రెస్ పార్టీలోకీ కండువా కప్పి ఆహ్వానించిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి. పార్టీలోకి చేరిన వారిలో మహమ్మద్ రజియా బేగం, మహబూబా, నైమా రేష్మ నూరున్, సక్రుణ్, జయ బుల్ నసీమా,రజియా మరియు యాకూబ్ పాషా, జహీర్, హైమద్, రఫీ ,ఎస్కే పాషా యాకుబ్ పాషా, చాంద్ పాషా ,అబ్దుల్ సర్వర్,.వున్నారు. ఈ కార్యక్రమంలో ఝాన్సీ రెడ్డి వెంట బ్లాక్ అధ్యక్షులు హామ్యా నాయక్ ,మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చ రమేష్ మండల నాయకులు కాశీనాథ్ మహేందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అప్రోచ్ మెహమూద్ తదితరులు,యుత్ నాయకులు పాల్గొన్నారు.

## చిర్ర వెంకన్న గౌడ్‌ను పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి, మార్చి 27, ప్రజా జ్యోతి :** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురువారం రాయపర్తి మండలం గట్టికల్ గ్రామంలో మన కలం రిపోర్టర్ చిర్ర రాజేందర్ తండ్రి చిర్ర వెంకన్న గౌడ్ కు కాలుకు గాయమై హాస్పిటల్ లో చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని ఇంటి వద్ద పరామర్శించి, ఎస్ .అర్.అర్.ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేసిన ఎస్.ఆర్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో ఎస్.అర్.అర్.ఫౌండేషన్ అధికార ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ, స్థానిక తాజా మాజీ సర్పంచ్ చిన్నల వనజ లక్ష్మి నారాయణ, మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణు గోపాల్ రెడ్డి, రాయపర్తి మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, పార్టీ ముఖ్య నాయకులు, ఫౌండేషన్ ప్రతినిధులు సంధి దేవేందర్ రెడ్డి, చందు రామ్, ఎల్లస్వామి, ఎండీ యూసఫ్, స్థానిక నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు చిన్నల శ్రీనివాస్, పార్టీ ముఖ్య నాయకులు చిన్నల రఘు, దాసరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవాలయ ప్రతిష్ట మండల ప్రెస్ క్లబ్ కి ఆహ్వాన పత్రిక

### - రామచంద్రస్వామి నూతన దేవాలయ కమిటీ..



**పర్వతగిరి, మార్చి 27 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవాలయం వచ్చే నెల 2 నుండి 4 వరకు వేద బ్రాహ్మణులచే ప్రతిష్ట ప్రారంభం ఆహ్వాన పత్రికను పర్వతగిరి మండల ప్రెస్ క్లబ్ కమిటీకీ, దేవస్థానం నిర్మాణ కమిటీ సభ్యులు, మాజీ ఎంపీటీసీ అత్తి రేవతి కుమార్ ఆహ్వాన పత్రికను అందించి, కుటుంబ సమేతంగా రావాలని కోరినారు.

ఈ సందర్భంగా అత్తి కుమార స్వామి మాట్లాడుతూ వచ్చే నెలలో జరిగే మూడు రోజుల కార్యక్రమంలో పాల్గొని, సీతా రామచంద్రుల స్వామి వారి ఆశీర్వాదం పొందాలని, జరిగే ప్రతి సన్నివేశాన్ని తరతరాలకు ఉపయోగపడే విధంగా ప్రచురించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముదరకోళ్ల నాగరాజు, గౌరవ అధ్యక్షుడు కొల్లూరి నాగరాజు, ఉపాధ్యక్షులు ఎస్కే అజుమ్, కరిమిల్లా దుర్గారావు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ కట్టా శ్రీనివాస్, దాడి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం లో పేదల రెడ్లకు అవకాశం

**అగ్రవర్ణ పేదలకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు**

**కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి**

తుంగతుర్తి, మార్చి 27,(ప్రజా జ్యోతి):



రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించడం కోసం ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో అగ్రవర్ణ పేదలకు అవకాశం కల్పించడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్, కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు గురువారం తుంగతుర్తి మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ... రాష్ట్రంలో ఈబీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి దాని ద్వారా ఈ పథకాన్ని అమలు చేయాలని పేర్కొన్నారు. ఉపాధి లేక తీవ్ర నిరాశలో ఉన్న పేద యువతి యువకులందరికి ఈ పథకం ద్వారా ఎంతో మేలు జరుగుతుందని వారు తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల (ఈ బీసీ) కు యూనిట్ల కు ప్రత్యేక నిధులు కేటాయించి మంజూరు చేయడం హర్షించ దగ్గ విషయం అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద అర్హులైన యువకులకు ప్రభుత్వం రూ.4 లక్షల వరకు ఆర్థిక సాయం చేయనుందని తెలిపారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఈబిసి వర్గాలకు చెందిన యువత ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని కోరారు.

## ఉద్యమ నాయకుడు మందుల సామెల్ కు మంత్రి పదవి ఇవ్వాలి

మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న

తుంగతుర్తి, మార్చి 27,(ప్రజా జ్యోతి):



తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలకపాత్ర పోషించి, ఎమ్మెల్యేగా ఎన్నికైన తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి అహర్నిశలు కృషి చేస్తున్న తెలంగాణ ఉద్యమ నాయకుడు మాదిగ జాతి బిడ్డ తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ కు మంత్రివర్గ విస్తరణలో అవకాశం కల్పించాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న ప్రభుత్వాన్ని కోరారు. గురువారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ...ఎమ్మెల్యేగా ఎన్నికైన ఏడాది కాలంలోనే వందల కోట్ల నిధులను తీసుకువచ్చి మున్సిపాలిటీలు, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారని అన్నారు. సుమారు 33 లక్షల పైచిలుకు జనాభా ఉన్న మాదిగలకు ప్రభుత్వంలో మంత్రి పదవి వస్తుందని అందుకు సీఎం పై నమ్మకం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి సీఎంవో కార్యాలయం చుట్టూ తిరుగుతూ కలిసిన మంత్రి నల్ల అభివృద్ధి నిధులకు ప్రాధేయపడుతూ పనిచేస్తున్న మందుల సామేల్ కు మంత్రి పదవి ఇవ్వాలన్నారు. తాము ఏ జాతికి వ్యతిరేకం కాదని తమ జాతికి సరైన ప్రాతినిధ్యం కావాలని స్పష్టం చేశారు. మాదిగ సమాజం నుంచి మంత్రివర్గ విస్తరణలో అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నేడు కోదాడలో ఉచిత వైద్య శిబిరం

**వైద్య శిబిరం ఏర్పాట్లను పరిశీలించిన డిఎంహెచ్ఓ కోటచలం**

కోదాడ టౌన్, మార్చి 27 (ప్రజా జ్యోతి):

కోదాడ ప్రభుత్వ వైద్యశాలలో నేడు శుక్రవారం బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చ్ ఇనిస్ట్యూట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు కోదాడ ప్రభుత్వ వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ దశరథ నాయక్






తెలిపారు. కాగా వైద్య శిబిరం ఏర్పాట్లను జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటచలం పరిశీలించారు. గర్భాశయం, బ్రెస్ట్, లంగ్స్ ,జీర్ణాశయం సంబంధిత అవయవాలకు సోకే క్యాన్సర్ కు సంబంధించిన అన్ని పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో జయ మనోరి, డాక్టర్లు, శ్రీరంగం లక్ష్మణ్, వైష్ణవి, హెడ్ నర్స్ మంగమ్మ ఉన్నారు.

## నవోదయ ఫలితాల్లో ఎలైట్ క్రియేటివ్ స్కూల్ విద్యార్థి ప్రతిభ

కోదాడ టౌన్, మార్చి 27 (ప్రజా జ్యోతి):

ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో






కోదాడ ఎలైట్ క్రియేటివ్ స్కూల్ విద్యార్థిని షేక్ జాస్మిన్ ఉత్తమ ప్రతిభ కనబరిచి ఆరవ తరగతిలో ప్రవేశానికై అర్హత సాధించింది. కాగా గురువారం పాఠశాల ఆవరణలో సీటు సాధించిన విద్యార్థితోపాటు తల్లిదండ్రుల ను అభినందిస్తూ పాఠశాల ప్రిన్సిపాల్ కోటి సీతాలక్ష్మి, డైరెక్టర్ వేదంతరావు ఉపాధ్యాయనిలు ఘనంగా సన్మానించారు. గతంలో కూడా కోదాడలోని తమ పాఠశాలలు శ్రీ స్కూల్, ఎలైట్ క్రియేటివ్ స్కూల్ నుంచి ఎంతోమంది విద్యార్థులు నవోదయ, సైనిక పాఠశాలల్లో ప్రవేశాలకై సీట్లు సాధించారని తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

## జీవిత కాలాన్నే ప్రజలకు అంకితం చేసిన ప్రజా నాయకుడు బొమ్మగాని

అడ్డగూడూర్ మార్చి 27(ప్రజా జ్యోతి )

అడ్డగూడూరు మండల కేంద్రంలో ధర్మబిక్షం 14వ వర్ధంతి అడ్డగూడూరు సిపిఐ పార్టీ మండల ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి సిపిఐ జిల్లా సమితి సభ్యులు



రేఖల శ్రీనివాస్ , ఉప్పుల శాంతి కుమార్ మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధులు భారత కమ్యూనిస్టు పార్టీ మాజీ పార్లమెంటు సభ్యులు కామ్రేడ్ బొమ్మగాని ధర్మ బిక్షం సాయిధ పోరాటంలో చురుకైన పాత్ర పోషించి. నైజాం నవాబు ని తరిమికొట్టిన గొప్ప మహానుభావుడు. తన జీవితకాలమంతా నిస్వార్థంగా ప్రజల కోసం పనిచేసిన గొప్ప ప్రజా నాయకుడని అన్నారు. 2011 మార్చి 26న ధర్మ బిక్షం గారు మరణించారని 14సంవత్సరాలు గడిచినా కూడా వారు కళ్ళ ముందు ఉన్నట్టే ఉందని, ఇంకా 400 సంవత్సరాలైనా గౌడజాతి ధర్మబిక్షం ని, వారి చేసిన త్యాగాన్ని, వారి గౌడులకు చేసిన సేవలను, చేసిన చట్టాలను మర్చిపోదని అన్నారు. 1957 లో గీతపనివారల సంఘం ఏర్పాటు చేసి గీతపనివారల సమస్యలపై అలుపులేని పోరాటాలు చేసారని, 50ఏండ్లకే ఫించను, ప్రతీ సొసైటీకి 5ఎకరాల భూమిని, తాటిచెట్ల పెంపకానికి ఇవ్వాలనే చట్టాన్ని, ప్రమాదవశాత్తు తాటిచెట్టు ఎక్కి పడిపోతే వికలాంగులైనా, చనిపోయినా ఎక్స గ్రేషియో ఇవ్వాలని ఆరోజుల్లోనే ప్రభుత్వాలతో కొట్లాడి సాధించారని తెలియజేసారు. వారు కొట్లాడి తెచ్చిన చట్టాలలో ప్రతీ సొసైటీకి 5ఎకరాల భూమి పూర్తిగా అమలు కాలేదని, కాంగ్రేస్ ప్రభుత్వం అమలు చేసి ప్రతీ సొసైటీకి 5ఎకరాల భూమిని తాటిచెట్ల,ఈతచెట్ల వనం పెంపకానికి ఇవ్వాలని, కాలయాపన చేసే మెడికల్ బోర్డును ఎత్తివేయాలని,మోటారు వెహికల్స్ ప్రతీ గీతవృత్తి దారులకు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మాజీ మండల అధ్యక్షులు యాదగిరి విద్యార్థి నాయకులు వంశీ కుమార్ శివరాజ్ తరుణ్ రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వాస నామ పంచాంగ ఆవిష్కరణ మహోత్సవం

చిలుకూరు మార్చి 27 (ప్రజా జ్యోతి):

చిలుకూరు మండలం బేతవోలు గ్రామంలో శ్రీ కనకదుర్గమ్మ దేవాలయ ప్రాంగణంలో రాబోవు విశ్వా వసు నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దౌలతాబాద్ వాసుదేవ శర్మ మాట్లాడుతూ ధూప దీప నైవేద్య అర్చకుల సంక్షేమం కోసం కనీస వేతనం ఉద్యోగ భద్రత కల్పించడం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు అర్చకులకు గుర్తింపు కార్డులు ఇప్పించడం కొరకు దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ కే భాస్కర్ కృషి చేస్తానని చెప్పారు విశిష్ట అతిథులుగా పంచాంగ కర్త బుట్టే వీరభద్ర దైవజ్ఞ శ్రీశైలం దేవస్థానం సిద్ధాంతి ప్రత్యేక ఆహ్వానితులుగా శ్రీ యాదగిరి లక్ష్మి నరసింహ స్వామి దేవస్థాన ప్రధాన అర్చకులు నల్లంతిగల్ లక్ష్మీనరసింహచార్యులు చెరువుగట్టు ప్రధాన అర్చకుడు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, జిల్లా అధ్యక్షులు అన్నం బొట్ల ఫణి కుమార్ శర్మ గౌరవ అధ్యక్షులు సరస్వతీభట్ల లక్ష్మీ రమణమూర్తి కార్యనిర్వాహక అధ్యక్షులు రాయప్రోలు శ్రీ రామయ్య శర్మ, ప్రధాన కార్యదర్శి మంత్రమూర్తి ప్రసాద్ శర్మ ఉపాధ్యక్షులు సరస్వతీభట్ల దివాకర్ శర్మ, కార్యనిర్వాహక కార్యదర్శి అన్నం బొట్ల ప్రణయ్ కుమార్



శర్మ ,ధర్మవరపు సీతారామారావు, మందపూడి సాయికిరణ్ శర్మ జిల్లావ్యాప్తంగా ఉన్న బ్రాహ్మణ అర్చక కుంభాలు పాల్గొన్నారు

## కోదాడలో రాష్ట్రస్థాయి క్రీడలు నిర్వహించడం అభినందనీయం

కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి

రాష్ట్రానికే ఆదర్శం కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం

విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావేళ్ల సీతారామయ్య

కోదాడ టౌన్, మార్చ్ 27 (ప్రజా జ్యోతి):

కోదాడలో మూడు రోజులపాటు రాష్ట్రస్థాయి క్రీడా సాహిత్య సంస్కృతిక వేడుకలు నిర్వహించడం అభినందనీయమని కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ ఆదర్శంగా నిలుస్తుందని కోదాడ సంఘం చేపడుతున్న కార్యక్రమాలను చూసి రాష్ట్రవ్యాప్తంగా పెన్షనర్లు అనుసరిస్తున్నారని తెలిపారు. పదవి విరమణ అనంతరం విశ్రాంతి తీసుకోకుండా పెన్షనర్లు సంఘంలో చేరి సామాజిక సేవా కార్యక్రమల్లో భాగస్వామ్యులు కావాలని





కార్యాలయంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సూర్యాపేట జిల్లా నుంచి రాష్ట్రస్థాయి క్రీడల్లో గెలుపొందిన విజేతలకు, పీఈటీలకు,కార్యక్రమ నిర్వహణ కన్వీనర్ల ను అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. ప్రభుత్వానికి ఎంతో కాలం సేవలందించి పదవి విరమణ అనంతరం విశ్రాంతి తీసుకోకుండా సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ళ సీతారామయ్య మాట్లాడుతూ కోదాడ పెన్షనర్ల సంఘం అనేక కార్యక్రమాలను చేపడుతూ రాష్ట్రానికే పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డిఎస్పి శ్రీధర్ రెడ్డిని శాలువా మెమెంటో తో ఘనంగా సన్మానించారు. అనంతరం మార్చి నెలలో జరుపుకునే పెన్షనర్ల జన్మదిన వేడుకలను సామూహికంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు కృష్ణయ్య కార్యదర్శి సుబ్బయ్య రాష్ట్ర కార్యదర్శి ఎర్నేని రంగారావు, జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, సెక్రటరీ బొల్లు రాంబాబు, సోమయ్య, రఘు వరప్రసాద్, శోభ , భ్రమరాంబ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుడి మృతికి నివాళి

నడిగూడెం, మార్చి 27, ప్రజా జ్యోతి:

నడిగూడెం గ్రామానికి చెందిన నిర్మాణ రంగా కార్మికుడు దేవరంగుల ఎల్లయ్య అకాల మృతి చెందడంతో ఆ సంఘం నాయకులు పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన



కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ మాట్లాడుతూ ఎల్లయ మృతి సంఘానికి తీరనిలోటని సంఘం కార్యదర్శిగా తన సేవలు మరువలేని అని గుర్తు చేశారు. ప్రభుత్వం తన కుటుంబాన్ని ఆదుకోవాలని వెల్ఫేర్ బోర్డు నిధులను విడుదల చేయాలని అన్నారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న వెల్ఫేర్ బోర్డు క్లైమ్ లకు తక్షణమే నిధులు కేటాయించాలని, ప్రస్తుత ఇస్తున్న ప్రమాద బీమా 6 లక్షలను 10 లక్షలకు పెంచాలని సహజ మరణానికి ఇస్తున్న లక్షణం ఐదు లక్షలగా చేయాలని, ప్రసూతి పెళ్లి కానుక దాన సంస్కారాలకు ఇచ్చే 30 వేలను లక్ష రూపాయలుగా పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మల్లె ఎంకన్న భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కోశాధికారి చల్లా జయకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు పల్లపు తిరుమలేష్, వల్లెపు శ్రీనివాస్, ఒగ్గు సైదులు, జడ్డు బాలశౌరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చిక్కుళ్ళ ఉపేందర్, నూసిన వెంకన్న, గుంజ వెంకన్న, గోలి వీరబాబు, నోసిన సోమయ్య,రమేష్, రాములు, నార్ల శ్రీను, గొల్లపూడి వెంకన్న, రామకృష్ణ మహమ్మద్ గణేష్ నకరికంటి అంజయ్య ప్రవీణు కర్ణాకర్ అంజి శ్రీను మోసిన తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పనతో గ్రామాల సమగ్రాభివృద్ధి

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ఎమ్మెల్యే లక్ష్యం

అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

కాంగ్రెస్ పార్టీ నాయకులకు దాయం ఝాన్సీ రాజిరెడ్డి

తుంగతుర్తి, మార్చి 27,(ప్రజా జ్యోతి):

గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనతో సమగ్ర అభివృద్ధి సాధ్యమని అందుకు తుంగతుర్తి శాసనసభ్యులు అహర్నిశలు కృషి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో ఎమ్మెల్యే సహకారంతో మంజూరైన సిసి రోడ్డు కు శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఎమ్మెల్యేగా గెలిచిన నాటినుండి మందుల సామెల్ కోట్ల రూపాయలతో గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు, సైడ్ కాలువలు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే పనిచేస్తున్నారని ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ పులుగుజ్జ యాకయ్య, అబ్బగాని వెంకన్న, మాజీ సర్పంచ్ దాయం సుజాత,లింగయ్య, వీధివాసులు తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామారావు

గరిడేపల్లి,మార్చి 27(ప్రజా జ్యోతి):

సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని హుజూర్ న గర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామారావు అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రాయిని గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ ఐదవ రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఈ ఆధునిక సమాజంలో సైబర్ నేరాలు




ఘననీయంగా పెరగడం వలన ఎక్కువమంది విద్యార్థులు, అదేవిధంగా సమాజంలో ఎన్నో కుటుంబాలు చాలా మంది సైబర్ నేరాల బారిన పడటం జరుగుతుందన్నారు. కాబట్టి ఈ విషయంపై విద్యార్థులు తమ యొక్క కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి, సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త పడే విధంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. అధ్యాపక,అధ్యాపకేతర బృందం పాల్గొని విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చేసిన సేవలను ప్రోత్సహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో %చీరూ% ప్రోగ్రాం ఆఫీసర్, యూనిట్-%×% బీ.నాగార్జున, %చీరూ% ప్రోగ్రాం ఆఫీసర్ యూనిట్-%××%, ఎస్.బాలరాజు, %చీరూ% వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## తక్కళ్లపల్లి గ్రామంలో ఈదమ్మదేవి భోనాల సంబరాలు

చింతపల్లి మార్చి 27 (ప్రజాజ్యోతి )

మండలంలోని తక్కళ్లపల్లి గ్రామంలోని వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఈదమ్మ అమ్మవారి భోనాలా పండుగ అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈ





సందర్భంగా గ్రామంలోని గ్రామస్తులు ఈదమ్మ దేవాలయం ముందు బోనాలు, మొక్కుబడులు, నైవేద్యం చెల్లించుకున్నారు. దీంతో తక్కళ్లపల్లి గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి గుండ్లపల్లి అనిత నర్సింహా రెడ్డి, మాజీ ఉప సర్పంచి ఇరుగొదండ్ల నర్సింహా,పంచాయతీ కార్యదర్శి నాగేంద్ర, గండికోట యాదయ్య,వెంకటయ్య, రాజు, మల్లేష్,గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

## జానకినగర్ గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

చిలుకూరు మార్చి 27 (ప్రజా జ్యోతి):

చిలుకూరు మండలంలోని జానకి నగర్ గ్రామంలో ఈరోజు కాళికామాత అమ్మవారి గుడి దగ్గర నుండి రత్నావత కాంతమ్మ ఇంటి వరకు సీసీ రోడ్డు పనులను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. గ్రామాల్లో



అంతర్గత రోడ్ల నిర్మాణ పనులు సకాలంలో నాణ్యతతో చేపట్టేందుకు కాంగ్రెస్ నాయకులు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నరు. ఇక్కడి కాంగ్రెస్ కార్యకర్తలు జానకినగర్ గ్రామ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నరు. బర్మావతు చిన్న మంగ్య ఇంటి దగ్గర నుండి బర్మావతు బాలాజీ ఇంటి వరకు సీసీ రోడ్డు మరియు సిసి డ్రైనేజీ నిర్మాణం పూర్తి చేసినాము. ఆ తరువాత బొడ్రాయి దగ్గర నుండి పెద్దబావి దాకా ఉన్న సిసి రోడ్డు పూర్తి చేసినాము. అలాగే ఊరి వెనుక భాగంలో ఉన్న గోడౌన్ నుండి బర్మావతు రమేష్, రవి ఇంటి వరకు సిసి రోడ్డు పూర్తి చేసినాము. ఇట్టి నిధులు మంజూరు చేస్తూ రోడ్డు, డ్రెయినేజీల నిర్మాణం చేపట్టడానికి అన్ని రకాలు సహాయ సహకారాలు అందిస్తున్న శ్రీ నలమద ఉత్తమ్ పద్మావతి రెడ్డి కోదాడ ఎమ్మెల్యే గ్రామ ప్రజల తరఫున మా యొక్క కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో నల్లూరి బ్రహ్మానాచారి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు, బర్మావతు పవన్ గ్రామ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు, భట్టు సక్రు, బర్మావతు పంతులు భట్టు కనకారావు, భట్టు కరంచందు, అశోక్ పాల్గొన్నారు.

## ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ కళాకారులకు ఘనంగా సన్మానం

మిర్యాలగూడ, మార్చి 27,( ప్రజాజ్యోతి ):



మార్చ్ 27 ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా గురువారం రవీంద్ర భారతి హైదరాబాదులో అద్భుతంగా వేడుకలు నిర్వహించినారు. రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందిన కళాకారులను సన్మానించినారు. సీనియర్ కళాకారులు నల్లగొండ జిల్లా నుండి గ్యారా సాయిలు, నాటక సమాజాల సమాఖ్య నల్లగొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శి పరిమి రామావతారం, జి.ఎల్ కుమార్ లను సన్మానించినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాటక సమాజాల సమాఖ్య రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు తడకమళ్ళ రామచంద్ర రావు, అధ్యక్ష, కార్యదర్శులు నాటక అకాడమీ మాజీ చైర్మన్ బద్మి శివకుమార్ తెలంగాణ రాష్ట్రం నుండి నాటక కళాకారు అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సహకార సంఘం మేనేజ్మెంట్ కమిటీ సమావేశం

– చైర్మన్ మ(్రి సదాశివరెడ్డి



రామారెడ్డి మార్చ్ 27 (ప్రజా జ్యోతి) ప్రైమరీ అగ్రికల్చర్ కోఆపరేటివ్ సొసైటీ అడ్లూర్ ఎల్లారెడ్డి మేనేజ్‌మెంట్ కమిటీ గురువారం సమావేశం నిర్వహించబడింది.ప్రైమరీ అగ్రికల్చర్ కోఆపరేటివ్ సొసైటీ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశం చైర్మన్ మర్రి సదాశివ రెడ్డి అధ్యక్షతన నిర్వహించబడింది.ఈ సమావేశంలో సభ్యుల ఆమోదం తో ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.ముఖ్యంగా వరి కొనుగోలు కేంద్రాల ను 50% ఇందిరా క్రాంతి పథం కు కేటాయించే ప్రభుత్వ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలనే బలమైన డిమాండ్ వ్యక్తమైంది.ఈ నిర్ణయాన్ని పునః సమీక్షించకపోతే భవిష్యత్తులో కొనసాగడం కష్టమవుతుంది. ఇది రైతులకు, సహకార వ్యవస్థకు తీవ్రమైన సమస్యలను కలిగించే అవకాశం ఉందని కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రైతులకు అందించే సేవలలో కీలక పాత్ర పోషిస్తోంది, దీని ప్రాముఖ్యత తగ్గిపోతే రైతులపై తీవ్ర ప్రభావం పడుతుంది.అలాగే, కుప్రియాల్‌లో కొత్త గోదామును నిర్మించడం అత్యవసరమని సమావేశంలో అభిప్రాయపడుతూ, నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు మరియు వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు, పంపిణీని సజావుగా నిర్వహించేందుకు దీనిని తక్షణమే అమలు చేయాలని నిర్ణయించబడింది.రైతుల ప్రయోజనాలను సహకార రంగాన్ని పరిరక్షించేందుకు ఈ తీర్మానాలను సంబంధిత అధికారులకు తెలియజేసి, అవసరమైన చర్యలు తీసుకోవాలని కమిటీ తీర్మానించింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పశుపతి, మానిటరింగ్ ఆఫీసర్ సాయిలు, సీఈవో భైరయ్య , డైరెక్టర్లు లక్ష్మా గౌడ్, బి. భాస్కర్, జి. నారాయణ రెడ్డి, ఉమామహేశ్వర్ రావు, నర్సవ్వ, గంగమణి, బట్టుల రాములు, ప్రవీణ్ రెడ్డి, కృష్ణా రెడ్డి, రాజేందర్ రెడ్డి సిబ్బంది సమావేశంలో పాల్గొన్నారు.

# మాల్ ప్రాక్టీస్ యత్నం కేసులో ఎనిమిది మంది అరెస్ట్: పరారీలో మరో ముగ్గురు



కామారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి మార్చ్ 27 గణితంలో వీక్ ఉన్న తన కొడుకును ఎలాగైనా పాస్ చేయించాలనుకున్న తండ్రి ఆరాటం కొడుకుతో పాటు పలువురిని కటకటాల పాలు చేసింది. కామారెడ్డి జిల్లాలో ఈ ఘటన చోటు చేసుకుంది. జుక్కల్‌లో మాల్ ప్రాక్టీస్‌కు యత్నించిన ఘటనలో 11 మందిపై కేసు నమోదైంది. వీరిలో ముగ్గురు పరారీలో ఉన్నారు. అరెస్టు చేసిన ఎనిమిది మందిలో ఇద్దరు విలేకరులు కూడా ఉన్నారు. కేసుకు సంబంధించిన వివరాలను ఎస్పీ రాజేష్ చంద్ర గురువారం మీడియాకు వివరాలు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. జుక్కల్ జిల్లా పరిషత్ పాఠశాల పరీక్ష కేంద్రంలో గణితం పరీక్ష రాస్తున్న ఓ విద్యార్థికి సబ్జెక్టు సరిగ్గా రాదు. దీంతో విద్యార్థి తండ్రి పాఠశాలలో వాటర్ సప్లయ్ చేస్తున్న ఓ వ్యక్తితో మాటలతో మచ్చిక చేసుకుని.. అతనికి ఓ తెల్ల కాగితం ఇచ్చి తన కొడుకు వివరాలు చెప్పి ప్రశ్నలను రాసుకుని రావాలని పంపించాడు. తెల్ల కాగితాన్ని సదరు వ్యక్తి విద్యార్థికి ఇచ్చాడు. కాసేపటికి 5 ప్రశ్నలతో కూడిన కాగితాన్ని ఆ విద్యార్థి సదరు వ్యక్తి అందించాడు. అతను ఆ కాగితాన్ని తిరిగి విద్యార్థి తండ్రికి ఇచ్చాడు. అనంతరం విద్యార్థి తండ్రి ఆ పేపర్‌ను గ్రామ పంచాయతీ కారోబార్‌కు ఇచ్చి జవాబులు తేవాలని చెప్పాడు. ఆ పేపర్‌ను ఫొటో తీసుకున్న కారోబార్ అక్కడే ఉన్న విలేకరికి పంపించాడు. అలాగే ఆ పేపర్ కారోబార్ నుంచి ఓ యూట్యూబ్ రిపోర్టర్‌కు చేరగా అతని నుంచి మరో రిపోర్టర్‌కు వాట్సాప్‌లో పంపారు. సదరు విలేకరి ఆ పేపర్‌ను ఓ క్లిప్పింగ్ తయారు చేసి లోకల్‌గా ఉన్న డిజిటల్ మీడియా గ్రూపులో షేర్ చేశాడు. తర్వాత ఓ మైనర్ బాలుడు పరీక్ష కేంద్రానికి వెళ్లి మరొక మైనర్ బాలుడి ఫోన్ నుంచి ప్రశ్నలతో కూడిన పేపర్‌ను ఫొటో తీసి కారోబార్‌కు పంపించి డిలీట్ చేశారు. పోలీసులు ఈ విషయాన్ని గుర్తించి ప్రశ్నలు బయటకు వెళ్లకుండా విచారణ చేపట్టి ఆరుగురు నిందితులను అరెస్ట్ చేశారు. కాగా.. ఓ యూట్యూబ్ ఛానల్ విలేకరితో పాటు వాట్సప్ గ్రూప్ అడ్మిన్, మరో మైనర్ పరారీలో ఉన్నారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ నర్సింహారెడ్డి, ఎస్‌బీ సీఐ తిరుపతి పాల్గొన్నారు.

# ఒకే దేశం ఒకే ఎన్నిక

– బాన్సువాడ మండల్ శాఖ ఆధ్వర్యంలో కార్యకర్తలకు దిశనిర్దేశం



బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి 27. భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఒకే దేశం ఒకే ఎన్నిక బాన్సువాడ రూరల్ మండల శాఖ ఆధ్వర్యంలో కార్యకర్తలకు దిశనిర్దేశం చేయడం జరిగింది ఈ దేశంలో ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం ద్వారా ఆర్థికంగా ఎంతో డబ్బు ఆదా అవుతుంది అదేవిధంగా అధికార యంత్రం ఎన్నికల కోడ్ ద్వారా చేసే పనిలో సమయం వృధా అవుతుంది కాబట్టి ఒకేసారి ఎన్నిక జరగడం ద్వారా డబ్బు వృధా కాకుండా సమయం వృధా కాకుండా దేశంలో రాష్ట్రంలో ఎక్కడైనా ఐదు సంవత్సరాలకు ఒకేసారి ఎన్నిక జరిగితే ఆర్థికంగా సమయానుసారంగా పనులు జరుగుతాయని ఇది ప్రతి ఒక్కరు గమనించాల్సిన అవసరం ఉందని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్ బిజెపి నాయకులు బి శ్రీనివాస్ రెడ్డి మండల అధ్యక్షులు మజ్జిగ శ్రీనివాస్ అంకం దత్తు సంతు పటేల్ సాయి రెడ్డి శివకుమార్ లక్ష్మణ్ రాము సాయిలు గంగారం భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాల్ ప్రాక్టీస్ ప్రయత్నించిన

# ఘటనలో 11 మంది పై కేసు నమోదు

– జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 27 కామారెడ్డి జిల్లాలోని జుక్కల్ మండలంలో బుధవారం జరుగుతున్న పదవ తరగతి గణితం పరీక్ష ల్లో మాల్ ప్రాక్టీస్కు ప్రయత్నించిన కేసులో 11 మంది పై కేసు నమోదు కాగా 8 మందిని అరెస్టు చేశామని ముగ్గురు పరారీలో ఉన్నట్లు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 64 సెంటర్లలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్న సమయంలో జుక్కల్ జిల్లా పరిషత్ హైస్కూల్లో కొంతమంది మాల్ ప్రాక్టీస్ చేసే ప్రయత్నం చేయగా వెంటనే డిఈఓ పోలీసులు కలిసి ప్రయత్నాన్ని విఫలం చేశారని ఆయన తెలిపారు. ఇందులో కీలకపాత్ర పోషించిన 8 మందిని అరెస్టు చేయడం జరిగిందని వారిని జువైనల్ కోర్టులో హాజరు పరచడం జరుగుతుందన్నారు. జుక్కల్‌లో మాల్ ప్రాక్టీస్‌కు యత్నించిన ఘటనలో 11 మందిపై కేసు నమోదైందనీ. వీరిలో ముగ్గురు పరారీలో ఉన్నారన్నారు. అరెస్టు చేసిన ఎనిమిది మందిలో ఇద్దరు విలేకరులు కూడా ఉన్నారన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. జుక్కల్ జిల్లా పరిషత్ పాఠశాల పరీక్ష కేంద్రంలో గణితం పరీక్ష రాస్తున్న ఓ విద్యార్థికి సబ్జెక్టు సరిగ్గా రాదు. దీంతో విద్యార్థి తండ్రి పాఠశాలలో వాటర్ సప్లయ్ చేస్తున్న ఓ వ్యక్తితో మాటలతో మచ్చిక చేసుకుని. అతనికి ఓ తెల్ల కాగితం ఇచ్చి తన కొడుకు వివరాలు చెప్పి ప్రశ్నలను రాసుకుని రావాలని పంపించాడు. తెల్ల కాగితాన్ని సదరు వ్యక్తి విద్యార్థికి ఇచ్చాడు. కాసేపటికి 5 ప్రశ్నలతో కూడిన కాగితాన్ని ఆ విద్యార్థి సదరు వ్యక్తి అందించాడు. అతను ఆ కాగితాన్ని తిరిగి విద్యార్థి తండ్రికి ఇచ్చాడు. అనంతరం విద్యార్థి తండ్రి ఆ పేపర్‌ను గ్రామ పంచాయతీ కారోబార్‌కు ఇచ్చి జవాబులు తేవాలని చెప్పాడు. ఆ పేపర్‌ను ఫొటో తీసుకున్న కారోబార్ అక్కడే ఉన్న విలేకరికి పంపించాడు. అలాగే ఆ పేపర్ కారోబార్ నుంచి ఓ యూట్యూబ్ రిపోర్టర్‌కు చేరగా అతని నుంచి మరో రిపోర్టర్‌కు వాట్సాప్‌లో పంపారు. సదరు విలేకరి ఆ పేపర్‌ను ఓ క్లిప్పింగ్ తయారు చేసి లోకల్‌గా ఉన్న డిజిటల్ మీడియా గ్రూపులో షేర్ చేశాడు. తర్వాత ఓ మైనర్ బాలుడు పరీక్ష కేంద్రానికి వెళ్లి మరొక మైనర్ బాలుడి ఫోన్ నుంచి ప్రశ్నలతో కూడిన పేపర్‌ను ఫొటో తీసి కారోబార్‌కు పంపించి డిలీట్ చేశారు. పోలీసులు ఈ విషయాన్ని గుర్తించి ప్రశ్నలు బయటకు వెళ్లకుండా విచారణ చేపట్టి 8 మంది నిందితులను అరెస్ట్ చేశారు. ఓ యూట్యూబ్ ఛానల్ విలేకరితో పాటు వాట్సప్ గ్రూప్ అడ్మిన్, మరో మైనర్ పరారీలో ఉన్నారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ నర్సింహారెడ్డి, ఎస్‌బీ సీఐ తిరుపయ్య పాల్గొన్నారు.

## ప్రైమరీ అగ్రికల్చర్ కో-ఆపరేటివ్ సొసైటీ అడ్లూర్

# ఎల్లారెడ్డి మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశం



సదాశివనగర్ మార్చి 28 (ప్రజా జ్యోతి) సదాశివ నగర్ మండల్ అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామంలోప్రైమరీ అగ్రికల్చర్ కోఆపరేటివ్ సొసైటీ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశం చైర్మన్ మర్రి సదాశివ రెడ్డి అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశంలో సభ్యుల ఆమోదంతో ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ముఖ్యంగా వరి కొనుగోలు కేంద్రాల ను 50% %×ఖా% (ఇందిరా క్రాంతి పథం)కు కేటాయించే ప్రభుత్వ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలనే బలమైన డిమాండ్ వ్యక్తమైంది. ఈ నిర్ణయాన్ని పునఃసమీక్షించకపోతే భవిష్యత్తులో %ూాజూ% కొనసాగడం కష్టమవుతుంది, ఇది రైతులకు మరియు సహకార వ్యవస్థకు తీవ్రమైన సమస్యలను కలిగించే అవకాశం ఉందని కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది. %ూాజూ% రైతులకు అందించే సేవలలో కీలక పాత్ర పోషిస్తోంది, దీని ప్రాముఖ్యత తగ్గిపోతే రైతులపై తీవ్ర ప్రభావం పడుతుంది.అలాగే, కుప్రియాల్‌లో కొత్త గోదామును నిర్మించడం అత్యవసరమని సమావేశంలో అభిప్రాయపడుతూ, నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు మరియు వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు, పంపిణీని సజావుగా నిర్వహించేందుకు దీనిని తక్షణమే అమలు చేయాలని నిర్ణయించబడింది. రైతుల ప్రయోజనాలను మరియు సహకార రంగాన్ని పరిరక్షించేందుకు ఈ తీర్మానాలను సంబంధిత అధికారులకు తెలియజేసి, అవసరమైన చర్యలు తీసుకోవాలని కమిటీ తీర్మానించింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పశుపతి, మానిటరింగ్ ఆఫీసర్ సాయిలు, %జఖూ% భైరయ్య మరియు డైరెక్టర్లు లక్ష్మా గౌడ్, బి. భాస్కర్, జి. నారాయణ రెడ్డి, ఉమామహేశ్వర్ రావు, నర్సవ్వ, గంగమణి, బట్టుల రాములు, ప్రవీణ్ రెడ్డి, కృష్ణా రెడ్డి, రాజేందర్ రెడ్డి సిబ్బంది సమావేశంలో పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం రైతుల గోసపోసుకుంటున్నారు

– జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ పరికి ప్రేమ్ కుమార్



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 27. కామారెడ్డి జిల్లా బీబీపేట మండల కేంద్రంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పరికి ప్రేమ్ కుమార్ గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర లో కాంగ్రెస్ అధికారం కోసం అడ్డగోలు అబద్ధపు హామీలు ఇచ్చి.తీరా అధికారం లోకి వచ్చిన తర్వాత రైతులకు సరైన కరెంటు ఇవ్వక రైతులగోస పోసుకుంటున్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కేవలం 9 గంటల కరెంటు మాత్రమే రైతులకు ఇవ్వడంతో పంట పొలాలకు నీరు చాలా అధిక మొత్తంలో పంటలు ఎండిపోతున్నయి ఇకనైనా కాంగ్రెస్ నాయకులు రైతులను ఇబ్బందికి గురి చేయకుండా 11 గంటల కరెంటునందించి పంటలు ఎండిపోకుండా రైతుకు నష్టం వాటిల్లకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి రేవంత్ రెడ్డి వెన్నుపోటు పొడిచారని రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేసి రైతు ప్రభుత్వం గా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలబెడతానన్న హామీ నేటికీ అందనీ ద్రాక్ష లాగే మిగిలి పోయిందన్నారు 15000 రూపాయలు రైతు భరోసా ఇంకా ఎప్పుడు చేస్తారు అంటూ ఆయన నిలదీశారు. అమలు కాని హామీలతో రైతులను రాష్ట్ర ప్రజలను ఊహల ఊయల నుంచి జారిపడేలా చేశారని ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం కాళ్లు తెరిచి అసలు ప్రజలకు ఎలాంటి పరిపాలన అందించాలి అనే తీరుగా ప్రభుత్వం పని చేయక ప్రతిపక్షం పైన బురద జల్లే ప్రయాత్నం నిరంతరం చేస్తుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ మండల కార్యదర్శి దేవునిపల్లి శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఆది దుర్గయ్య, దొంతల శ్రీనివాస్, శేర్బీపేట్ గ్రామ యూత్ అధ్యక్షుడు కరికె సంతోష్ లు ఉన్నారు.

## మద్యం మత్తులో ఉన్న వ్యక్తిపై పోలీస్

## జులూమ్ ఇద్దరు కానిస్టేబుల్‌లకు సస్పెండ్ చేసిన జిల్లా ఎస్పీ



బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి 27. కామారెడ్డి జిల్లా బాన్సువాడలోని ఇద్దరు పోలీసులను ఎస్పి సస్పెండ్ చేశారు.ఒక కల్లు దుకాణంలో గొల్ల శ్రీనివాస్ అనే వ్యక్తి తాగి న్యూసెన్స్ చేస్తున్నాడని సమాచారంతో విధుల్లో ఉన్న కానిస్టేబుల్ కిరణ్, హోంగార్డు గంగాధర్ అక్కడికి వెళ్లారు. మద్యం తాగి ఉన్న శ్రీనివాస్‌పై కానిస్టేబుల్, హోంగార్డు ఇద్దరు దురుసుగ ప్రవర్తించడంతో బాధితుడు ఎస్పీ కి ఫిర్యాదు చెయ్యడంతో ఇద్దరి పై సస్పెన్షన్ వేటు వేశరూ ఎస్పి.

## బాధిత కుటుంబానికి

# ఆర్థిక సహాయం అందజేత

రామారెడ్డి మార్చ్ 26 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలో బట్టు తాండ గ్రామంలో మాజీ జెడ్పిటిసి ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి వారు నా రెడ్డి స్వచ్ఛంద సంస్థ ద్వారా ,గంగావత్ శివ అనారోగ్యం కారణంగా మరణించాడు వారి కుటుంబానికి 2000/- రూపాయలు నగదు, 50 కేజీల బియ్యం సహాయాన్ని అందించారు. బట్టు తండా గ్రామ మాజీ సర్పంచ్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డి నాయక్ ఎస్టీ సేల్ రోజు నాయక్ ఉపసర్పంచ్ లచ్చిరాం నాయక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజు నాయక్ మాజీ వార్డ్ మెంబర్ శంకర్ నాయక్ రామచంద్రనాయక్ పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం






రాజంపేట మార్చి 27 (ప్రజా జ్యోతి) వేసవి సెలవుల నేపథ్యంలో విద్యార్థులకు తగిన జాగ్రత్తలు సూచిస్తూ కామారెడ్డి జిల్లా పోలీస్ కళాబృందం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఆదేశాల మేరకు రాజంపేట కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. కళాబృందం సభ్యులు విద్యార్థినులకు 'గుడ్ టచ్ – బ్యాడ్ టచ్' గురించి అవగాహన కల్పించి, అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరాన్ని వివరించారు. వేసవి సెలవుల్లో చెరువులలో ఈతకు వెళ్లి ప్రమాదాలు కొనితెచ్చుకోవద్దని హెచ్చరించారు. బాల్య వివాహాల నివారణకు డయల్ 100, 1098 నెంబర్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సోషల్ మీడియా వాడకంలో అప్రమత్తంగా ఉండాలని, అనవసరమైన సమాచారం ఇతరులతో పంచుకోవద్దని వివరించారు. షీటీం నెంబరు 8712686094, సైబర్ నేరాల నివారణ టోల్ ఫ్రీ నెంబర్ 1930 లను వినియోగించుకోవాలని సూచించారు. అత్యవసర సమయాల్లో 100, 108, 181 నెంబర్లను ఉపయోగించుకోవాలని తెలియజేశారు. మహిళల భద్రత కోసం '%ు-ఖుటవ%' యాప్ డౌన్‌లోడ్ చేసుకోవడం ఎంతో ప్రయోజనకరమని సూచించారు. ద్విచక్ర వాహనాలను నడిపే విద్యార్థుల తల్లిదండ్రులు రోడ్డు భద్రత నియమాలను పిల్లలకు పాటించేలా చూడాలని మాదకద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా నివారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం సభ్యులు, రాజంపేట పోలీస్ సిబ్బంది, పాఠశాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

## రాజంపేటలో రేషన్ కార్డు

# ఎంక్వైరీపై ప్రత్యేక సమావేశం



రాజంపేట మార్చి 27 (ప్రజా జ్యోతి) రాజంపేట ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం రేషన్ కార్డు ఎంక్వైరీ వ్యవహారంపై పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో రఘురాం రేషన్ కార్డుల పరిశీలన, అర్హత కలిగిన కుటుంబాలకు కార్డుల మంజూరు విషయంలో కీలక వివరాలను అందించారు. పదవీ విరమణ, వలసలు, మరణాల వంటి కారణాలతో అనర్హులైన రేషన్ కార్డులను రద్దు చేయాలని, అర్హులైన కొత్త దరఖాస్తుదారులకు తగిన సూచనలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. గ్రామస్థాయిలో పౌరుల నుంచి వచ్చే అభ్యర్థనలను పరిశీలించడం, పౌర సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తులను స్వీకరించడంపై సమావేశంలో సమగ్ర చర్చ జరిగింది. ఈ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సతీష్ రెడ్డి, ఎంపీడీవో రఘురాం, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. రేషన్ కార్డు వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ సమావేశం దోహదప డనుందని అధికారులు తెలిపారు.

## వినాయక్ నగర్

# కాలనీలో గల సమస్యలు పరిష్కరించాలి

– మున్సిపల్ కమిషనర్‌కు వినతి ఇచ్చిన వినాయక నగర్ కాలనీ ప్రజలు



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 27. వినాయక్ నగర్ కాలనీలో గల సమస్యలపై ప్రధానంగా నీటి సమస్య ,డ్రైనేజీ, రోడ్ల మొదలగు సమస్యలపై గురువారం కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ కు ఆ కాలనీ ప్రజలు వినతి పత్రం అందజేశారు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ స్పందిస్తూ ఈ వేసవికాలంలో నీటి సమస్య రాకుండా చూసుకుంటామని,తగినన్ని వాటర్ ట్యాంకర్ లని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. మిగతా సమస్యలపై నిధులు వచ్చాక ఒక్కొక్క సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు కాలనీవాసులు పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు చింతల లింగం, కోశాధికారి డాక్టర్ సునీల్ కుమార్, డాక్టర్ రవీందర్, విజయ్ రెడ్డి, వెంకటేశం, శ్రీనివాస్ రెడ్డి, డి.రాజు, రిపోర్టర్ సంజీవ్, నర్సయ్య, ప్రవీణ్ , రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ నాయి బ్రాహ్మణ

# నూతన కార్యవర్గం ఏకగ్రీవం



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 27. పట్టణ నాయి బ్రాహ్మణ నూతన కార్యవర్గన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోన్నట్లు గౌరవ అధ్యక్షులు జొన్నల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యక్షులుగా మంగళూరు సాయికుమార్, ఉపాధ్యక్షులుగా జొన్నల వేణు, క్యాషియర్ కడెం దేవరాజు, కార్యదర్శి దుబ్బాక మురళి, సంయుక్త కార్యదర్శి నవీన్, ముఖ్య సలహాదారులుగా మంగళారపు సుదర్శన్, జనపాల రామసామి తదితరులను ఎన్నుకున్నామన్నారు.

# అప్పుల బాధతో యువకుడు ఆత్మహత్య

రాయపోల్ మార్చి 27 ప్రజా జ్యోతి.
అప్పుల బాధ భరించలేక పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాయపోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు, మృతుని భార్య తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రం రాయపోల్ గ్రామానికి చెందిన మహమ్మద్ షాదుల్లా (33). బిజినెస్ చేస్తూ జీవిస్తూ%శీ%దేవాడు. గత కొన్ని రోజుల క్రితం షాదుల్లా ఇంటి నిర్మాణం కోసం ఓ ప్రైవేట్ బ్యాంకులో రూ.7 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. ఇట్టి రూపాయలు నెలకు బ్యాంకుకు రూ.18 వేలు చెల్లించాలి. కానీ వ్యాపారం నడవకపోవడం వల్ల నెలనెలకు అప్పు కట్టడం ఇబ్బందికరంగా మారింది. దీంతో బాధపడుతూ ఉండేవాడు. మంగళవారం మధ్యాహ్నం ఇంట్లో నుండి బయటకు వెళ్ళాడు. ఎంతకీ తిరిగి రాకపోవడంతో భార్య షాదుల్లాకు ఫోన్ చేసింది. అతని ఫోను వేరే వ్యక్తి లిఫ్ట్ చేసి మీ భర్త మంతూరు గ్రామ శివారులో పురుగుల మందు





సేవించి పడి ఉన్నాడని అతడిని 108 అంబులెన్స్ ద్వారా గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నామని తెలిపారు. వెంటనే భార్యతో పాటు కుటుంబ సభ్యులు గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లారు. అక్కడ చికిత్స అందించిన తర్వాత మెరుగైన వైద్యం కోసం సికింద్రాబాద్లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందిన అనంతరం బుధవారం డిశ్చార్జి చేశారు. గురువారం తెల్లవారుజామున ఆరోగ్యం మళ్లీ క్షీణించడంతో సికింద్రాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అదే రోజు మధ్యాహ్నం మృతి చెందారు. మృతుని భార్య మహమ్మద్ సల్మా బేగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రఘుపతి తెలిపారు. చిన్నతనంలో షాదుల్లా మృతి చెందడంతో రాయపోల్ గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. వారిది నిరుపేద కుటుంబం రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద కుటుంబం భార్యతో పాటు ఇద్దరు కూతుర్లు ఉన్నారు. అంత్యక్రియలు చేయడానికి కూడా ఆర్థిక స్తోమత లేని పరిస్థితి. ఎవరైనా దాతలు మానవీయ కోణంలో ఆలోచించి తమరికి తోచిన సహాయాన్ని అందించాలని కోరుతున్నారు.

## కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొన్న జడ్జి ప్రియాంక

**గోటితో వడ్లను ఒలిచి రామకోటి రామరాజుకు అందజేశారు**
**రామయ్య కల్యాన తలంబ్రాలలో పాల్గొనడం నా అదృష్టం జడ్జి ప్రియాంక**
**రామకోటి రామరాజు కృషి అమోగం జడ్జి ప్రియాంక**

రాయపోల్ మార్చి 27 ప్రజాజ్యోతి
భద్రాచల సీతారాముల కళ్యానానికి శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ అందించే కోటి తలంబ్రాల దీక్షలో గురువారం నాడు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి. ప్రియాంక పాల్గొని శ్రీ రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను ఒలిచి సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు





రామకోటి రామరాజుకు తన నివాసంలో అందజేసి రామభక్తిని చాటుకున్నారు. అనంతరం జడ్జి ప్రియాంక గారు మాట్లాడుతూ మొదటి సారిగా నేను ఈ గోటి తలంబ్రాల కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. మనము భద్రాచలం వెళ్లలేకపోయినా కూడా మన చేతులతో ఒలిచిన తలంబ్రాలు భద్రాచల సీతారాముల కల్యానానికి వెళ్లడం అదృష్టం అన్నారు. ప్రతి ఒక్కరూ కూడా హిందూ సనాతన ధర్మాన్ని కాపాడాలన్నారు. ఇలాంటి పుణ్య కార్యక్రమంలో మమ్మల్ని కూడా బాగా స్వాములను చేసిన రామకోటి రామరాజు కృషి, పట్టుదల అమోగం అన్నారు. బిజీగా ఉన్నా కూడా రామభక్తికి సమయం ఇచ్చినందుకు జడ్జి గారికీ రామకోటి సంస్థ ద్వారా సీతారాముల జ్ఞాపికను అందజేసి రామకకోటి రామరాజు సన్మానించారు.

## తిమ్మాపూర్ లో ఉపాధి జాతర

జగదేవపూర్: మార్చి27(ప్రజాజ్యోతి)
పొద్దున్నే ఉపాధి హామీ కూలీలు తట్ట పార పట్టుకుని పనులకు బయలు దేరుతున్నారు. యాళ్ల పూటనే పనులు ముగించుకుని ఇంటిబాట పడుతున్నారు. జగదేవపూర్ మండలంలో మొత్తం 29 గ్రామాలు ఉన్నాయి. ఎండాకాలం ప్రారంభం నుండి ఆయా గ్రామాల్లో ఉపాది హామీ పనులను ప్రారంభించారు. జగదేవపూర్ మండలంలో తిమ్మాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పనులు జోరుగా కొనసాగుతున్నాయి. మండలంలో మిగతా గ్రామాల కంటే కూలీలు ఎక్కువగా పనులు వెళ్లుతున్నారు. గత వారం ముందు



రైతుల భూమి చదును పనులు చేపట్టారు. నాలుగైదు రోజులుగా చెరువులో పూడికతీత పనులు కొనసాగుతున్నాయి. పది ట్రాక్టర్లు మట్టిని రైతుల పొలాలలో పోస్తున్నారు. మొత్తం 144 మంది కూలీలు పనులకు పోతున్నారు. అలాగే యువకులు కూడా ఉపాధి బాట పడుతున్నారు. కూలీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. కూలీలకు ఎండ నుండి ఉపశమనం కలుగ డానికి టెంట్ ఏర్పాటు చేశారు. అలాగే నీళ్ల వసతి, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో పెట్టామని పిల్డ్ అసిస్టెంట్ యాదగిరి తెలిపారు. ఎండ ముదరకముందే పనులు ముగించుకుని కూలీలు ఇంటికి చేసుకుంటున్నారు.

## ఎంఈఓలకు ఎస్ఎస్ఏ ఉద్యోగులు సన్మానం

జగదేవపూర్:మార్చి27(ప్రజాజ్యోతి)
జగదేవపూర్ మండలం విద్యాధికారిగా పనిచేసి బదిలీపై ములుగు మండలానికి వెళ్లిన ఉదయభాస్కార్ రెడ్డికి, నూతనముగా జగదేవపూర్ కు వచ్చిన విద్యాధికారి మాధవరెడ్డిలకు జగదేవపూర్ మండల సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆధ్వర్యంలో గురువారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీలు



సహజమని, పనిచేసే చోట చేసిన సేవలే గుర్తింపు ఇస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగ అధ్యక్షులు మల్లని దయానంద్, ప్రధాన కార్యదర్శి ఆకుల కరుణాకర్, కోశాధికారి రమణ కుమార్, నర్సింలు, బాలు, గోవర్దన్, ఉపాధ్యాయ సంఘాల నేతలు శంకర్, వెంకట్రామిరెడ్డి, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## జగదేవపూర్ లో మురుగు పరుగు

- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు



జగదేవపూర్:మార్చి27(ప్రజాజ్యోతి)
జగదేవపూర్ లో మురుగు పరుగు పెడుతుంది. కాలనీలో మురికి కాలువలో నీరు నిలిచి అద్వానంగా తయారయింది. పట్టించుకోవాల్సిన అధికారులు తమకేమి పట్టనట్లుగా



వ్యవహరిస్తున్నారు. దీంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రమైన జగదేవపూర్ లో 13 వ వార్డులో గత కొన్ని రోజులుగా మురుగునీరు రోడ్డుపై పారుతుంది. మురికి కాల్వలు నిండి కంపు కొడుతుందని దీంతో అన్నం తినలేని పరిస్థితి ఉందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే మ్యాన్ హెూల్స్ తెరుచుకొని ఉన్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం చోటు చూసుకుంటుందో తెలియని పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. పట్టించుకోవాల్సిన ప్రత్యేక అధికారులు తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ఎన్నిసార్లు చెప్పినా బాగు చేస్తామని సమాధానం తప్ప బాగు చేయడం లేదని కాలనీవాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగు సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

## ఘనంగా ఆవుల రాజిరెడ్డి జన్మదిన వేడుకలు

నర్సాపూర్ (ప్రజాజ్యోతి)
కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి పుట్టినరోజు వేడుకలను ఆ పార్టీ శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా గుమ్మడిదల పరిధిలోని టోల్ ప్లాజా నుండి నర్సాపూర్ ప్రధాన కూడలి వరకు ర్యాలీ నిర్వహించి గజమాలతో







సన్మానించారు. అనంతరం నర్సాపూర్ పట్టణ పరిధిలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ కార్యకర్తలు,నాయకుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు రక్తదానం చేశారు. అనంతరం ఆవుల రాజిరెడ్డి పాటను సిడి రూపంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్షులు,నియోజకవర్గ స్థాయి నాయకులు,కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇసుక వేలం పాట.....!!

**ఏప్రిల్ 3వ తేదీన అక్రమంగా నిల్వ చేసిన ఇసుక వేలం**

వెల్దుర్తి ప్రజా జ్యోతి మార్చి 27:
వెల్దుర్తి మండల కేంద్రంలో ఫిబ్రవరి నెలలో అక్రమంగా నిల్వ చేసిన ఇసుకను రెవెన్యూ అధికారులు సీజ్ చేసిన



విషయం విదితమే. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల రెవెన్యూ అధికారులు ఏప్రిల్ 3వ తేదీన ఉదయం 11 గంటలకు అట్టి ఇసుక కుప్పలను ప్రభుత్వ ఆదేశానుసారం, ఉప్పల కిషన్ పొలం వద్దనే వేలం నిర్వహిస్తున్నామని, వేలంపాటలో పాల్గొనాలనుకునేవారు ముందుగానే 2000 రూపాయలు డిపాజిట్ చేయవలసిందిగా వెల్దుర్తి మండల రెవెన్యూ అధికారి కృష్ణ మీడియా సమావేశంలో గ్రామస్తులకు తెలియజేశారు. ఆసక్తి గల వారు ఎవరైనా ఈ వేలం పాటలో పాల్గొనవచ్చు అన్నారు.

## బడంపేట శ్రీ రాచణ్ణ స్వామి ఆలయ 77 రోజుల హుండీ లెక్కింపు

జహీరాబాద్, మార్చ్ 27( ప్రజా జ్యోతి న్యూస్ )
నియోజకవర్గ మండల శ్రీ రాచణ్ణ స్వామి వారి దేవస్థానం



బడంపేట గ్రామం కోహీర్ మండలం సంగారెడ్డి జిల్లా లో ఈరోజు మధ్యాహ్నం రెండు గంటలకు హుండీ కానుకల లెక్కింపు ప్రారంభమైంది ఇట్టి హుండీ తేదీ 03-01-2025 నుండి 27-03-2025 వరకు 77 రోజుల హుండీ ఆదాయం 341801/- అక్షరాల మూడు లక్షల నలుబది ఒక్క వేయి ల ఎనిమిది వందల ఒక్క రూపాయిలు ఆదాయం వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ సూపరింటెండెంట్ శివరాజ్ ఆలయ కార్య నిర్వహణాధికారి శివరుద్రప్ప ఆలయ కమిటీ సభ్యులు దయానంద్ పటేల్, శ్రీపాల్, అశోక్, గోపాల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి కృష్ణ గ్రామ పెద్దలు రాజయ్య, రాచయ్య, ప్రతాప్, శంకరయ్య స్వామి, భక్తులు ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణోత్సవం

అల్లాదుర్గం మార్చి 27 (ప్రజాజ్యోతి):
అల్లాదుర్గం. అల్లాదుర్గం మండలంలోని బహిరన్ దిబ్బ గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి 26వ వార్షికోత్సవం పురస్కరించుకొని గురువారం స్వామివారికి





ఘనంగా కళ్యాణం నిర్వహించారు. సందర్భంగా ఈశ్వరునికి రుద్రాభిషేకం, నవగ్రహ ఆరాధన, కాలభైరవ పూజ, ఆంజనేయ స్వామికి చంద్రం, సత్యనారాయణ వ్రతం, తో పాటు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహెూత్సవానికి గ్రామస్తులు వందల సంఖ్యలో తరలివచ్చి స్వామి వారి కల్యాణోత్సవం తిలకించారు. ఆలయ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్ రెడ్డి , నాయకులు ప్రభు, చెన్నప్ప, వీరన్న, మల్లికార్జున్ పటేల్ , మల్లయ్య, వివిధ గ్రామాల భక్తులతో పాటు గ్రామ పెద్దలు, యువకులు, పాల్గొన్నారు.

## అకాల వర్షానికి దెబ్బతిన్న నాలుగు ఎకరాల మొక్కజొన్న పంట

రాయపోల్ మార్చి 27 ప్రజా జ్యోతి
రాయపోల్ మండల కేంద్రం రాయపోల్ లో వారం రోజుల క్రితం శుక్రవారం కురిసిన అకాల వడగండ్ల వర్షానికి రాయపోల్ మండల కేంద్రంలోని అనాజిపూర్ గ్రామానికి చెందిన రైతు ఎం వెంకటి కి చెందిన సుమారు 4




ఎకరాల మొక్కజొన్న పంట పూర్తిగా దెబ్బతిన్నదని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. 15 రోజుల్లో పంట చేతికి వచ్చేదని, ఇలాంటి సమయంలో అకాల వర్షం కురవడంతో మొక్కజొన్న పంట నేలమట్టం అయ్యిందని వాపోయారు. ప్రభుత్వం, వ్యవసాయ శాఖ అధికారులు సర్వే నిర్వహించి తమను ఆదుకోని తమకు నష్టపరిహారం చెల్లించాలని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

## అంబేడ్కర్ విగ్రహం ధ్వంసం చేసిన వ్యక్తి అరెస్ట్

ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :
అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిని గురువారం కుకునూరు పల్లి





పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... కొండపాక మండలం దమ్మక్క పల్లి బస్టాండ్ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి త్వరలో ఆవిష్కరించడానికి సిద్ధం చేసి ఉంచారు. గ్రామానికి చెందిన జింక తిరుపతి అనే వ్యక్తి గురువారం విగ్రహం గద్దె పైన కూర్చుని కట్టెతో అంబేద్కర్ విగ్రహం చేతిని కొట్టాడు. ఇది గమనించిన గ్రామస్తులు అడ్డుకునే ప్రయత్నం చేయగా వారిని నానా బూతులు తిడుతూ వారి పైన దాడి చేసి అంబేద్కర్ విగ్రహాన్ని కట్టెతో కొట్టడంతో విగ్రహం చేయి విరిగింది. ఈ విషయాన్ని గ్రామస్తులు పోలీసులకు తెలపడంతో కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్ సంఘటనా స్థలానికి చేరుకుని విగ్రహం ధ్వంసం చేసిన తిరుపతిని అదుపులోకి తీసుకున్నారు.

## నిమ్జ్ పనులను వేగవంతం చేయాలి అసెంబ్లీ లో ఎమ్మెల్యే మాణిక్ రావు

జహీరాబాద్, మార్చ్ 27( ప్రజా జ్యోతి న్యూస్ )
నియోజకవర్గంలో గతంలో ఏర్పడి నిమ్జ్ ప్రాజెక్ట్ పనులను వేగవంతం చేయాలని గురువారం అసెంబ్లీ లో ప్రభుత్వాన్ని కోరిన శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు గతంలో (2011వ సంవత్సరంలో ) ఏర్పాటైన నిమ్జ్ ప్రాజెక్ట్ లోని కంపెనీలకు సంబంధించి పనులు ప్రారంభించిన ఎటువంటి పనులు ముందుకు సాగడం లేదు అని కావున ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి, పనులను త్వరగా పూర్తి చేయాలని దీని ద్వారా జహీరాబాద్ నియోజవర్గ ప్రజలకు ఉపాధి కలుగుతుంది అని కోరారు. అలాగే జహీరా బాద్ నియోజవర్గంలోని



బాలికల ఉర్దూ మీడియం కళాశాలలో లెక్చరర్లు లేక విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారు అని వెంటనే ప్రభుత్వ లెక్చరర్ల ను నియమించాలని నియోజక వర్గ విద్యార్థినిల భవిషత్తును కాపాడాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు.

# మహిళ రైతులకు రాయితీపై వ్యవసాయ పరికరాలు

**వ్యవసాయధికారి శ్వేత కుమారి**

కొల్చారం (ప్రజాజ్యోతి ) మార్చి 27,
మహిళా రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలను ఇవ్వడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి శ్వేతా కుమారి తెలిపారు. రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా 2024 -25 ఆర్థిక సంవత్సరానికి గాను జనరల్ , ఎస్సీ , ఎస్టీ రైతులకు 50 శాతం మరియు ఇతర రైతులకు 40 శాతం రాయితీపై వ్యవసాయ మరియు ట్రాక్టర్ పనిముట్లు రాయితీ పై ఇవ్వడం జరుగుతుంది అన్నారు. కోల్చారం మండలానికి హ్యాండ్ ఆపరేటర్ స్ప్రేయర్- 3 అందులో జనరల్ -2,ఎస్సీ - 1 , పవర్ స్ప్రేయర్ -4 ,జనరల్ - 3,ఎస్సీ/ ఎస్టి - 1, డిస్క్ హ్యారో - 2జనరల్ -1,ఎస్సీ- 1,రోటవేటర్ -1జనరల్ - 1, స్ట్ర బలర్ - 1, జనరల్ -1 కేటాయించడం జరిగింది. కావున ఆసక్తి ఉన్నటు వంటి మహిళ రైతులు వారి పేరు మీద ఉన్నటువంటి ట్రాక్టర్ యొక్క రిజిస్ట్రేషన్ పేపర్లు, ఆధార్ కార్డ్ జిరాక్స్, భూమి పట్టా పాస్ బుక్ వివరాలు , ఒరిజినల్ డిడి తో పాటుగా దరఖాస్తు ఫారాన్ని ఈ నెల 29 వ తేదీ లోపు కొల్చారం మండల వ్యవసాయ అధికారి కార్యాలయం నందు సంప్రదించవలసినదిగా వెల్లడించారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.



## బిజెపి జిల్లా నూతన ప్రధాన కార్యదర్శిగా కడారి అశోక్ రావు కార్యదర్శిగా సౌదరి మహేందర్ యాదవ్

సుల్తానాబాద్ మార్చి 25 (ప్రజా జ్యోతి)

బిజెపి పెద్దపల్లి జిల్లా నూతన కార్యవర్గాన్ని మంగళవారం



నియమించారు జిల్లా ప్రధాన కార్యదర్శి గా సుల్తానాబాద్ చెందిన కడారి అశోక్ రావు జిల్లా కార్యదర్శిగా సౌదరి మహేందర్ యాదవ్ ను నియమించి నియామక పత్రాన్ని అందజేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి ఈ సందర్భంగా సౌదరి మహేందర్ మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి బలోపేతానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు నా నియమానికి సహకరించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డికి మీసా అర్జున్ రావుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అంజన్నను దర్శించుకున్న బీసీ కమీషన్ ఛైర్మెన్

కొడిమ్యాల,మార్చి 27,(ప్రజాజ్యోతి):
రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ గురువారం కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ




అర్చకులు అధికారులు ఆయనకు స్వాగతం పలుకగా, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు ఆశీర్వచనం చేసి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఆయన వెంట బీసీ కమిషన్ సభ్యులు జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్ గౌడ్,డీపీఓ మదన్మోహన్ మల్యాల,తహశీల్దార్ మునీందర్,ఆలయ సిబ్బంది తదితరులున్నారు.

## డిల్లీలో జరిగిన డీసీసీ అధ్యక్షుల సమావేశంలో ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి, మార్చి 27,(ప్రజా జ్యోతి)
అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే,ఏఐసిసి



మాజీ అధ్యక్షులు ఎంపి రాహుల్ గాంధీ, ఏఐసిసి ముఖ్య నాయకుల అధ్యక్షతన గురువారం రోజున డిల్లీలో జరిగిన డీసీసీ అధ్యక్షుల సమావేశంలో ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నరు. ఈ సమావేశంలో




జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి,మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేఖ కి ప్రసంగించే అవకాశం కల్పించడం జరిగింది.

## వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని కలిసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల,మార్చి 27, (ప్రజాజ్యోతి)
తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని వారి కార్యాలయం లో కలిసి జగిత్యాల నియోజకవర్గ పరిధిలో



దాదాపు 6వేల ఎకరాల్లో మొక్కజొన్న పంటలను పండించారని మొక్కజొన్న పంట కొనుగోలు లో రైతులకు ఇబ్బందులు రాకుండా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేయాలని వినతి పత్రాన్ని అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ . ఈ సందర్భంగా ఉగాది పండుగ తర్వాత మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు మంత్రి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు.

## గణపతి ఆకారంలో కూర మిరపకాయ

జగిత్యాల్ టౌన్,మార్చి 27, (ప్రజాజ్యోతి)
జగిత్యాల పట్టణంలోని వాణి నగర్ కు చెందిన పల్ల దిలీప్ చంద్ర



గురువారం రోజున రైతు బజార్ లో కూరగాయలు కొనుగోలు చేయడానికి వెళ్లి, ఇంటికి వచ్చి చూస్తే అందులో ఒక అరుదైన మిరపకాయ కనిపించింది. గణపతి ఆకారంలో మిరపకాయ మాకు లభించడం చాలా ఆనందదాయకంగా ఉంది అని ఆ గణపతి మా ఇంటికి వచ్చాడు అని సంతోషాన్ని వ్యక్తపరిచారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు అభినందనలు

గోదావరిఖని , మార్చి 27 (ప్రజా జ్యోతి)

గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఈ నెల 21నుంచి 22 వరకు రెండు రోజుల పాటు నిర్వహించిన నోడల్ డిస్ట్రిక్ట్ రౌండ్ యూత్ పార్లమెంట్ పోటీలలో




ఎంపికైన విద్యార్థులను గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్,వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ ఛైర్పర్సన్ డా.జై కిషన్ ఓజా అభినందించారు. గురువారం గోదావరిఖని ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో విజేతలను ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనల ప్రకారం 10మంది యువతీ,యువకులను రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని వెల్లడించారు. వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ నోడల్ అధికారి ఏ.సాంబశివరావు మాట్లాడుతూ ఏడుగురు విద్యార్థునిలు,ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి రౌండ్ కి సెలెక్ట్ అయ్యారన్నారు. పెద్దపల్లి నుండి దిశా సర్దా,మంచిర్యాల ఎంఐఎంఎస్ కాలేజీ నుండి మిస్బా సలాహుద్దీన్ మహమ్మద్,తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ మహిళా కళాశాల నుండి బైన్ మౌనిక,సుల్తానాబాద్ తెలంగాణ మహాత్మా జ్యోతిబా పూలే బి సి వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కళాశాల నుంచి కొక్కొండ వైష్ణవి,గోదావరిఖని ప్రభుత్వ కళాశాల నుంచి ముగ్గురు విద్యార్థులు ఆట శాంతి ప్రియ,షేక్ సనా సుహానా,సుల్వ లీల రాణి,లక్షెట్టి పేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి వద్దె విజయ్,గోదావరిఖని చైతన్య డిగ్రీ కళాశాల నుండి షేక్ బాషా,శాతవాహన యూనివర్సిటీ పీ జీ కాలేజీ నుండి ఉభయ్ రెడ్డి ఎంపిక కాగా వీరు గురువారం హైదరాబాద్ లోని రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసుల అధికారికి,ఎన్ఎస్ఎస్ రీజినల్ డైరెక్టర్ రిపోర్ట్ చేస్తారని,ఘట్కేసర్ లోని అనురాగ్ యూనివర్సిటీ లో రెండు రోజుల పాటు 75 సంవత్సరాల భారతీయ రాజ్యాంగం:హక్కులు,బాధ్యతలు,ప్రగతి,రాజ్యాంగ విలువలను కాపాడుతూ రాజ్యాంగాన్ని బలోపేతం చేయడం కోసం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా చేసిన 11 ప్రతిజ్ఞలు అనే అంశం పై ప్రతి ఒక్కరు మూడు నిముషాల పాటు మాట్లాడతారని చెప్పారు. ఎన్ ఎస్ఎస్ అధికారులు డా.ఏం.నరేష్,డా.కిరణ్మయి,స్టాఫ్ సెక్రటరీ డా.జి.సుబ్బారావు,లైబ్రేరియన్ డా.పి.శంకరయ్య,డా.జి.శారద,సవిత,పి.శ్రీదేవి, పి.ఉషారాణి,డా.సురేష్,కంప్యూటర్ సైన్స్ లెక్చరర్లు డా.స్రవంతి,డా.నరేష్,తెలుగు లెక్చరర్లు ఎస్.సమత,కే.అరుణ,డా రామకృష్ణ,డా.అజయ్ కుమార్ ఇతర సిబ్బంది,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు,ఎన్ సీసీ కాడెట్లు విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఉద్యోగుల పి.ఎఫ్, ఈఎస్ఐ సకాలంలో చెల్లించాలి

### వారధి సర్వసభ్య సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో, మార్చి 27, (ప్రజాజ్యోతి)
వారధి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులందరి ప్రావిడెంట్ ఫండ్, ఈఎస్ఐ క్రమం సకాలంలో చెల్లించాలని సొసైటీ చైర్ పర్సన్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.
కరీంనగర్ వారధి సొసైటీ పదవ వార్షిక సర్వసభ్య సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం జరిగింది. సొసైటీ చైర్ పర్సన్, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే ఉద్దేశంతో వారధి సొసైటీ 2015 లో ప్రారంభమైందని



అన్నారు. ఇప్పటివరకు 85 వేల 129 మంది ఉపాధి, ఉచిత శిక్షణ కోసం ఆన్లైన్ రిజిస్ట్రేషన్లు చేసుకున్నారని తెలిపారు. వారధి సొసైటీ ఆరు జిల్లాల పరిధిలో సేవలు అందిస్తోందని అన్నారు. సొసైటీలో ఉన్న ఉద్యోగులందరికీ సకాలంలో ప్రావిడెంట్ ఫండ్, ఈఎస్ఐ చెల్లించాలని సూచించారు. 2 వేల 997 మంది ఈ సంస్థ ద్వారా ప్రత్యక్ష ఉపాధి పొందుతున్నారని తెలిపారు. ఈ ఏడాది 186 మందికి ప్రత్యక్ష ఉపాధి కల్పించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రజల అవసరాల కోసం వారధి చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా వారధి సొసైటీ మెంబర్ సెక్రటరీ ఆంజనేయులు సంస్థ వార్షిక ఆదాయవ్యయాలను సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, డి ఆర్ డి ఓ శ్రీధర్, జడ్పీ సీఈవో శ్రీనివాస్, వారధి సొసైటీ మెంబర్ సెక్రటరీ ఆంజనేయులు, సంస్థ సభ్యులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సెర్ప్ లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమైన చర్యలు....

- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్
- పెండింగ్ కమీషన్ బకాయిలు ఐకెపి కేంద్రాలకు చెల్లించేలా చర్యలు

కరీంనగర్ బ్యూరో, మార్చి 27, (ప్రజాజ్యోతి)
సెర్ప్ సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కట్టుదిటమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ అన్నారు. గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి, సెర్ప్ కార్యక్రమాల పై సెర్ప్ సీఈఓ డి. దివ్య తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ యాసంగి మార్కెటింగ్ సీజన్ లో సెర్ప్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకెపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నిర్ణయించారని తెలిపారు.
ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు చేయలేని పక్షంలో ఆ కేంద్రాలను ఐకేపి లకు బదిలీ చేయాలని, అదనపు వరి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటు సైతం స్వశక్తి మహిళా సంఘాలచే ప్రారంభించాలని కలెక్టర్ లకు తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమీషన్ మహిళా సంఘాలకు అందడం లేదని దీనిపై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమీషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని, గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ, సెర్ప్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు.
దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు.
నిర్ధారణ క్యాంపుల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు.
కుటుంబంలో వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వృద్దులు ఎవరైనా మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి అర్హత ఉంటే వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్ లకు సూచించారు. డిఆర్డిఓ, ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమీషనర్లతో సమావేశం నిర్వహించి ఇటువంటి కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. 3 నెలలు ఫించన్ తీసుకోని లబ్దిదారులు వలస వెళ్లినట్లు సిస్టమ్ నమోదు చేస్తుందని అన్నారు. వలస వెళ్లినట్లు నమోదు అయిన వివరాలను అధికారులు పరిశీలన చేసుకొని పెన్షన్ తీసుకోక పోవడానికి గల కారణాలు తెలుసుకోవాలని, లబ్దిదారులు మరణిస్తే వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్వశక్తి మహిళా సంఘాలతో ట్యాగింగ్ చేసి స్కూల్ యూనిఫాం కుట్టు ప్రక్రియ సకాలంలో



జరిగేలా చూడాలని అన్నారు. స్కూల్ యూనిఫాం కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్, ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు వేగవంతం అయ్యేలా చూడాలని, జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కావాలని అన్నారు. స్కూల్ యూనిఫామ్ కుట్టు పనులకు సంబంధించి కూలీ క్రింద 50 రూపాయలు మాత్రమే వచ్చినట్లు మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారని, దీనిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు పరిశీలన చేసి పెండింగ్ చెల్లింపులకు సంబంధించిన బిల్లులు సమర్పించేలా చూడాలని, ప్రభుత్వానికి సమర్పించిన ప్రతి బిల్లు చెల్లింపు పూర్తవుతుందని అన్నారు. స్వశక్తి మహిళ సంఘాల ద్వారా సృష్టించబడిన స్టిచ్చింగ్ సెంటర్ లు పూర్తి స్థాయిలో వినియోగించేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలకు యూనిఫామ్ కుట్టిన తర్వాత ప్రైవేట్ గా కూడా కుట్టు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.
మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, ముందుగా జిల్లా స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనువైన భూములు గుర్తించాలని అధికారులకు సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, మండల కేంద్రాల స్థాయిలో కూడా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు కార్యాచరణ ఉంటుందని ఆయన అధికారులకు తెలిపారు. మహిళలచే చేపట్టే పెట్రోల్ బంక్ లలో ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్, పిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలం, క్యాంటీన్, చిన్న హోటల్ ఏర్పాటు చేసేందుకు వీలుగా ఉండాలని అన్నారు. మహిళా శక్తి మాల్స్ ఏర్పాటు కూడా అవకాశాలు కల్పించాలని అన్నారు. జిల్లా సమాఖ్య భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ కింద షాప్స్ ఏర్పాటుకు ప్రతి జిల్లాకు లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ లలో ప్రజలకు అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉండాలని, బజార్ ఎల్లప్పుడూ ప్రజలతో కిటకిటలాడేలా ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలలో వివిధ సమయాలలో నిర్వహించిన తనిఖీలలో అవకతవకలు గమనించి లైసెన్స్ రద్దు చేసిన పెట్రోల్ బంక్ లను మహిళా సంఘాలకు కేటాయించాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు ప్రమాద బీమా, సాధారణ బీమా పథకం ప్రభుత్వం అమలు చేస్తుందని, మరణించిన మహిళా సంఘాల సభ్యుల సరైన డాక్యుమెంట్ లను పరిశీలించి సరైన లబ్ధిదారులకు ఈ సహాయం అందేలా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి జిల్లాలో ఎంతమంది మహిళా సంఘాల సభ్యులు మరణించారు, వారిలో ఎంత మందికి ప్రమాద బీమా, సాధారణ బీమా అమలు అవుతుంది పరిశీలించి సంబంధిత లబ్ధిదారులకు సహాయం అందజేయాలని అన్నారు.
వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, గతంలో కరీంనగర్ జిల్లాలో 49 ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉండగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రస్తుత యాసంగి సీజన్ లో సుమారు 150 కేంద్రాల వరకు పెంచనున్నామని అన్నారు. యూడిఐడి కార్డుల మంజూరు ప్రక్రియలో భాగంగా దివ్యాంగులను నిర్ధారించేందుకు అవసరమైన పరికరాలు ఆసుపత్రిలో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. దివ్యాంగులకు ఇదివరకే సమావేశం నిర్వహించి యు డి ఐ డి కార్డులపై అవగాహన కల్పించామని చెప్పారు. ఆప్తమాలజీ, ఈ.ఎన్.టి టెక్నీషియన్ల కోసం ప్రతిపాదనలు పంపామని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ శ్రీధర్ పాల్గొన్నారు.

## స్వామి వారిని దర్శించుకున్న బిసి కమీషన్ చైర్మన్ నిరంజన్

ధర్మపురి (మార్చి 27)ప్రజా జ్యోతి :

గురువారం రోజు జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానమునకు బిసి కమీషన్ చైర్మన్ నిరంజన్, నలుగురు సభ్యులు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని



దర్శించుకున్నారు. వీరికి దేవస్థానం పక్షాన పూర్ణకుంభంతో మేళతాళాలతో స్వాగతం పలికిన పిదప వేదపండితులు అర్చకులు ఆశీర్వచనం ఇచ్చినారు. తదుపరి దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్, శ్రీ స్వామివారి శేష వస్త్రం ప్రసాదం చిత్రపటం ఇచ్చి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్,ధర్మకర్తల మండలి సభ్యులు, మాజి దేవస్థానం చైర్మన్ సంగనభట్ల దినేష్, స్థానిక తహశీల్దార్, యస్ ఐ వేదపండితులు అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం

ధర్మపురి (మార్చి 27)ప్రజా జ్యోతి :(
పాథమిక వ్యవసాయ సహకార సంఘం ధర్మపురి యొక్క సర్వసభ్య సమావేశం సంఘ అధ్యక్షులు డాక్టర్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షతన సంఘ కార్యాలయంలో




నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో సంఘం జమ ఖర్చుల గురించి,రైతులకు పంట రుణాల మంజూరు గురించి,రబీ వరి ధాన్యం కొనుగోలు వంటి అంశాల గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమము లో మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లావణ్య-లక్ష్మణ్,వైస్ చైర్మన్ సంగ నర్సింలు, పి ఏ సి యస్ ఉపాధ్యక్షులు షేర్ల రాజేశం,డైరెక్టర్లు పెరుమాండ్ల ఎల్లాగౌడ్,బలిజపెల్లి లింగన్న,జాజల లక్ష్మీ,పెరుక రమేష్,కుమ్మరి రవి,నక్క రాజు,గుర్రాల పోషన్న, దాసరి రత్న, సహకార శాఖ అడాప్షన్ అధికారి బి రాము, పి ఏ సి యస్ సీఈఓ అయ్యోరీ రాజేష్, వివిధ గ్రామాల రైతు సోదరులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక సారధి కళాబృందం కళాజాత

చొప్పదండి ,మార్చి 27 (ప్రజా జ్యోతి):
కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలసత్పతి ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి లక్ష్మణ్ కుమార్



సూచనతో తెలంగాణ సాంస్కృతిక సారధి శ్రీకాంత్ చారి బృందం చొప్పదండి మండలం భూపాలపట్నం గ్రామంలో గురువారం పరిసరాల పరిశుభ్రత దోమల నివారణ, వ్యక్తిగత శుభ్రత పలు అంశాల పై పాటలు పాడుతూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సారధి కళాకారులు గొల్లపల్లి శ్రీకాంత్,ఓల్లాల వాణి,దుర్గ%శీ% మురళి,ఎర్రవెల్లి శంకర్,కైరీతిరుపతి,పుల్ల శ్రావన్,మిట్ట సౌమ్య,పంతంగి అర్చన,చిలుమల రాధా,గసికంటి సంధ్య,కంసాని ఉదయ, తదితరులు పాల్గొన్నారు.

## ఖనిలో కొనసాగుతున్న న్యాయవాదుల దీక్షలు

గోదావరిఖని , మార్చి 27 (ప్రజా జ్యోతి)
రంగారెడ్డి బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఇజ్రాయిల్ ను హత్య చేయడాన్ని నిరసిస్తూ న్యాయవాదులు చేపట్టిన నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి. గురువారం గోదావరిఖని లో రెండవ రోజు
సీనియర్ న్యాయవాది వేల్పుల మురళీధర్ యాదవ్,సంజయ్



కుమార్,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తౌటం సతీష్,శ్రీనివాస్,మనోహర్,జూపాక వెంకటేశ్వర్లు,ఉమర్ దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా
వేల్పుల మురళీధర్ యాదవ్ మాట్లాడుతూ ఈ నెల 27నుండి 29వరకు మూడు రోజుల పాటు విధుల బహిష్కరణ,కోర్టు ముందు న్యాయవాదుల రిలే నిరాహార దీక్షలు చేపట్టాలని ఏకగ్రీవంగా తీర్మానించినట్లు చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే న్యాయవాదులకు రక్షణ చట్టం ఏర్పాటుచేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## సీతారామ ప్రాజెక్టు ఇల్లందుకు రాకుండా అన్యాయం చేశారు

**రోళ్లపాడులో రిజ్వర్వాయర్ నిర్వహించి సీతారామ ప్రాజెక్టు నీళ్లు అందించాలి**

**ఎమ్మెల్యే కోరం కనకయ్య**

ఇల్లెందు, మార్చి 27, ప్రజాజ్యోతి : సీతారామ ప్రాజెక్టు ఇల్లందు నియోజకవర్గానికి రాకుండా అన్యాయం చేశారని ఎమ్మెల్యే కోరం కనకయ్య గురువారం అసెంబ్లీలో ప్రస్తావించారు. అసలు రోళ్లపాడు ప్రాజెక్ట్ కట్టేది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అయినప్పటికీ సీతారామ ప్రాజెక్టు నీళ్లు రాక తీవ్ర అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. 2016లో గత సీఎం కేసీఆర్ ఇల్లందు



నియోజకవర్గ పరిధిలో రోళ్లపాడు ప్రాజెక్టు రిజర్వాయర్ కు సీతారామ ప్రాజెక్టు నీళ్లు అందించి ఇల్లెందు నియోజకవర్గంలో పాటు భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, ములుగు జిల్లాలకు సాగునీరు అందించి ఈ ప్రాంతాలను సస్యశ్యామలం చేద్దామని ప్రారంభించిన సీతారామ ప్రాజెక్ట్ కాలువ చీమలపాడు మీదుగా రోళ్లపాడుకు రావాల్సి ఉండే దానిని జూలూరుపాడు వద్ద ప్రాజెక్టు నీళ్లు రోళ్లపాడుకు రాకుండా రూటు మార్చి మైదాన ప్రాంతానికి తీసుకెళ్లారని తెలిపారు. దానివల్ల గిరిజన ప్రాంతాలకు అన్యాయం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ప్రజా పాలన ప్రభుత్వం రోళ్లపాడులో రిజర్వాయర్ నిర్వహించి సీతారామ ప్రాజెక్టు నీళ్లు రోళ్లపాడుకు అందించాలని ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

## గుమస్తాల సంఘం అధ్యక్షునిగా నెమలి ఎల్లయ్య


ఇల్లందు, మార్చి 27, ప్రజాజ్యోతి: ఇల్లందు న్యాయవాదుల గుమస్తాల సంఘం అధ్యక్షుడిగా నెమలి ఎల్లయ్య ఏకగ్రీవంగా



ఎన్నికయ్యారు. గురువారం జరిగిన ఎన్నికల్లో పూర్తి స్థాయి కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి రాగుల శ్రీనివాస్ తెలిపారు. ఉపాధ్యక్షునిగా శివ ప్రసాద్ పాసి, ప్రధాన కార్యదర్శిగా భామండ్ల గిరిధర్, సహాయ కార్యదర్శిగా తివారి శ్రీకాంత్, కోశాధికారిగా గాదెపాక సాయి, గేమ్స్ కార్యదర్శిగా ఎస్డి. జాభీద్ లతో పాటు గౌరవ సలహాదారులుగా రాగుల శ్రీనివాస్, దాసరి శరత్ కుమార్ లను ఎన్నుకున్నారు. అనంతరం వారిని నూతన బార్ అసోసియేషన్ కార్యవర్గం అభినందనలు తెలిపారు. న్యాయవాద గుమస్తాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## ముత్యాలమ్మ, బొడ్రాయి ప్రతిష్ట ఆహ్వాన పత్రం ఆవిష్కరించిన సాబీర్ పాష

లక్ష్మీదేవి పల్లి, మార్చి 27, ప్రజా జ్యోతి : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని లక్ష్మీదేవిపల్లి మండలంలో తెలగ రామవరం గ్రామపంచాయతీలో హరిజనవాడలో నూతనంగా నిర్మించి వేంచేసి ఉన్న ముత్యాలమ్మ, బొడ్రాయి విగ్రహాల కొలువు ఏప్రిల్ 14, 15, 16, 17 నాలుగు రోజులు జరగబోవు



కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రాలను గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గురువారం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్. కె షాబీర్ పాష చేతుల మీదుగా ఆహ్వాన పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు ముత్యాలమ్మ, బొడ్రాయి కొలువులకు తప్పకుండా రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాకటి బాబు, కందెరాములు, కాకటి శ్రీను, పోతురాజుల వెంకన్న, రెడ్డి పోగు నారాయణ, కాకటి సత్యం, కందె వెంకన్న, సాధం సారయ్య, బొమ్మెర కళ్యాణ్, నైనారపు సాగర్, తదితరులు ఉన్నారు.

## నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తుల యజమానులపై చర్యలు తీసుకోవాలి

**మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి శేఖర్ డిమాండ్**

భద్రాచలం టౌన్, మార్చి 27, ప్రజాజ్యోతి : భద్రాచలం పట్టణం లో సంబంధిత అధికారులు అనుమతి లేకుండా బహుళ అంతస్తుల భవనాలు నిర్మించటంపై సంబంధిత యజమానులపై విచారణ జరిపించాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి శేఖర్ డిమాండ్ చేశారు.



గురువారం స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు జరిగిన మాల మహానాడు పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో విచ్చల విడిగా ఎటువంటి అధికారుల అనుమతి లేకుండా ఇష్టానుసారంగా బహుళ అంతస్తులు నిర్మిస్తున్నారని, రాజకీయ నాయకుల అండదండలతో బహుళ అంతస్థుల నిర్మాణం కొనసాగుతున్నా యని, పట్టణంలో బుధవారం జరిగిన సంఘటన పై అధికారులు నోటీసులు ఇచ్చిన లెక్కచేయకుండా బహుళ అంతస్తుల నిర్మాణం చేపట్టడం సరికాదని, నిర్మాణం జరుగుతుండగా భవనం కూలిపోవడంతో తక్షణమే ఇంటి యజమానులపై కేసు నమోదు చేసి, మృతి చెందిన కూలీల కుటుంబానికి ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం, 50 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, తక్షణమే ఇంటి యజమానులపై కేసు నమోదు చేసి ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిట్టిబాబు, దేవరాజ్, అర్జున్, రమేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఉమామహేశ్వరరావు

ఇల్లందు, మార్చి 27, ప్రజాజ్యోతి : ఇల్లందు బార్ అసోసియేషన్ కాంపెల్లి ఉమామహేశ్వరరావు గెలుపొందారు. రాష్ట్ర బార్ అసోసియేషన్ ఆదేశాల మేరకు గురువారం





జరిగిన ఇల్లందు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో త్రిముఖ పోటీ జరగగా కాంపెల్లి ఉమామహేశ్వరరావుకు 21 ఓట్లు, మాజీ అధ్యక్షుడు భూక్య రవికుమార్ నాయక్ 18 ఓట్లు, కలవల సుధాకర్ 7 ఓట్లు రాగా ఉమామామహేశ్వరరావు 3 ఓట్లతో విజయం సాధించగా, ప్రధాన కార్యదర్శిగా ఇద్దరు పోటీ పడగా కీర్తి కార్తీక్ కు 28 ఓట్లు రాగా, సువర్ణపాక సత్యనారాయణకు 18 ఓట్లు రాగా కార్తీక్ 10 ఓట్లతో, కోశాధికారిగా మూడు వినోద్ కు 28 ఓట్లు రాగా, సపవత్ బన్సీ లాల్ కు 18 ఓట్లు రాగా వినోద్ 10 ఓట్లతో గెలుపొందినట్లు ఎన్నికల అధికారి ఎన్. చెన్నకేశవ రావు, దంతాల ఆనంద్ లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కాంపెల్లి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ తమ నూతన కార్యవర్గాన్ని గెలిపించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. బార్ కౌన్సిల్ సభ్యులను కలుపుకొని వెళ్లి బెంచ్, బార్ కు అనుసంధానకర్తగా పని చేస్తూ, న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రభుత్వం నుంచి వచ్చే అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని పేర్కొన్నారు. కాగా ఉపాధ్యక్షుడిగా ఎస్ కె. యండి. ఖాసీమ్, సంయుక్త కార్యదర్శిగా సిహెచ్ నవీన్ కుమార్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవగా, నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

## రామోజీ ఆక్రమించిన భూములను పేదలకు ఇవ్వాలి

**సిపిఎం పార్టీ నాయకులు అబ్దుల్ నబీ, ఆలేటి కిరణ్**

ఇల్లందు, మార్చి 27, ప్రజాజ్యోతి: రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలను ఆక్రమించిన రామోజీ




ఫిలిం సిటీ యాజమాన్యంపై చర్యలు తీసుకొని పేదలకు ఇళ్ల స్థలాలను ఇవ్వాలని సిపిఎం ఆధ్వర్యంలో పట్టణంలోని గోవింద్ సెంటర్ వద్ద గురువారం మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు అబ్దుల్ నబీ, ఆలేటి కిరణ్ లు మాట్లాడుతూ రామోజీ ఫిలిం సిటీ దగ్గర నాగన్ పల్లి, పోల్కంపల్లి గ్రామాలకు చెందిన సుమారు 700 మంది పేదలకు 2007వ సంవత్సరంలో ప్రభుత్వం పట్టాలిచ్చిందన్నారు. కానీ ఆ భూమి మీదకు పేదలు వెళ్లకుండా చుట్టూ గోడ నిర్మించి అడ్డుకుంటున్నారని ఆరోపించారు. గతంలో ఆ స్థలాల పైకి వెళ్ళిన 75 మంది పేదలపై అక్రమ కేసులు పెట్టి కోర్టు చుట్టూ తిప్పారని పేర్కొన్నారు. అక్కడున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు గాని సమస్యను పరిష్కరించకుండా రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యానికి అనుకూలంగా వ్యవహరించారని ఆరోపించారు. సిపిఎం ఆధ్వర్యంలో 400 మంది లబ్ధిదారులను ఆ స్థలాల వద్దకు తీసుకెళ్లడంతో పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ తో పాటు నాయకులు, పేదలను పోలీసులు అరెస్టు చేశారన్నారు. తక్షణమే ప్రభుత్వ భూమిని ఆక్రమించిన రామోజీ ఫిలిం సిటీపై కేసు




నమోదు చేసి, పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్లూరు కృష్ణ, మోహన్ రావు, సురేష్, రాజమౌళి, వీరభద్రం, సంతోష, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 27, ప్రజా జ్యోతి : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని బీసీ, ఎంబీసీ, బీసీ ఫెడరేషన్ (ఈ బి సి, ఈ డబ్ల్యూ ఎస్) నిరుద్యోగులైన యువతీ, యువకులు రాజీవ్ యువ వికాసం అనే పథకానికి వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకానికి బీసీ, ఎంబీసీ(సంచార జాతుల వారు) బీసీ, ఫెడరేషన్ (రజక, నాయి బ్రాహ్మణ, వడ్డెర, బట్రాజు, కృష్ణ బలిజ/పూసల సగర/ఉప్పర, వాల్మీకి/బోయ, కుమ్మరి/శాలివాహన, విశ్వబ్రాహ్మణ, మేదర, కల్లుగీత కార్మికులు, గంగపుత్ర, పెరిక, పద్మశాలి, మేర, ముదిరాజ్, మున్నూరుకాపు, యాదవ , లింగాయత్) కులాలకు చెందిన వారు అర్హులని, రాజీవ్ యువ వికాసం ద్వారా యువతీ, యువకులు ఆర్థిక అభివృద్ధి స్వయం ఉపాధిని పెంపొందించుకునే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని అందుకు ఈ కులాల వారు %స్త్రశీఎఎంఅశీష.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.అఅ% వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఈ పథకానికి దరఖాస్తులు చేసుకునే అభ్యర్థుల వయస్సు 21 సంవత్సరంల నుండి 55 సంవత్సరంల వరకు (వ్యవసాయ సంబంధ వృత్తులకు 60 సంవత్సరములు) జులై 1 నుండి, 2025 నాటి వరకు) నిండి ఉండాలని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తీసుకున్న కుల ధ్రువీకరణ పత్రము, ఆదాయ ధ్రువీకరణ పత్రము (గ్రామీణ ప్రాంతం వారికి రూ. 1,50,000/లు, ,పట్టణ ప్రాంతం వారికి రూ. 2,00,000/-లు ఉండాలని, ఒక కుటుంబంలో ఒకరు మాత్రమే అర్హులని, దివ్యాంగులకు సదరం ధ్రువీకరణ పత్రము జత పరచాలని, వ్యవసాయ ఆధారిత వృత్తులకు పట్టేదారు పాసుపుస్తకం జత చేయాలని, ట్రాన్స్పోర్ట్ సెక్టార్ (ఆటో, అప్పి ఆటో) వారు పర్మినెంట్ లైసెన్స్ జతపరచాలని, అలాగే దరఖాస్తు తో




పాటు ఆధార్ కార్డు, కులం , ఆదాయ ధృవీకరణ పత్రాలు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, పాన్ కార్డు జత చేసి వచ్చేనెల 5వ తారీఖు వరకు ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తులుకొని, గ్రామీణ ప్రాంతం వారైతే మండల ప్రజాపరిషత్ అభివృద్ధి కార్యాలయంలోనూ, పట్టణ ప్రాంతానికి చెందిన వారైతే మున్సిపాలిటీ కార్యాలయంలోనూ దరఖాస్తులను సమర్పించాలని అన్నారు. ఈ పథకాల కింద సబ్సిడీ యూనిట్ విలువ 50 వేల యూనిట్కు 100% సబ్సిడీ ఉంటుందని, 50,001 నుండి లక్ష రూపాయల యూనిట్కు 90 శాతం సబ్సిడీ, 10% బ్యాంకు రుణము, 1,00,001 నుండి 2 లక్షల యూనిట్కు 80% సబ్సిడీ 20% బ్యాంకు రుణం,2,00,001 నుండి నాలుగు లక్షల యూనిట్కు 70% సబ్సిడీ 30% బ్యాంకు రుణం లభిస్తుందని, మైనర్ ఇరిగేషన్ యూనిట్కు 100% సబ్సిడీ ఉంటుందని ఆయన అన్నారు. కావున ఈ సదవకాశాన్ని నిరుద్యోగ వెనుకబడిన తరగతుల యువతి, యువకులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## రేషన్ కార్డులు ఆసరా పెన్షన్లు తక్షణమే మంజూరు చేయాలి

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ధర్నా.**

సత్తుపల్లి మార్చి27 ప్రజా జ్యోతి . అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఆసరా పెన్షన్లు ను, ఇందిరమ్మ ఇళ్లను తక్షణమే పేదలందరికీ అందించాలని సి పి ఐ (ఎం ఎల్) మాస్ లైన్ జిల్లా కమిటీ పిలుపు మేరకు సత్తుపల్లి ప్రదర్శన నిర్వహించి మండల తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి వినతిపత్రం గురువారం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు గంటశ్రీను, డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు అమర్లపూడి శరత్ మాట్లాడుతూ తెలంగాణరాష్ట్ర లో కాంగ్రెస్ పార్టీ అధికారం రాగనే అందరికీ ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు , అన్నిరకాల పెన్షన్లు ఇస్తామని చెప్పి అధికారం వచ్చి15నెలలు గడుస్తున్న ఇచ్చిన వాగ్దానాలు అమలచేయటం లొ పూర్తిగా విఫలం ఐనదని అన్నారు. అర్హత లేని వారికి పెన్షన్లు వస్తున్నాయని,అర్హత ఉన్నవారికి రావడం లేదని ఈ సమస్య ప్రక్షాళన పేరుతో 1,75,000 మంది పెన్షన్ రద్దు చేసింది గత ప్రభుత్వం లబ్ధిదారుల అర్హత వయసు 60 సంవత్సరాల నుండి 57 సంవత్సరాలు పూజించి వృద్ధులకు వితంతువులకు 200 నుంచి 2016 వరకు దివ్యాంగులకు 500 నుండి 3016 వరకు పెంచి ఇస్తానన్న హామీ మూడు సంవత్సరాల తర్వాత ఎన్నికల ముందు హడావుడిగా అమలు చేసింది. అయినప్పటికీ ఎనిమిది లక్షల మంది పెన్షన్ పెండింగ్లో ఉన్నాయని మన సత్తుపల్లి మండలం, మున్సిపాలిటీ పరిధిలో మొత్తం కలిపి 1054 పెండింగ్లో ఉన్నాయని వాటిని తక్షణమే మంజూరు చేయాలని,రేషన్ కార్డు లేని ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందే విధంగా చూడాలని ఇందిరమ్మ ఇళ్ళను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని మరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మండల నాయకులు ఒగ్గు నాగిరెడ్డి, కందిమల్ల ప్రసాద్,సున్నం కృష్ణ,సున్నం రాజారావు, నెక్కొండ అలివేలు,సురేష్ రామచంద్రరావు, హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.




## భవన నిర్మాణం ప్రాంతాన్ని సందర్శించిన రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్

భద్రాచలం టౌన్, మార్చి 27, ప్రజాజ్యోతి : భద్రాచలంలో బుధవారం కుప్పకూలిన ఐదంతస్తుల భవన నిర్మాణ ప్రాంతాన్ని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సందర్శించారు. గురువారం భద్రాచలంలోని భవనం కుప్పకూలిన ప్రాంతాన్ని, మృతులను వెలికితీసే రెస్క్యూ ఆపరేషన్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సహాయకచర్యల్లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా యస్ పి రోహిత్ రాజ్ లతో పాటు జిల్లా యంత్రాంగం మొత్తం నిమగ్నమై ఉ



ంది అని అన్నారు. ఆచూకీ లభ్యం కానీ ఉపేందర్ కోసం రెస్క్యూ ఆపరేషన్ జరుగుతున్నదని, త్వరతగతిన ఆచూకీ తెలుస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం బాధితుల కుటుంబాలను ఆదుకునేలా చర్యలు తీసుకుంటున్నదని, ఎవ్వరూ అధైర్యపడవద్దని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జి. యుగంధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వై. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ లు అరెస్టు

సత్తుపల్లి మార్చి27 ప్రజా జ్యోతి. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో సర్పంచులుగా పని చేసిన తమ పెండింగ్ బిల్లులను,వెంటనే చెలించాలి అని అసెంబ్లీ ముట్టడికి పిలుపు నిచ్చిన క్రమం లో మాజీ సర్పంచ్ లను,సత్తుపల్లి పోలీసులు గురువారం ముందస్తు అరెస్ట్ చేశారు. తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా,పెండింగ్ బిల్లులు రాక,చాలా మంది మాజీ సర్పంచ్ లు ఆత్మహత్యలు చేసుకున్నారు అని,అయినా కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదు అని సర్పంచ్ లు ఆవేదన చెందుతున్నారు.



ప్రభుత్వం వెంటనే స్పందించి తమ పెండింగ్ బిల్లులను చెలించాలి అని సత్తుపల్లి మండల సర్పంచ్ లు డిమాండ్ చేస్తున్నారు. సత్తుపల్లి మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు మందపాటి శ్రీనివాస్ రెడ్డి,రామనగరం వేల్పుల కళావతి,కాకర్లపల్లి కంచర్ల రమాదేవి, సిద్దారం సాధు ఉదయలక్ష్మి,సదశివునిపాలెం మందపాటి.సరస్వతీ, రామగోవిందపురం బెతిని శ్రీనివాసరావు,నారాయణపురం దేసిరెడ్డి రంగారెడ్డి రుద్రాక్షపల్లి పూచి చిలకమ్మ పాకలగూడెం దుగ్గిరాల వాణి,రేగళ్లపాడు వడ్డంగి విజయ ఉన్నారు.

## జేవిఆర్ ఓసి వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించిన ఉద్యోగులకు అభినందనలు

**ఐ.ఎన్.టి.యుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్**

సత్తుపల్లి మార్చి27 ప్రజా జ్యోతి. సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని జే.వి.ఆర్ ఓసి లో 2024 - 2025 ఆర్థిక సంవత్సరంలో యాజమాన్యం నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి 112 లక్షల టన్నులను సాధించిన సందర్భంగా జే.వి.ఆర్ ఓసి లో విధులు నిర్వహిస్తున్న సూపర్వైజర్స్,పర్మినెంట్ ఉద్యోగులకు,కాంట్రాక్ట్ ఉద్యోగులకు సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ( ఐ.ఎన్.టి.యు.సి ) తరపున అభినందనలు తెలిపిన కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ మరియు ఐఎన్టియుసి బృందం. ఈ సందర్భంగా వైస్ ప్రెసిడెంట్ రజాక్ మాట్లాడుతూ సింగరేణి 11



ఏరియాలలో ఎక్కడా లేని విధంగా సత్తుపల్లి నుండి అత్యధిక ఉత్పత్తి సాధించి చరిత్ర సృష్టించిన జే.వి.ఆర్ ఓసి ఉద్యోగులకు ప్రత్యేక ప్రోత్సాహక బహుమతులు ఇవ్వాలని యాజమాన్యాన్ని కోరారు. సింగరేణి సంస్థ ఉత్పత్తి లక్ష్యాలను సాధించుటకు ఐఎన్టీయూసీ యూనియన్ ఎల్లప్పుడూ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్,జాయింట్ సెక్రెటరీ నాగ ప్రకాష్,ఆర్గనైజింగ్ సెక్రటరీ కాసర్ల సమ్మయ్య, సెంట్రల్ కమిటీ నాయకులు సకినాల సమ్మయ్య, రామారావు(ఫిట్ సెక్రెటరీ, జె.వి.ఆర్ ఓసి )బాలాజీ ( ఫిట్ సెక్రటరీ,కిష్టారం ఓసి ),నాగేశ్వరరావు( ఫిట్ సెక్రటరీ,జె.వి.ఆర్ సి.హెచ్.పి )జే.వి.ఆర్ ఓసి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి,సురేష్,ఐ వి రెడ్డి, రామచందర్,దావూద్, నరేందర్,ఖాజా మొయినుద్దీన్, రత్నాకర్, కలవల శ్రీనివాస్,పొట్టి కిరణ్, మురళి, వెంకటస్వామి, జనగామ శ్రీనివాస్,షట్రక్ బాబు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## బషీర్ కుటుంబాన్ని పరామర్శించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి: గురువారం,ఎదులాపురం మున్సిపాలిటీ, జలగం నగర్ కి చెందిన బషీర్ ఇటీవల దాడి లో గాయాలై ఖమ్మం లోని ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స చేయించుకొని వారి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే స్పందించి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.ఈ సందర్భంగా ధైర్యంగా ఉండాలని ఎవ్వరికీ బయపడొద్దు అని వారికి వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఏళ్ల వేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. దాడి చేసిన వారి పై పోలీస్ అధికారులను కలిసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతానన్నారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు సంగయ్య,వెంకట్రావు,ఖాజా మియా,హుస్సేన్,శివ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## ఐదేళ్లలో 4లక్షల 3,664కోట్ల అప్పులు

మొదటిపేజీ తరువాయి..

రూ.2,19,307 కోట్లు-గా చెప్పారు. గత ఐదేళ్లలో 4లక్షల 3వేల 664 కోట్ల అప్పులు చేసినట్టు సదరు కాగ్ రిపోర్టులో వెల్లడైంది. 2023-24 ఏడాదిలో పబ్లిక్ మార్కెట్ నుంచి రూ. 49,618 కోట్ల అప్పులు తీసుకున్నట్టు కాగ్ పేర్కొంది. గత ఏడాది కాలంలో 200 శాతం ఎఇః పరిధి పెరిగినట్లు- తెలిపింది. పలు కార్పొరేషన్ల ద్వారా తీసుకున్న అప్పు రూ.2 లక్షల 20 వేల కోట్లని వెల్లడించింది. వేతనాల కోసం రూ.26,981 కోట్లు- ఖర్చు చేసినట్టు- కాగ్ రిపోర్ట్‌లో వెల్లడైంది. ప్రభుత్వ ఖజానాకు పన్ను ఆదాయం నుంచే 61.89 శాతం నిధులు వస్తున్నాయని, 2023-24లో కేంద్రం నుంచి వచ్చిన గ్రాంట్లు రూ.9,934 కోట్లని కాగ్ వెల్లడించింది. రెవెన్యూ రాబడుల్లో 45??? సర్కారీ ఉద్యోగుల వేతనాలకు తెచ్చిన అప్పులకు వడ్డీ చెల్లింపులు, పెన్షన్లకే ఖర్చవుతోందని నివేదికలో తెలిపింది. 2023-24లో రెవెన్యూ మిగులు రూ.779 కోట్లని, లోటు- రూ49,977 కోట్లుని స్పష్టం చేసింది. ప్రభుత్వ ఖజానాకు పన్ను ఆదాయం నుంచే 61.89 శాతం నిధులు వస్తున్నాయని, 2023-24లో కేంద్రం నుంచి వచ్చిన గ్రాంట్లు రూ.9,934 కోట్లని కాగ్ వెల్లడించింది. రెవెన్యూ రాబడుల్లో 45??? సర్కారీ ఉద్యోగుల వేతనాలకు తెచ్చిన అప్పులకు వడ్డీ చెల్లింపులు, పెన్షన్లకే ఖర్చవుతోందని నివేదికలో తెలిపింది. 2023-24లో రెవెన్యూ మిగులు రూ.779 కోట్లని, లోటు- రూ49,977 కోట్లు-ని స్పష్టం చేసింది. 2023-24లో స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు రూ.76,776 కోట్లు- చెల్లింపులు జరిగాయని, 11??? పెరుగుదల స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు ప్రభుత్వం నిధుల పెంపుదలగా చెప్పింది. 2022-24లో ప్రభుత్వం తీసుకున్న అప్పు రూ.53,144 కోట్లు-గా కాగ్ వెల్లడించింది. బడ్జెట్ అంచనాలో 79 శాతం వ్యయం అయిందని, ఆమోదం పొందిన బడ్జెట్ కంటే అదనంగా అంచనాల్లో 33 శాతం ఖర్చు కాగా, ఇది రూ.1,11,477 కోట్లు-గా కాగ్ నివేదికలో వెల్లడైంది.

## పదో తరగతి పేపర్ లీకేజీపై విద్యార్థి పిటిషన్

మొదటిపేజీ తరువాయి..

డిపార్ట్మెంటల్ ఆఫీసర్ భీం, ఇన్విజిలేటర్ దీపికపై సస్పెన్షన్ వేటు వేశారు.
పదవ తరగతి పరీక్ష పేపర్ లీకేజీ ఘటన రాజకీయ దుమారం రేపుతోంది. ఈ వ్యవహారానికి సంబంధించి నకిరేకల్ పోలీస్‌స్టేషన్‌లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేసు నమోదు అయ్యింది. పది పరీక్షలో మాస్ కాపీయింగ్ నిందితులతో మున్సిపల్ చైర్మన్‌కు సంబంధాలు ఉన్నాయంటూ కేటీఆర్ ట్వీట్ చేశా రు. దీంతో కేటీఆర్ ట్వీట్‌పై నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రజిత, శ్రీనివాస్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కేటీఆర్‌పై నకిరేకల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తమపై తప్పుడు ఆరోపణలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో కేటీఆర్‌పై నకిరేకల్ పోలీస్‌స్టేషన్‌లో రెండు కేసులు నమోదు అయ్యాయి. కాంగ్రెస్ నాయకుడు ఉగ్గడి శ్రీనివాస్ కూడా సోషల్ మీడియాపై ఫిర్యాదు చేశారు. రాష్ట్రంలో పదవ తరగతి ప్రశ్నపత్రాలు లీక్ అవ్వడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్‌వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నాంపల్లిలోని ఎస్ఎస్‌సీ బోర్డు కార్యాలయాన్ని ముట్టించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారీ ధర్నా నిర్వహించారు.
సీమాంధ్ర కార్పొరేట్ విద్యాసంస్థలతో కుమ్మక్కయి పదోతరగతి ప్రశ్నపత్రాలను రేవంత్ రెడ్డి అమ్ముకున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి విద్యాశాఖను తన వద్దే ఉంచుకున్నప్పటికీ పరీక్షలకు ముందు సమీక్షించకుండా, పరీక్షలు నిర్వహించడం వల్లే నకిరేకల్, మంచిర్యాల, వికారాబాద్, జుక్కల్‌లో పేపర్ లీకు జరిగిందని శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు. పేపర్ లీకేజీలకు బాధ్యత వహిస్తూ విద్యాశాఖ బాధ్యుడైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పేపర్ లీక్ భాధ్యులను వేంటనే అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇప్పటివరకు నాలుగు పరీక్షలు నిర్వహిస్తే నాలుగు ప్రశ్నపత్రాలు లీక్ అవ్వడం చూస్తుంటే విద్యాశాఖ ఎంత నిర్లక్ష్యంగా ఉందో అర్థమవుతుందన్నారు. కార్పొరేట్ పాఠశాలలతో కుమ్మ-కై-÷-క కాంగ్రెస్ ఎమ్మెల్యేలే లీకులకు పాల్పడటం సిగ్గుచేటు-అన్నారు. పరీక్షలు సరిగ్గా నిర్వహించమని కోరితే రేవంత్ రెడ్డి డైరెక్షన్లో కేటీ-ఆర్‌పై నకిరేకల్‌లో అక్రమ కేసు పెట్టారన్నారు. ముఖ్యమంత్రి పేషి నుండి ఆర్డర్ రాగానే సెకండ్లలో కేసులు నమోదు చేస్తున్నారు.. కానీ పేపర్ లీకేజీ కేసులో అసలు నిందితులను తప్పించారని ఆయన అన్నారు. పిల్లల భవిష్యత్తుతో ఆడుకుంటు-న్నది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. మేము న్యాయ పరంగా కొట్లాడుతామన్నారు.

## సహాయక చర్యలు వేగవంతం

ఉదయం 10 గంటలకు ఆయన సహాయక బృందాల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 34 రోజులుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయక బృందాలు నిరంతరాయంగా కృషి చేస్తున్నాయని, రోజుకు మూడు షిఫ్టులుగా 600 మంది



సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొంటున్నారని వెల్లడించారు. సహాయక బృందాల మధ్య సమన్వయంతో టన్నెల్‌లో ఉన్న మట్టి, టీబీఎం భాగాలు, ఊట నీటిని తొలగిస్తూ సహాయ చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. వెలువడిన వ్యర్థ పదార్థాలను లోకో ట్రైన్ ద్వారా తరలించడంతో పాటు, అధిక సామర్థ్యం గల పంపుల ద్వారా నీటిని బయటకు పంపిస్తున్నట్లు వివరించారు. సహాయక సిబ్బందికి అవసరమైన ఆహారం, వసతి, ఆరోగ్య సదుపాయాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు. చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు కేరళకు చెందిన ప్రత్యేక శిక్షణ పొందిన క్యాడవర్ డాగ్స్‌ను గురువారం ఉదయం 11 గంటలకు టన్నెల్‌లోకి పంపినట్లు శివశంకర్ వెల్లడించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్మీ అధికారి వికాస్ సింగ్, మేజర్ డాక్టర్ విజయ్ కుమార్, సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, కల్వకుర్తి ఆర్డీవో శ్రీనివాసులు, ఎన్‌డీఆర్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ కిరణ్ కుమార్, ఎస్‌డీఆర్ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే అధికారి ఎన్.చంద్ర, హైడ్రా అధికారులు, జేపీ కంపెనీ ప్రతినిధులు, ర్యాట్ హోల్ మైనర్స్ ప్రతినిధి ఫిరోజ్ ఖురేషి, క్యాడవర్ డాగ్ ప్రతినిధి బృందం తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ వర్సిటీ భూముల వేలం ఆపండి

హైదరాబాద్,మార్చి27(ప్రజాజ్యోతి): జిహెచ్ఎంసి పరిధిలో ప్రభుత్వ భూముల వేలం పక్రియను వెంటనే ఆపాలని సిఎం రేవంత్ రెడ్డిని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కోరారు. తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి లేఖ రాశారు. రంగారెడ్డి జిల్లా కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిని వేలం వేయవద్దని సూచించారు. వనరుల పేరిట పర్యావరణాన్ని నాశనం చేయడం మంచిది కాదని హితువు పలికారు. హెచ్‌సియులో 400 ఎకరాల భూమిని జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. జీవ వైవిధ్యంతో కూడిన ప్రాంతాన్ని కాంక్రీట్ జంగిల్‌లా మార్చవద్దని కిషన్ రెడ్డి కోరారు. గతంలో ప్రభుత్వ భూముల విక్రయాన్ని రేవంత్ రెడ్డి వ్యతిరేకించిన విషయాన్ని కిషన్ రెడ్డి గుర్తు చేశారు.

# సెర్ప్ లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమైన చర్యలు

- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్
- పెండింగ్ కమీషన్ బకాయిలు ఐకెపి కేంద్రాలకు చెల్లించేలా చర్యలు
- లిస్టిచ్చింగ్ కేంద్రాల ద్వారా ప్రైవేటు ఆర్డర్లు సైతం చేపట్టాలిలి
- నవంబర్ వరకు జిల్లా సమైక్య భవనాల నిర్మాణం పూర్తి చేయాలి
- సెర్ఫ్ కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన పంచాయతీరాజ్ కార్యదర్శి

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మార్చి27: సెర్ఫ్ సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కట్టుదిటమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ అన్నారు.గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి, సెర్ఫ్ కార్యక్రమాల పై సెర్ఫ్ సీఈఓ దివ్య తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ యాసంగి మార్కెటింగ్ సీజన్ లో సెర్ఫ్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకెపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నిర్ణయించారని తెలిపారు.ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు.జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు చేయలేని పక్షంలో ఆ కేంద్రాలను ఐకెపి లకు బదిలీ చేయాలని, అదనపు వరి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటు సైతం స్వశక్తి మహిళా సంఘాలచే ప్రారంభించాలని కలెక్టర్ లకు తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని అన్నారు.నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమీషన్ మహిళా సంఘాలకు అందడం లేదని దీనిపై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమీషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని, గన్ని



బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ, సెర్ఫ్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు.దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు.నిర్ధారణ క్యాంపుల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు.కుటుంబంలో వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వృద్దులు ఎవరైనా మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి అర్హత ఉంటే వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్ లకు సూచించారు. డిఆర్డిఓ, ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమీషనర్లతో సమావేశం నిర్వహించి ఇటువంటి కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.3 నెలలు ఫించన్ తీసుకోని లబ్దిదారులు వలస వెళ్లినట్లు సిస్టమ్ నమోదు చేస్తుందని అన్నారు. వలస వెళ్లినట్లు నమోదు అయిన వివరాలను అధికారులు పరిశీలన చేసుకొని పెన్షన్ తీసుకోక పోవడానికి గల కారణాలు తెలుసుకోవాలని, లబ్ధిదారులు మరణిస్తే వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్వశక్తి మహిళా సంఘాలతో ట్యాగింగ్ చేసి స్కూల్ యూనిఫాం కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. స్కూల్ యూనిఫాం కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్,ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు వేగవంతం అయ్యేలా చూడాలని, జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కావాలని అన్నారు.స్కూల్ యూనిఫామ్ కుట్టు పనులకు సంబంధించి కూలీ క్రింద 50 రూపాయలు మాత్రమే వచ్చినట్లు మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారని, దీనిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు పరిశీలన చేసి పెండింగ్ చెల్లింపులకు సంబంధించిన బిల్లులు సమర్పించేలా చూడాలని, ప్రభుత్వానికి సమర్పించిన ప్రతి బిల్లు చెల్లింపు పూర్తవుతుందని అన్నారు.స్వశక్తి మహిళ సంఘాల ద్వారా సృష్టించబడిన స్టిచ్చింగ్ సెంటర్ లు పూర్తి స్థాయిలో వినియోగించేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలకు యూనిఫామ్ కుట్టిన తర్వాత ప్రైవేట్ గా కూడా కుట్టు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, ముందుగా జిల్లా స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనువైన భూములు గుర్తించాలని అధికారులకు సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, మండల కేంద్రాల స్థాయిలలో కూడా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు కార్యాచరణ ఉంటుందని ఆయన అధికారులకు తెలిపారు.మహిళలచే చేపట్టే పెట్రోల్ బంక్ లలో ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్, పిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలం, క్యాంటీన్, చిన్న హెూటల్ ఏర్పాటు చేసేందుకు వీలుగా ఉండాలని అన్నారు.మహిళా శక్తి మాల్స్ ఏర్పాటు కూడా అవకాశాలు కల్పించాలని అన్నారు. జిల్లా సమాఖ్య భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.ఇందిరా మహిళా శక్తి బజార్ కింద షాప్స్ ఏర్పాటుకు ప్రతి జిల్లాకు లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ లలో ప్రజలకు అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉండాలని, బజార్ ఎల్లప్పుడూ ప్రజలతో కిటకిటలాడేలా ఏర్పాటు చేయాలని అన్నారు.జిల్లాలలో వివిధ సమయాలలో నిర్వహించిన తనిఖీలలో అవకతవకలు గమనించి లైసెన్స్ రద్దు చేసిన పెట్రోల్ బంక్ లను మహిళా సంఘాలకు కేటాయించాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు ప్రమాద బీమా, సాధారణ బీమా పథకం ప్రభుత్వం అమలు చేస్తుందని, మరణించిన మహిళా సంఘాల సభ్యుల సరైన డాక్యుమెంట్ లను పరిశీలించి సరైన లబ్ధిదారులకు ఈ సహాయం అందేలా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి జిల్లాలో ఎంతమంది మహిళా సంఘాల సభ్యులు మరణించారు, వారిలో ఎంత మందికి ప్రమాద బీమా, సాధారణ భీమా అమలు అవుతుంది పరిశీలించి సంబంధిత లబ్ధిదారులకు సహాయం అందజేయాలని అన్నారు. ఈ వీడియో సమావేశం లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగవార్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలి

- సహాయక చర్యలు ముమ్మరం చేయాలి
- నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి
- బిల్డింగ్ కన్స్ట్రక్షన్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటం రాజు
- ఆర్డీవో కి వినతి పత్రం అందించిన సిఐటియు బృందం



భద్రాచలం టౌన్, మార్చి 27, ప్రజాజ్యోతి : భద్రాచలం పట్టణం లో బుధవారం జరిగిన భవన నిర్మాణం ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారాన్ని అందించి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని బిల్డింగ్ కన్స్ట్రక్షన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరాజు డిమాండ్ చేశారు. గురువారం సిఐటియు ఆధ్వర్యంలో నాయకత్వ బృందం సంఘటన స్థలాన్ని పరిశీలించి అందుతున్న సహాయక చర్యలపై అధికారులతో మాట్లాడి, అనంతరం బాధిత ఉపేందర్, కామేశ్వరరావు కుటుంబాలను పరామర్శించి భవన నిర్మాణ కార్మికులతో కలిసి భద్రాచలం ఆర్డీవో దామోదరరావుకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటం రాజు రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ముదం శ్రీను లు మాట్లాడుతూ సంఘటన జరిగి 24 గంటలు గడిచిన సహాయక చర్యలో తీవ్ర జాప్యం జరుగుతుందని ఆరోపించారు. నాసిరకంగా ఆరు అంతస్తులు నిర్మించి కార్మికుల చావుకు కారణమైన సంబంధిత శ్రీపతి పై హత్య కేసుని నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గడిచిన 24 గంటల నుండి బాధిత కుటుంబాలకు ప్రభుత్వ పెద్దల నుండి గాని అధికారుల నుండి గాని ఎటువంటి భరోసా లేకపోగా కనీసం బాధిత కుటుంబాలకు మంచినీళ్లు ఇచ్చిన నాథుడే కరువయ్యారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యాలయానికి 100 మీటర్ల దూరంలో నాసిరకంగా ఆరు అంతస్తులు నిర్మిస్తుంటే చోద్యం చూసిన గ్రామపంచాయతీ కార్యదర్శి నీ వెంటనే విధుల నుండి తొలగించాలని కోరారు. కార్మిక కుటుంబాలకు ప్రభుత్వం న్యాయం చేయకపోతే సిఐటియు ఆధ్వర్యంలో అన్ని రంగాలను ఏకం చేసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఎంబీ నర్సారెడ్డి, నాయకులు వై వి రామారావు, పారిల్లి సంతోష్ కుమార్, సిపిఐ ఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, సిఐటియు పట్టణ నాయకులు అప్పారి రాము, ఏ రత్నం, చాట్ల శ్రీనివాసరావు, భూపేందర్ తోపాటు బాధిత కుటుంబ సభ్యులు వీరస్వామి, రాంబాబు, రాము, బాధిత కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### ఎమ్మెల్యేలు గడ్డం వివేక్, డాక్టర్ సంజీవ్ రెడ్డి

నారాయణఖేడ్: అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పరిరక్షణ కొరకు మరియు వారి ఆశయాల సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యేలు గడ్డం వివేక్ వెంకటస్వామి, సంజీవరెడ్డి అన్నారు. గురువారం మనూర్ మండలం కమలాపూర్ లో డా బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహన్ని ఆవిష్కరించి గజమాల వేసిన చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి , ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవ్ రెడ్డి ముందుగా నారాయణఖేడ్ పట్టణంలోని భవాని మందిర్ నుండి భారీగా బైక్ ర్యాలీతో డిజె సాంగ్ లతో యువత డాన్స్ చేస్తూ ర్యాలీగా వెళ్లారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యేలు మాట్లాడుతూ అంబేద్కర్ ఫలాలు పొందిన అన్ని రంగాల్లో ఉన్న మేధావులు, ప్రభుత్వ ఉద్యోగులు ఒకరు పదిమంది కుటుంబాల చొప్పున విద్య పరంగా,ఆర్థిక పరంగా సాయ సహకారాలు చేయాలన్నారు. బాబాసాహెబ్ ఆశయం అణగారిన వర్గాలు చదువుతోనే తలెత్తుకునే విధంగా ఎదుగుతారన్నారు. డా బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ మన దేశం కోసం రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలోనే ఒక గొప్ప వ్యక్తిగా నిలిచారని చేసిన సేవలు మనం ఎప్పుడు మరచిపోనివన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని, బాబాసాహెబ్ అంబేద్కర్ ని కించపరిచే విధంగా పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా మాట్లాడిన తీరును ప్రజల గమనించాలని బిజెపి చేస్తున్న కుట్ర రాజకీయాలను తిప్పి కొట్టాలని అన్నారు. రాజ్యాంగ రక్షణ కోసం అందరం కలిసికట్టుగా పోరాటం చేయాలని అన్నారు. ఇప్పటివరకు 120 అంబేద్కర్ విగ్రహాలు సాయం చేశానన్నారు. మా నాన్న వెంకటస్వామి 75 వేల మందికి ఇంటి స్థలాలు ఇప్పిచ్చారన్నారు. మొన్న ఢిల్లీకి వెళ్తే మీ నాన్న మాకు సహాయం చేసిన గొప్ప వ్యక్తి అని కొని ఆడారన్నారు. ఆయన చేసిన స్ఫూర్తితో నా శక్తి సామర్థ్యాల మేరకు సహాయం చేయడంలో ముందుంటానన్నారు. అంబేద్కర్ పేరు మీద నిరుపేద విద్యార్థులకు విద్య దానం చేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమం లో ఏ. మారుతి మాజీ ఆత్మకమిటీ రాష్ట్ర డైరెక్టర్, అంబేద్కర్ విగ్రహ దాత నల్లా అదృష్ట సూర్య ప్రకాష్ అవిష్కరణ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి చెన్నూరు ఎమ్మెల్యే ఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ళ సంజీవరెడ్డి , మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఎమ్మెల్యే సోదరుడు పట్లోళ్ళ చంద్రశేఖర్రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి, గుర్రపు మచ్చేందర్ జి ఎం ఆర్ సంస్థ చైర్మన్,ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ తనయుడు రాకేష్ శెట్కార్, వనం మహేందర్ బీమ్ ఆర్మీ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ ప్రధాన వక్తలు, దిగంబర్ కాంబ్లే సమత సైనిక్ దళ్ జాతీయ ప్రధాన కార్యదర్శి, రవిందర్ బౌద్ , మత సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు, విశ్వానాథ్ మాలమహానాడు,ఖేడ్ నియోజక వర్గ అధ్యక్షులు, నర్సింగ్ రావ్ ద్వికట్ సంగారెడ్డి, అనంతయ్య రిటైర్డ్ ప్రిన్సిపాల్, మల్లేశం మాలమహానాడు సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, దుర్గా ప్రసాద్ ఆల్ ఇండియా అంబెద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు, దేవయ్య ఎస్ సి కార్పొరేషన్, భలరాం కాంబ్లే బీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు, జి యస్ ప్రభాకర్ కురుమ సంఘం అధ్యక్షులు, రాములు విజయ డైరీ మేనేజర్, మనోహర్, ఆర్ టి సి కాంట్రాక్టర్, భీమసేనా అంబేద్కర్ ఇంచార్జీ ఖేడ్, రామచందర్ భీమవంశి కళాబృందం జహీరాబాద్, అనుముల తుకారాం భీమ్ ఆర్మీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థులకు శుభవార్త..

మొదటిపేజీ తరువాయి..

తర్వాత జనవరి 31 వరకు, ఆ తదుపరి మార్చి 31కి వరకు మరోసారి పొడిగించింది. తాజాగా మరోసారి అవకాశం కల్పించింది. కొన్ని ప్రొఫెషనల్ కోర్సుల ప్రవేశాలు ఆలస్యం కాగా, ఆయా ప్రవేశాల సమాచారం ప్రభుత్వానికి రావడంలో ఆలస్యమైంది. దీంతో అర్హులు దరఖాస్తు చేసుకోలేకపోయారు. కొత్తగా కోర్సుల్లో చేరిన విద్యార్థులు దాదాపు 5 లక్షల మందికిపైగా ఉంటారని అంచనా. ఇప్పటికి 10 లక్షల వరకు దరఖాస్తులు అందాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మే 31 వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. 2024-25 విద్యాసంవత్సరానికి 11,88,120 మంది విద్యార్థులకు గాను 10,34,074 మంది దరఖాస్తు చేశారు. ఎంబీబీఎస్, పీజీ మెడికల్ ప్రవేశాలు ఇంకా పూర్తికానందున విద్యార్థుల వివరాలను కాళోజీ వర్సిటీ ఎస్సీ సంక్షేమశాఖకు ఇవ్వలేదు. వివరాలు అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులు దరఖాస్తు చేయడానికి వీల్లేకుండా పోయింది. దీంతో విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి మే 31 వరకు గడువు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోలేకపోయినవారు ఈ-పాస్ వెబ్‌సైట్ ద్వారా కళాశాలల యాజమాన్యాలు మే 31 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

## స్టాలిన్ బుట్టలోపడి కేంద్రంపై నిందలు


మొదటిపేజీ తరువాయి..

బీఆర్ఎస్ కలిసి పోరాటం చేస్తామని అంటున్నారు.. ఇప్పుడు కొత్తగా కలవడం ఏంటి..? కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎప్పుడో కలిసిపోయాయి.. మొన్న చెన్నైలో ఇరు పార్టీలు వెళ్లి స్టాలిన్ వీపు గోకి వచ్చారు.. స్టాలిన్‌కు వీపు దురద పెట్టడానికి కారణం ఉంది.. వచ్చే కొద్ది రోజుల్లో అక్కడ అసెంబ్లీ ఎన్నికలు రాబోతున్నాయి. కాబట్టి స్టాలిన్ డీ లిమిటేషన్ పై చర్చ పెట్టాడు.. కానీ మన రాష్ట్రంలో ఎన్నో సమస్యలు ఉంటే ఇక్కడ పని చేయడం మానేసి స్టాలిన్ వీపు గోకడానికి వెళ్ళారు.. డీ లిమిటేషన్ ఎవరికీ తెలియకుండా ఏమైనా చాటుగా చేస్తారా? డీ లిమిటేషన్ వల్ల ఏదో నష్టం జరగబోతున్నట్లు ప్రచారం చేస్తున్నారు.. వారి పై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతని పక్కదారి పట్టించేందుకు మోడీపై విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారు.. బీజేపీకి దేశంలోని అన్ని ప్రాంతాలు సమానమే.. అన్ని ప్రాంతాల్లో ప్రజలు మాకు సమానమే.. ఎక్కడా కూడా ఎలాంటి నష్టం ఉండబోదని కేంద్ర మంత్రులు బహిరంగంగా చెబుతున్నారు.. జిల్లాలను విభజించిన విషయం బీఆర్ఎస్ మరిచి పోయిందని పాయల్ శంకర్ స్పష్టం చేశారు. మిగతా బీజేపీ ఎమ్మెల్యేలు సైతం ఈ తీర్మానాన్ని వ్యతిరేకించారు.

## దంచికొడుతున్న ఎండలు

మొదటిపేజీ తరువాయి..

జిల్లాలకు ఆరెంజ్. మిగతా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. నిన్న ఉమ్మడి నిజామాబాద్ అధికంగా 40.1 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇక రాష్ట్రంలో పొడి వాతవరణం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. రాష్ట్రంలో రోజురోజుకూ ఎండలు పెరుగుతుండడంతో జనం ఉక్కపోతతో అల్లాడుతున్నారు. ఎండలతో జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967